పత్రిక

రసాలూ! విరసాలు



1-11-61

25 నయాపైసలు



నిరీక్షణ

ఉత్తరాలు

దసరా సంచిక

ముదితల్ నేర్వగరానివిద్యగలదే అనే శీర్షికలో అతువారికి బాగా బుద్ధివచ్చేటట్టు బాపుగారు బొమ్మలు వేశారు.

శ్రీ స్వామి (అనంతపురం)

* * *

యావద్భారతీయులు పవిత్రంగా భావించి, జరుపుకునే ఈపర్వదినానికి పత్రికను స్త్రీలకోసం ఎందుకు ప్రత్యేకించారో తెలియటంలేదు.

కె. వి. బ్రహ్మం, సి. వి. రత్నం (కంభం)

* * *

"పేరుకు ప్రమదల సంచిక
పరుసగ దుమ్మెత్తిపోసె వనితలనా, శం
కరుండు బాపూ లాదిగ
నరమరికలు లేకనుండ నాంధ్రులగాచే!"

కె బి ఎస్ శేషగిరిమూర్తి (బొంబాయి)

కార్టూన్

గిరిజ కార్టూన్యసుమాత్రం బాపుగారు అన్యాయంగా చిత్రించారు. అసలు ఆ చిత్రం గిరిజదేనా అనే సందేహం కల్గుతుంది.

ఎస్. ఎస్. జి. సాగ్ (అనంతపురం)

* * *

బాపు కార్టూన్—4 రాజేశ్వరరావుగారినిగూర్చి రాసింది బాగుంది. కానీ ఒక్క సందేహం. బాపు వేసేది కార్టూన్ ఒక్కటేనా, లేక పద్యాలు కూడా ఆయనే రాస్తారా? పత్రికా ముఖంగా తెలుపగోర్తాను

విశ్వం (కాగజ్ నగర్)

ఆయనే రాస్తారు.

* * *

భూతలస్వర్గం

శ్రీమతి సావిత్రిగణేశ్ వ్రాసిన "భూతలస్వర్గం" అను వ్యాసము చాల బాగుంది. కాని అఖరున వ్రాసిన పట్లు ఆమెకు కలిగిన తృప్తిని గురించి మీకేమయిన తెలుసునా! తెలిసినయెడల ఆ తృప్తియేమిటో తెలియపరచండి.

భమిడి కృష్ణారావు (ముంగండ)

వ్యాసం మళ్ళీ చదవండి.

* * * *

సావిత్రి గణేశన్ విదేశయాత్ర మానుకొని, కాశ్మీర్ వెళ్ళినానని పాఠకులకు తెలియపరచారు. పాఠకుల కండ్లనీళ్ళు తుడుచుటకుగాను వ్యాసము చివర కాశ్మీరు భూతలస్వర్గమేమోకాదని వ్రాసినారు.

మురళీకృష్ణ (మద్రాసు—17)

* * *

శ్రీమతి సావిత్రిగారు వ్రాసిన భూతలస్వర్గం బాగుంది. వారు కాశ్మీరువెళ్ళి చిక్కిపోవటంవల్ల ఇటు

కైన చిత్రాలలో హీరోయిన్‌గా బాగుండవచ్చును. అందుకే ఆవిడగారు "నాకు ఒకటే తృప్తి. తెలియకపోతే నా రానున్న చిత్రాలు చూడండి" అని వ్రాశారు నా ఉద్దేశ్యం నిజం అని అనుకుంటా.

యం యల్. యస్. శర్మ (భిలాయి)

* * *

భూతలస్వర్గం చాలా బాగున్నది. చదువుతుంటె ఇంకా చదవాలి అనిపిస్తున్నది. వారికి నా ధన్యవాదములు.

బి. ఉమాపతి (మాడుగుల)

సందేహం

ఆంధ్రపత్రిక ఎక్కడ స్థాపించిరి? మద్రాసునందా, లేక బొంబాయియందా? నేను, మా అన్నయ్య పందెము వేసియున్నాము. ఎక్కడ స్థాపించిరో దయచేసి చెప్పిన సంతోషింతును.

పి. మల్లిఖార్జునరావు (విజయనగరం)

బొంబాయిలో

* * *

మీ సినిమా పేజీలలో "చిట్టితమ్ముడు" చిత్రానికి ప్రసిద్ధ అమెరికన్ నవలా రచయిత మార్క్ ట్వైన్ రచించిన "ఆలివర్ ట్విస్ట్" నవల ఆధారమని వ్రాశారు. ఆలివర్ ట్విస్ట్" రచించినది చార్లెస్ డికెన్స్ అనే రచయితకదా!

సూర్యప్రకాశ్ (మద్రాసు)

పెద్ద పొరపాటే

* * *

గళ్ళనుడికట్టు

మా అభిమాన ఆంధ్ర సచిత్ర వారపత్రికలో ప్రతివారం గళ్లనుడికట్టు యిస్తున్నారు. కాని దీని ఉపయోగమేమిటి ?

జి. సర్పయ్య (వరంగల్)

ఏమీ చెప్పలేము

* * *

వంటలు

"వంటలు" అనే శీర్షికక్రింద 'దసరా సంచికలో కన్నడదేశంలోని ఒక వంటకాన్నిచేసే విధం చెప్పారు. దానిపేరు మీరు తప్పుగా ప్రచురించారు. సరియైన పేరు "బిసి బేళె హుళి". మీరు "బిస్సి బేడ హుళి" యన్నారు. బిసి బేళె అంటే వేడిపప్పు అని అర్థం. మీరు ప్రచురించినట్లైతే 'వేడివద్దు' అనే అర్థం వస్తుంది. అందువల్ల మన పత్రిక ద్వారా పాఠకులకు సరియైన "బిసి బేళె హుళి" అనే పేరును తెలుప ప్రార్థన.

పి. రాజగోపాల్ (విజయవాడ)

పొరపాటుకు చింతిస్తున్నాము.

* * *

ధ్రువతార

"ధ్రువతార" అయిపోయినందుకువిచారిస్తున్నాను. కాళిదాసుపని ఇంకా పూర్తికాలేదనిపిస్తుంది. రచయిత ఈ విషయంగమనించి కాళిదాసు పెంపుడు కొడుక్కి, పట్టాభిగారి కూతురికి యుక్తవయస్సులో పెళ్లి జరిపించివుంటే కథ సమాప్తమయ్యేదనిపిస్తుంది.

ఎం. ఎస్. మహంతయ్య (హైదరాబాదు)

* * *

పెద్దిబొట్ల సుబ్బరామయ్యగారు తమ నవలయింత త్వరగా ముగించి మమ్మల్ని విచార సాగరములో ముంచారు. వారి కలములోనుండి వెలువడే మరిఒక రచనకొరకుచంద్రునికై చకోరిలాయెదురుచూస్తాము.

కె. విక్టర్‌జేమ్సు (బన్సిలాల్‌పేట)

* * *

ఈరోజుల్లో కాళిదాసులాటి మేష్టరు మాటికి ఒక్కరున్నా ఎంతోమంది విద్యార్థులు భావి పౌరులుగా, ఆదర్శప్రాయులుగా తయారై, తల్లి—దండ్రులకు ఎంతో సహాయకారులై తమ జీవితమును పునీతం చేసుకుంటారనిపిస్తుంది. కనీసం ఈ కథచదివి ఈనాటి విద్యార్థులు సగంమందైనా బాగుపడతారని ఆశిస్తున్నాను.

పి అనసూయాదేవి (బావట్ల

* * *

కథలు

"మధుపత్రమ్" కథ చదివినంతసేపు నేను ఎంత ఆనందించానో చెప్పలేను. కాని "సైబీరియన్"ను కథకులు "మృదంగ" గారు కొంత ఎబ్బెట్టుగా వర్ణించారేమోననుకుంటాను. అయినా యిటువంటి ఉత్సాహకరమైన కథను రచించినందుకు మృదంగ" గారికి నా ధన్యవాదాలు.

కాచర్ల కృష్ణమూర్తి (నర్సరావుపేట)

* * *

"మధుపత్రమ్" అను కథానిక ఆ సంచికకు 'మాణిక్యం' లాంటిది. ముఖ్యంగా దాంట్లోని రామ్మూర్తి మంత్రమగు "దీపక్‌మహల్లో జరిగిన సంగతి నాకు తెల్సు" అను మాట వచ్చినప్పుడల్లా నవ్వాగింది కాదు. వెంకట్రావు తెలివి అమోఘం.

టి. జయప్రకాశ్ (నిజామాబాద్)

* * *

'అంతర్యం' కథ బాగానేవుందికాని, ఆ కథలోని 'అంతర్యం' సరిగా అర్థంకాలేదు. 'బరువైనకథ'

ప్రతివారం ఆంధ్రదేశమంతటా లక్షలమంది ఆంధ్ర సచిత్ర వారపత్రికను చదివి ఆనందిస్తూ ఉంటారు. మీ స్థానిక ఏజెంటు ద్వారా చందాదారులయితే మీ కాపీ మీకు వారం వారం నిశ్చయంగా చేరగలదు.

దీపావళిసంచికతో ఒక ముఖ్యమైన మార్పు

వివరాలు పై సంచికలో

ఉత్తరాలు

...బరువుగా మొదలై తర్వాత తర్వాత 'లైట్'గా అయిపోయింది.

డి. వి. కె. వి. రావ్ (భువనేశ్వర్)

* * *

"గాలిదేవరు"కథ చాల ఉత్తమముగా ఉన్నది. ప్రసిద్ధ టెన్నిస్ ఆటగాడు సి. రామచంద్రరావు ఈకథ రచయిత ఒక్కరేనేమో తెలుపగోరెదను.

కె. వి. రమణస్వామి (జయపురం)

ఒకరే.

* * *

మీ పత్రికతో నాకు పరిచయమేర్పడి పది సంవత్సరాలైనది. అప్పటికి, ఇప్పటికి ఎంతో తేడా ఉన్నది. అన్ని రంగాలలో ఇతంగా అభివృద్ధిపొందిన మీ పత్రిక ఒక్కటి మిస్ అయినా ఎంతో బాధపడవలసివస్తుంది.


పయిల రాఘవరావు (కొత్తకోరిగాం)

* * *

"స్త్రీ జనోద్ధరణ ఉద్యమం" అను వ్యాసమునందు గాంధిమహాత్ముడు ఎడమచేతితో వ్రాయుచున్న చిత్రము గలదు. ఆయనగారికి ఎడమచేతితో వ్రాయుట వచ్చునా, లేక చిత్రకారునియొక్క పొరపాటా?

వై. నరసప్ప (నారాయణపేట్)

రెండుచేతులతో వ్రాసేవారు.



బుధవారం : 1-11-61

ప్లవ సం॥ ఆశ్వయుజ బ॥ సప్తమి

సంపుటము : 54 సంచిక : 8

స్థాపితము:

1908

*

ముఖ్యసంపాదకుడు:

శివలెంక శంభుప్రసాద్

*

సంపాదకుడు:

శివలెంక రాధాకృష్ణ

*

విడిప్రతి: 25 న. పై

సంవత్సర చందా: 13-0-0 రు.

*

ఆంధ్రపత్రిక కార్యాలయము

7, తంబుచెట్టివీధి, మద్రాసు-1

★

లోకంపోకడ



'నిరశనవ్రతం నైతికంగా సమర్థనీయమా, కాదా అన్న విషయం మీద మన అభిప్రాయాలు ఎలా ఉన్నా, హేమాహేమీలు ఉపవాస విరమణం చేసిన తరవాత పత్రికలు మాత్రం చప్పగా ఉంటున్నాయోయ్!'

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు:

దేశోద్ధారక కాశీనాథుని


నాగేశ్వరరావు పంతులుగారు

విషయానుక్రమణిక


ముఖచిత్రం: గిరిజ

శ్రీశైల ఆలయ ఉద్ధరణ నిధి

'ఆంధ్రపత్రిక' సేకరిస్తున్న శ్రీశైల భ్రమరాంబా మల్లికార్జునస్వామివారి ఆలయ ఉద్ధరణ నిధికి ఈ వారంలో రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ రు 250 పంపారు. ఈ నిధికి అక్టోబరు 21 వ తేదీనాటికి రూ. 63 4=66 వసూలు అయింది. యథాశక్తి విరాళాలు ఇచ్చి ఈ పవిత్రమైన కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందని ప్రజలను, ప్రజాసంస్థలను విజ్ఞప్తి చేస్తున్నాము. విరాళాలు 'ఆంధ్రపత్రిక' కే గాని, ఆంధ్ర సచిత్ర వారపత్రికకు పంపరాదని మనవి చేస్తున్నాము.



మనకు విమానాలూ, అణుశక్తి రియాక్టర్లూ దేనికి, అంటారు రాజాజీ
స్వతంత్ర పార్టీ దురాక్రమణను విల్లంబులతో ఎదిరిస్తుంది!
యుద్ధం అనివార్యం
యుద్ధం అనివార్యం కాదు
ప్రతిపక్షాల సవాలు
ప్రతిపక్షాలు
నేపాల్- టిబెట్టు రోడ్డు
గమ్యస్థానం



కేంద్ర సమాచారశాఖ న్యూఢిల్లీ విజ్ఞానభవనంలో ఇటీవల ఏర్పాటు చేసిన ఉర్దూ గ్రంథాల, వార్తాపత్రికల ప్రదర్శనకు ప్రధాని శ్రీ నెహ్రూ ప్రారంభోత్సవం చేశారు.

న్యూఢిల్లీ లేఖ

శ్రీకృష్ణ

ఏ దేశాల్లో పంచదార మార్కెట్లకోసం ప్రభుత్వం తాపత్రయమేల? సాంకేతిక సిబ్బంది లేకపోయినా మరొక ఉక్కు ఫ్యాక్టరీ

బ్రిటన్‌కు ఎగుమతి చేసేందుకుగాను కామన్వెల్త్ పంచదార ఒప్పందం క్రింద తమకు పంచదార కోటాను కేటాయించవలసిందిగా భారత ప్రభుత్వం బ్రిటిష్ ప్రభుత్వాన్ని కోరింది. అంతర్జాతీయ పంచదార ఒప్పందం క్రింద పంచదార కోటా భారతదేశానికి ఏర్పాటయ్యేటట్లు తమ పరపతిని ఉపయోగించవలసిందిగా కూడా మన ప్రభుత్వం బ్రిటిష్ ప్రభుత్వాన్ని కోరింది.

నిజానికి కామన్వెల్త్ ఒప్పందం క్రింద భారత దేశానికి కోటా రావటంలో కష్టమేమీ కన్పించదు. పైగా, బ్రిటన్ తనకు కావలసిన పంచదారలో నూటికి 30 వంతులు స్థానిక ఉత్పత్తికి కేటాయించి, 60 వంతులు, కామన్వెల్త్ రాజ్యాలైన ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, పశ్చిమ ఇండియా దీవులు, ఫిజీ, మారిషస్ మొదలైన దేశాలనుండీ, మిగిలిన పది వంతులు, అంతర్జాతీయ పంచదార ఒప్పందంలో సభ్యులుగా ఉన్న దేశాలనుండి దిగుమతి చేసుకుంటున్నది. దక్షిణాఫ్రికా ఎట్నూ, కామన్వెల్త్ వదిలిపోయింది కనుక భారతదేశం ఆ ఖాళీని భర్తీ చేయటంలో పెద్ద కష్టమేం లేదు.

భరలసంగ తటుంచినా ఇంకో పెద్ద చిక్కు ఉన్నది. అమెరికా మాదిరిగానే బ్రిటన్ కూడా పరిశుద్ధమైన చక్కెరను ఉపయోగిస్తున్నది. అసలిప్పుడు మన దేశంలో తయారవుతున్న పంచదార రకం, బ్రిటన్ వినియోగించదనే చెప్పాలి. అమెరికా వలెనే బ్రిటన్ కూడా ముడి చక్కెరను దిగుమతి చేసుకొని దాన్ని పరిశుద్ధి చేసుకొంటున్నది. తూర్పు ఆఫ్రికా, సింగపూర్, మలయా ఆఖరికి అమెరికాకు కూడా పంచదార ఎగుమతి చేసుకోటానికి తగ్గ మార్కెట్ బ్రిటన్‌కు ఉంది.

అందువల్ల భారతదేశం పంచదార ఎగుమతి ప్రమేయం పెట్టుకోదలుచుకుంటే తాను తయారు చేస్తున్న పంచదార నాణ్యతను పెంచాల్సి ఉంటుంది. అసలు అమెరికా, బ్రిటన్‌లకు కావలసిందల్లా ముడి పంచదారే కాని, భారతదేశంలో తయారయ్యే "పరిశుభ్రమైన చక్కెర" కాదుగా!

మరో సంగతి: తృతీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో పంచదార తయారీని 10% తగ్గించేందుకు భారత ప్రభుత్వం పథకాలు వేస్తున్నదట. ఇది కాస్త విడ్డూరంగానే ఉంది. గత మూడు ప్రణాళికలూ, ఉత్పత్తి లక్ష్యాలను వివరిస్తూ ఆనందం కల్గించే అంకెలే చూపించాయి. అయితే ఆహారధాన్యాల పొలాలను వాణిజ్య పంటలకు మార్చటాన్ని నిరోధించే పదుపాయాల విషయంలో మాత్రం మూగనోము పట్టాయి. ఫలితాలు విపరీతంగా తయారయ్యాయి. ఒక ప్రక్క అధికాహారోత్పత్తి మీద కోట్లకొద్దీ ధనం ఖర్చు పెడుతుంటే, చెరకుపంట పొలాల విస్తీర్ణత మాత్రం ఏటేటా పెరుగుతూనే ఉంది. ఈ వైపరీత్యానికి మాత్రం సమాధానంలేదా! వ్యవసాయదారుడు కూడా ఒక వ్యాపారస్థుడే అయినందువల్ల, ధనరూపేణ ఏ పంట ఎంత లాభసాటో అతనికి మాత్రం తెలియదూ!

(62 వ పేజీ చూడండి)

ధన మాన ప్రాణరక్షణలకోసం అబద్ధ మాడ వచ్చునన్నారు పెద్దలు.

అంటే—

వంద రూపాయలు వచ్చేటట్టుంటే—

ఆదాయపు పన్నివ్వకుండా ప్రభుత్వాన్ని మోస గించటం సాధ్యమైతే—

కోర్టుకెక్కితే పరువు పోతుందని రూఢిగా తెలుస్తే—

ఒక్క అబద్ధం ఆడవచ్చు.

పెళ్లి విషయంలో సంగతి వేరు. వెయ్యి అబద్ధాలాడైనా పెళ్లి చేయొచ్చు.

అది న్యాయసమ్మతమైంది.

ఈ నాలుగు సందర్భాల్లో తప్పించి మరెప్పుడూ అబద్ధ మాడకూడదు. సత్యమే జయం.

.... రవణ మళ్లీ ఆలోచనలో పడ్డాడు.

ఇంతకూ తనెందుకు అబద్ధం చెప్పాడు? డబ్బు—పరువు—ప్రాణం వీటికోసం కాదు. తన మార్గం సరైంది కాదని ఎవరనుకున్నా బాధ లేదు. తన డబ్బుకు విలువుంది. అబద్ధం చెప్పటం సులువే కాని, దాన్ని నిజమని రుజువు చేయటం కష్టమట. తలకుమించిన పని.

నడివీధిలో వో రత్నాన్ని విసిరి ఎవరూ ఎత్తుకు పోకుండా అహర్నిశాలు, నిద్రాహారాలు మానుకుని కాపలా కాయటం లాంటిది.

పూరీ ప్యాసింజరు దూరాన్ని మింగివేస్తూ ముందుకు సాగిపోతోంది. కొన్ని వందల విచిత్ర మనస్తత్వాలు కలిగిన ఈ మనుష్య లందర్నీ పొట్టలో యిముడ్చుకుని సాఫీగా, ప్రశాంతంగా మాని మూట ముళ్లె సర్దుకోమంటాడు. ఈ అడ్డంకులు అమ్మ కర్థంకావు. వివరంగా రాస్తే మనసు కష్టపెట్టుకుని 'అందుకే వో చిన్న యిల్లు చూడమంటున్నా. అందరం కలిసి ఉందాం. ఇలా చీటికి మాటికి నువ్వు వచ్చిపో నక్కరలేదు.' అని జవాబిస్తుంది.

చిన్న ఇల్లు చూడాలట!

రవణకు నవ్వొచ్చింది మళ్లీ. తన పరిసరాన్ని మర్చి నవ్వేశాడు కూడా.

'తిన తిండిలేదు కాని మీసాలకు సంపెంగనూనె' అన్నా రెవరో గట్టిగా.

ఆ కార్డులో మరికొన్ని పంక్తులా మిగిలి పోయాయి.

'అన్నయ్య ఎప్పుడు వస్తాడని పిల్ల అడుగు



సత్యాసత్యాల మధ్య

ఆర్.యం.చిదంబరం

రవణ తనలో తాను నవ్వుకున్నాడు. అతని కీ వ్యాఖ్యానాలన్నీ చిత్రంగా కనిపించినా, వాటిలో ఎక్కడా వెలితి కనిపించలేదు. దేని కదే పెట్టని కోటలా ఉంది.

వంద రూపాయలు లాభం వచ్చినంతమాత్రాన అబద్ధ మాడకూడదు. అది పూచికపుల్లతో సమానము. ఒక్క లక్ష రూపాయలు వస్తే నిజాన్ని దాచవచ్చు. ధర్మవిరుద్ధంగా నడచినందుకు తగిన ఫలితం లభించవద్దూ?' అంటాడు కోటీశ్వరుడు.

డబ్బు విలువ మనిషినిబట్టి మారుతుంది. దాని విలువ పదులమీద వందలమీద కాదు నిలిచేది. స్థితిగతులమీద—ఎంతచెట్టు కంత గాలి.

నడవలేక విసుక్కుంటోంది. మధ్య మధ్య ఎర్ర సిగ్నలు ఎదురై సహనాన్ని పరిశీలిస్తోంది. నల్ల పొగలో దాని పొగరణచటానికి ప్రయత్నించినా ప్రయోజనంలేదు. రవణ తన పెట్టె భద్రంగా ఉన్నది, లేనిది వోమారు చూసుకుని తృప్తి పడ్డాక జేబులో ఉన్న కార్డుముక్క బయటికి తీసి చదువుకున్నాడు.

'అమ్మ దీవెనలతో రాసేది. నిన్ను చూసి ఆరు నెలలు కావస్తోంది. వెంటనే వో వారం సెలవు తీసుకొనిరా. గోపి, రామం, సీత నీకోసం ఎదురు చూస్తున్నారు.'

అమ్మ అలా మధ్య మధ్య రాసేస్తుంది. కాని ఎలా? ఏడాదికి మూడుసార్లు సెల వడిగితే, యజ తున్నారు. రమ్మని రాయమని నన్ను పీక్కుతింటు న్నారు. నువ్వు పంపిన ఇరవై రూపాయలు అందాయి. రామం చిన్న ప్లాస్టిక్ బెల్టు కావా లంటున్నాడు.'

ఆ ఉత్తరం గోపి రాశాడు.

'చివరి వాక్యం అమ్మకు తెలిసి ఉండదు. ముగ్గురు కలిసి కూర్చుని గూడుపుఠాణి చేసి రాసి ఉంటారు.' అని కార్డు తిరిగి జేబులో పెట్టు కున్నాడు.

సిగ్నలులేక రైలు ఆగిపోయింది. ఏం తోచక రవణ పెట్టె తెరచి చూశాడు. ముందుగా కన పడింది ఎర్రటి ప్లాస్టిక్ బెల్టు. అక్కడక్కడ—దాన్నిండా పరుగెడుతున్న కుందేలు బొమ్మలు.



రామం వీగిరి గంతులేస్తాడు.

'అచ్చం కుందేళ్లు పరుగెడుతున్నట్టే ఉందన్నయ్యా!' అంటాడు. సీతకు సిల్కు గౌను గోపికి క్రికెట్ బాట్, టెన్నిస్ బంతి.

ప్రయాణీకుల్లో ఇద్దరు వాదించుకుంటున్నారు.

'అది కాదయ్యా! ఇంత చిన్న విషయానికి అబద్ధ మెందు కాడాలి?' అని మొదటి కంఠం.

"మీరు పరిస్థితిని మీరుగా నిలబడి పరీక్షించి నిర్ణయించకూడదు. ఆ అబ్బాయిగా ఉండి ఆలోచిస్తే అతన్ని ఖండించరు. తలితండ్రులు అతని మీద ఎంతో ఆశ పెట్టుకున్నారు. వారి మనసు బాధపడకూడదని అబద్ధ మాడాడు. అందులో తప్పులేదు. మరో వ్యక్తి ఆనందంగా ఉండే పక్షంలో ఏమైనా చేయొచ్చు.'

అది రెండో కంఠం.

రవణ వినలేకపోయాడు. ప్రతి సంఘటన తనకు ఒక విషయాన్నే జ్ఞాపకంచేసి తప్పొప్పులు నిర్ణయించుకోమంటుంది. దృష్టిని దూరంగా నడిచే ఆవులమంద కేసి తిప్పాడు. వాస్తవికతను మర్చిపోదామని ....

...... రైలు ఆగింది.

రవణ పెట్టె తీసుకుని ప్లాటుఫారం దాటి బయటకు వచ్చాడు. కూలీలు చుట్టు ముట్టేశారు. తుమ్మెదల బారినుండి తప్పించుకు పరుగెడుతున్న ఏనుగులా అందర్నీ విదిలించుకుని వచ్చాడు.

'ఇంత పెద్ద దొరవారు! .... రెండణాలివ్వండి. వూరంతా మీలో తిరుగుతాను' అన్నాడు ఆఖరి అస్త్రంగా వో కూలీ.

రవణ అతని మాటలు విననట్టు కదలిపోయినా 'దొరవారు' అన్న సంబోధన మర్చిపోదామనుకున్న ఆవేదనను ఎత్తి చూపింది. తన దగ్గర సిరిసంపదలు పడి మూలుగుతున్నాయని వాడి అభిప్రాయం కాబోలు. బాహ్యరూపం తప్పిస్తే మనిషి విలువ కనుక్కోటానికి ఆధార మేముంది? మల్లె పువ్వులా తెల్లటి సాటిన్ పంట్లాం, లేత నీలి రంగు సిల్కు చొక్కా—తళతళమనే కొత్త బెల్టు, సరికొత్త కాన్పూరు చెప్పులు, చేతికి రిస్టు వాచీ, ఇవన్నీ చూస్తే తనను 'దొరవారు' అనక 'దరిద్రుడు' అంటారా? .... మనసులో ఉన్న మాటను, మనిషిలో నిజ పరిస్థితిని, హృదయంలోకి చొరబడి తెలుసుకునే శక్తి భగవంతుడు ప్రసాదించివుంటే? ...

అమ్మో! .... ప్రపంచం తలక్రిందు లౌతుంది.


భార్యకు నిజంగా ప్రేమ లేదని, అంతా నటనని భర్త కనుక్కుంటాడు.

విద్యార్థి పైకి మాత్రం అతి వినయం కనపరుస్తున్నాడు కాని లోలోన నిరసనభావం కలవాడని ఉపాధ్యాయుడు కనుక్కుంటాడు.

ఎదురుగా వస్తున్నా చూడనట్టు నడిచిపోయే ఆప్తమిత్రుల్ని (అప్పులు తీర్చవలసినవార్ని) నిలదీసి అడగొచ్చు.

చివరకు అమ్మ—

(55-వ పేజీ చూడండి)



సాందీపనిపర్వం - 33

సాందీపని తన అంతేవాసులకు మరియు నిట్లు చెప్పెను. గాయత్రి పరబ్రహ్మము. గాయత్రికధీశ్వరుడు కమలాప్తుడు. గాయత్రీ మంత్రమునకు సాటి వచ్చు మంత్రములే లేవు. అక్షరములలో ప్రణవము ఎట్లు శ్రేష్టమో, ఎట్లు బ్రహ్మమో, ఎట్లు వశిష్టమో, వరిష్టమో, మంత్రములలో గాయత్రి అట్లు శ్రేష్టము. అట్టులు బ్రహ్మము. అట్లు వశిష్ఠము. వరిష్ఠమును. అందువనే గాయత్రిని వేదమాతయని నారు ఋషులు. సర్వవేదములును గాయత్రియందు వున్నవిగదా! ఎట్లున్నవి! మేలైన రెండు తొమ్మిదుల విద్యలలోనను మీమాంసయనునది మననీయమగుచు వెలయుచున్నది. మీమాంసకంటెను శుభోదర్కమైన గరిమతో తర్కశాస్త్రము ప్రాభవము మిగుల కున్నది. మరి వేదరాశియో, తర్కశాస్త్రముకంటెను తాను సమభ్యధికమై పెంపొందుచున్నది. ఆమ్నాయములకన్నను అభ్యర్హితములున్నవా, లేవా? ఉపనిషత్తులున్నవి. అవి వేదములయొక్క చివళ్ళు. అందువలన వేదములకన్నను అభ్యర్హితములు. మరి వీనికన్నను గాయత్రి యూర్ధ్వపదవిని వహించుచున్నదనగా, దాని మహిమ యెట్టిదియై యుండవలయును? గాయత్రి అనెడి మంత్రము కామధేనువు వంటిది. దానికి ప్రణవము ప్రేపు. ఆ ప్రేపుతోగూడి గాయత్రియను సురభి అవనిజనులకు సచ్చిదానంద పరబ్రహ్మమును సాక్షాత్కరింపజేయుచున్నది?

ప్రణవమునకును, గాయత్రికిని వున్న సామానాధికరణ్యమే విచిత్రమైనది. గాయత్రికి నాల్గు పాదములున్నట్లే ప్రణవమునకును నాల్గు పాదములున్నవి. గాయత్రి బ్రహ్మమును చెప్పుచున్నట్లే, ప్రణవమును, బ్రహ్మమును చెప్పుచున్నది. తురీయమగు స్థితిలో నీ రెండును ఒక్కటియే.

గాతరం త్రాయతే నాగ కలిగిన తెలివిన్
గళ్ల గాయత్రి శర్మాన్వితంబై నామధేయంబు
ఇతర మనుపులందీ ప్రభావంబులేదు
ఈ ప్రాతర్మధ్యాహ్న సాయోపగమముల
పరబ్రహ్మ విద్యాంశు లార్యుల్
జ్యోతిర్మూర్తిన్ భజింతు ర్భురగణ వినుతున్
సూర్యునిన్ సిద్ధ విద్యున్.

ఇట్టిది గాయత్రి. ప్రణవమును అట్టిదియు, వేదమే ప్రణవము నిట్లు వ్యాఖ్యానించుచున్నది.

ఓం ఇత్యేతదక్షరం
మిదగ్ం సర్వం
తస్యోప వ్యాఖ్యానం.
భూతం భవత్ భవిష్యత్
ఇతి సర్వం వోంకార ఏవ
యచ్చాన్య త్రికాలాతీతం
తదప్యోంకార ఏవ.

ఈ సర్వమును ఓంకార స్వరూపము. భూత భవద్భవిష్యత్కాలములయందున్నది. సర్వమును ఓంకారమే. అది త్రికాలాతీతము. ఇతరమైనది ఏది కలదో, నది గూడ ఓంకారమే. మరి సర్వము ననగా నేమి? జగత్తంతయునని అర్థము. అన్ని జగత్తులు నని అర్థము. మరి అది యేమి? అదియంతయు బ్రహ్మాత్మకము. బ్రహ్మము. ఆత్మయు బ్రహ్మమే.

సర్వం ఏతత్ బ్రహ్మ.
అయం ఆత్మా బ్రహ్మ.
ఆ బ్రహ్మము నాలుగు పాదములు గలది.
స॰ అయం ఆత్మా చతుష్పాత్.

ఈ నాల్గు పాదములును ఓంకారము లేక ప్రణవమున నున్నవి. ఈ ప్రణవము అకార ఉకార మకార అధిమాత్రలనుగా ఋషులు పేర్కొనుచున్నారు. ఈ నాల్గు పాదములకును విశ్వతైజసప్రాజ్ఞతురీయములను, సంజ్ఞలను ఏర్పరించినారు. ప్రణవముయొక్క మొదటిపాదమును అకారముచే నిర్దేశించినారు. ఆ పాదమును వైశ్వానర స్వరూపముగా నిర్ణయించినారు. అది జాగరిత స్థానమునకు గుర్తు. ఆ స్థానమునందలి పురుషుడు ఆ స్థానమును నిర్వహించువాడు. బహిష్ప్రజ్ఞుడు. సప్తాంగములు కలవాడు. ఏకోనవింశతి ముఖములు కలవాడు. స్థూలభుక్కు. వైశ్వానరుడు.

జాగరిత స్థానో
బహిష్ప్రజ్ఞ
సప్తాంగ
ఏకోనవింశతిముఖ॰
స్థూలభుక్
వైశ్వానర॰
ప్రథమ॰ పాద॰

ఈ వైశ్వానర పురుషుడు జాగ్రదవస్థానిర్వాహకుడు. బాహ్య వస్తు జ్ఞానము నొసంగువాడు. ఏడు అంగములకు కర్త. ఈ ఏడు అంగములు నేవియో వేదమే చెప్పుచున్నది. ద్యుసూర్య వాయ్వాకాశవారి పృథివీజీవులనుగా వేదము చెప్పుచున్నది. మరియు ఈ పురుషుడు ఏకోనవింశతి ముఖముల కధికారి కదా! ఆ ఏకోనవింశతి ముఖములు నేవి! జ్ఞానేంద్రియములును కర్మేంద్రియములును, ప్రాణములును, మనోహంకారచిత్తములును, బుద్ధియు. ఇతడు స్థూల పదార్థములను అనుభవింపచేయువాడు. సమస్త జనులను ఆ యా మార్గములను పొందించువాడగుట వలన, ఓంకారమునందలి ప్రథమాక్షరముచేత నిర్దేశింపబడు ఈ పురుషుడు వైశ్వానరుడైనాడు. ఇతడు పరమాత్మయొక్క లేక బ్రహ్మపదార్థము యొక్క ఒక్క స్వరూపము. జాగ్రదవస్థయందు బ్రహ్మము యొక్క ప్రతిభానము.

స్వప్నావస్థయందు ఈ పురుషుడే తైజసుడగుచున్నాడు. ఇతడు ప్రణవమునందలి రెండవపాదమగు ఉకారముచేత నిర్దేశింపబడుచు, బ్రహ్మముయొక్క ద్వితీయ రూపమై ప్రతిభాసించుచున్నాడు. ఇతనిని గూర్చి వేదమిట్లు చెప్పుచున్నది.

స్వప్నస్థానోఽం త॰ ప్రజ్ఞ॰
సప్తాంగ॰
ఏకోనవింశతిముఖ॰
ప్రవివిక్తభుక్
తైజసో ద్వితీయ॰ పాద॰

స్వప్నస్థాన నిర్వాహకుడు, బాహ్యార్థజ్ఞాన జన్య వాసనాప్రయుక్తార్థముల జ్ఞానమును కలుగజేయువాడు, స్వప్నసంబంధమైన ఏడు అంగములు గలవాడు, బాహ్య పదార్థేతరములయిన స్వాప్నిక పదార్థములను అనుభవింపజేయువాడు, తేజస్స్వరూపుడు ఇతనిని ఋషులు తైజసుడని వ్యవహరించినారు.

మరియు నితడే సుషుప్త్యవస్థయందు మరియొక్క విధముగా అవభాసించుచున్నాడు. ఇతనిని ఋషులు ప్రాజ్ఞపురుషునిగా నిర్దేశించిరి. ఇతడు చేతోముఖుడు. సుషుప్తిస్థానమే తానుగానున్నవాడు. ప్రజ్ఞానఘనుడు. ఆనందమయుడు. ఆనందభుక్కు. ఇతడు ప్రాజ్ఞుడు. బ్రహ్మముయొక్క మూడవ రూపము.


సుషుప్తియనగా నేమియో తెలిసినగదా ఇదియంతయు తెలియునది. అందువలన వేదమే ఆ సుషుప్తి యనగా నేమియో చెప్పుచున్నది.

యత్ర సుప్త॰
న కంచన కామం కామయతే.
న కంచన స్వప్నం పశ్యతి
తత్ సుషుప్తం.


ఏ నిద్రావస్థయందు జీవుడు వున్నప్పుడు ఏ కామమునుగాని లేకయుండునో, ఏ కోరికను కోరకయుండునో, ఏ స్వప్నమునుగాని పొందకయుండునో అది సుషుప్తి. సుషుప్తిలో బాహ్య ప్రపంచజ్ఞానము వుండదు. బాహ్యప్రపంచమే యుండదు. జీవుడు బ్రహ్మమే యగుచున్నాడు. ఆ స్థితి జాగరితస్థితికాదు. అది స్వప్నమును కాదు. అప్పమైన ఎరుక. అందుచేతనే జీవు డప్పుట బ్రహ్మమై ప్రజ్ఞానఘనుడగుచున్నాడు. ఆనందమయుడు, ఆనందభుక్కు శుద్ధమైన మనస్సు చేతనే గ్రహింపబడువాడు, ప్రాజ్ఞుడు, సర్వజ్ఞుడు అగుచున్నాడు. అందుచేతనే వేదములు అతనిని సుషుప్తిస్థాన ఏకీభూతునిగా నిర్దేశించినవి. ఇతనినే పరమాత్మయనినవి. సర్వేశ్వరుడనినవి. సర్వజ్ఞుడనినవి. అంతర్యామియనినవి. సర్వస్యయోని అనినవి. సర్వ భూతముల ఉత్పత్తిలయములకు కారణముగా పేర్కొనినవి.

ఏష సర్వేశ్వర॰
ఏష సర్వజ్ఞ॰
ఏష అంతర్యామి
ఏష యోనిస్సర్వస్య
ప్రభవావ్యయేహి భూతానాం

మరి తురీయ మనగా నేమి ? అది పరమాత్మయొక్క నాలవ రూపము. దీనిని గూర్చి వేదమిట్లు చెప్పుచున్నది. ఈ తురీయ రూపము జ్ఞానేంద్రియ గోచరమగునది కాదు. అది అదృష్టము. వ్యవహారములకు అతీతమైనది. అది అవ్యవహార్యము కర్మేంద్రియములచేత తెలియబడునది కాదు. అది అగ్రాహ్యము. శబ్దములచేత నిర్దేశింప తగినది కాదు. అది అవ్యపదేశ్యము. ఆలోచనముచేత అందుకో తగినది కాదు. అది అచింత్యము. జాగ్రత్ స్వప్న సుషుప్తి స్థానముల యందలి బ్రహ్మమునకు పరమైనది. అది ఏకాత్మ ప్రత్యయ సారము. ప్రపంచమునకు లయ స్థానమును; కారణ స్థానమును. అది ప్రపంచోపశమము. అది శాంతము. అది



(54-వ పేజీ చూడండి)



తిరుపతిలో రాయలసీమ ఎన్. సి. సి. నౌకాదళ విభాగానికి ప్రారంభోత్సవం చేయడానికి వచ్చిన నౌకాబల ప్రధానాధికారి వైస్-అడ్మిరల్ ఆర్. డి. కటారి విద్యార్థి సైనికదళం గౌరవాభివందనం స్వీకరించారు.

మనకూ-మనరాష్ట్రం

కొండపల్లి

అభ్యర్థుల నిర్ణయంలో అధిష్ఠానవర్గం ఆదేశాల తృణీకరణ: ఇబ్బందులు చెప్తుంటే ఆగ్రహించిన మంత్రిసత్తముడు

శాసనసభకు లోకసభకు రాష్ట్ర కాంగ్రెస్ వారు అభ్యర్థుల్ని నిర్ణయించడం ఇంచుమించు పూర్తయింది. శాసనసభ 300 స్థానాల్లో 8 స్థానాలు మినహా తతిమ్మా 292 స్థానాలకు, లోక్ సభలో ఆంధ్రకున్న 43 స్థానాలలో 9 మినహా తతిమ్మా 34 స్థానాలకు అభ్యర్థుల జాబితా తయారుచేసి పైకి పంపారు. శాసనసభకు ఎంపిక వారిలో 127 మంది, లోక్‌సభకు ఎంపికైనవారిలో 19 మంది ప్రస్తుతం సభ్యులుగా ఉన్నారు. ఇక భూస్త్ర నేయుని ఒక్క మందుములకు తప్ప, మంత్రులందరికీ అభ్యర్థిత్వం లభించింది (ఆయన్నారి కౌన్సిల్ సభ్యుడు). పాత సభ్యులలో కొందరు ప్రముఖులకు ఈ సారి అవకాశ మివ్వలేదు. కార్మిక వర్గాల తరఫున జాతీయ కార్మిక కాంగ్రెస్ ఏడుగురిని సూచించగా ఒక్కర్ని మాత్రమే అభ్యర్థిగా పెట్టారు. స్త్రీలకు 15% స్థానా లివ్వాలని, వృద్ధుల్ని మినహాయించి యువకులకు, కొత్తవారికి ఎక్కువ అవకాశ మివ్వాలని అధిష్ఠానవర్గం ఇచ్చిన ఆదేశం అడుగున పడిపోయింది.

అభ్యర్థుల నిర్ణయానికి సంబంధించి స్థూలంగా పైకి కన్పించేది ఇది. ఇక గ్రూపుల దృష్ట్యా చూస్తే బ్రహ్మానందరెడ్డి గ్రూపుది పైచేయి అయిందనీ, మొత్తం 60 స్థానాలు ఆయన అనుయాయుల చేజిక్కాయని విశ్లేషకుల అంచనా. నాయకత్వంలో అలాగే ఉండి కూడా ఇట్లా జరిగిందనడం కొంత విచిత్రంగానే కన్పిస్తోంది. కాని అలాంటిదేదో జరిగిందన్న అనుమానానికి ముఖ్యమంత్రి ఉపేక్షణలే ఆధారం.

ముఖ్యమంత్రి, శాసనసభ పార్టీ నాయకుడు అయిన వ్యక్తి రాష్ట్ర కాంగ్రెస్ నిర్ణయాలపై ఇన్ని ఆక్షేపణలు చేయడం కొంత అసాధారణమైన సంగతి. ఏదో పలుగు రైదుగురు అనుయాయుల కోసం ఆయన ఈ ఆక్షేపణలు లేవదీశారని మొదట్లో ఒక అభిప్రాయం కలిగింది కాని, ఆక్షేపణల తీరు తెన్నులను చూస్తే అది నిజం కాదని ఇప్పుడని పిస్తోంది. వారి ఆక్షేపణలు మొత్తం (తగ్గించుకోగా) 22 పైగా సగం రాయలసీమ జిల్లాలకు విశేషించి అనంతపురం జిల్లాకు సంబంధించినవి. అక్కడ ఆయన బలాన్ని దెబ్బకొట్టడానికి ప్రయత్నము జరిగినట్లుగా కనిపిస్తోంది. ఇవన్నీ కేవలం వ్యక్తిగతమైన ఆరోపణలని అంటున్నారు. కాని శ్రీ పి. బసిరెడ్డి ప్రకటనను బట్టి, అభ్యర్థిత్వం లభించిన కొందరు ప్రముఖులు కూడా ముఖ్యమంత్రితో ఏకీభవిస్తున్నారని స్పష్టమవుతోంది. ఇవన్నీ ఇక్కడ ఏదోవిధంగా పరిష్కారం చేసుకొని ఉంటే బాగుండేది. రాష్ట్ర స్థాయిలోనే సర్దుకొని ఢిల్లీదాకా ఫిర్యాదులు పంపుకోవడం వీలు లేనట్లయితే, పెద్దలకు ఇబ్బంది కలిగేది కాదు.

ముఖ్యమంత్రిగారి, ఇదితరులని గాదు, 60 కి పైగా ఆక్షేపణలు పైకి పెట్టారు. సిగలాటాల సంగతి ఏమైనా ముఖ్యమంత్రి ఆక్షేపణలను (శాసనసభ పార్టీ నాయకుడుగా ఆయన బాధ్యతలను) కేంద్ర ఎన్నికలసంఘం శ్రద్ధగా పరిశీలించక తప్పదు. ఈ ఆక్షేపణలలో ఎన్నింటిని ఎన్నికల సంఘం ఆమోదిస్తుందో ఎవరూ చెప్పలేరు. అదంతా ఆక్షేపణలను బలపర్చేవారి సంఖ్యాబలాన్ని బట్టి, విశేషించి అధిష్ఠానవర్గంలో ముఖ్యమంత్రికి ఉండే పలుకుబడిని బట్టి ఉంటుంది. ఏవో కొన్నింటికైనా ఒప్పుకోంటేగాని ముఖ్యమంత్రి ప్రతిష్ఠ కాపాడినట్లు కాదు. ఇదా సర్వ సామరస్యం పేర చిల్లర ముఠాల సృష్టికి దారి తీస్తుంది. అభ్యర్థిత్వం రానివారిలో చాలా మంది స్వతంత్రులుగానో స్వతంత్రపార్టీ అభ్యర్థులుగానో పోటీ చేయడం ఖాయం. దానికి తోడు పార్టీలో వైమనస్యం వెడ చిల్లర గ్రూపులు ఏర్పాటవుతే ప్రతిపక్షాలను నెగ్గుకురావడం కొంత కష్టమవుతుంది.

ఈ ముఠా రాజకీయాల సంగతి ఎలా ఉన్నా అభ్యర్థుల నిర్ణయంలో తమ ఆదేశాలను రాష్ట్ర

(53-వ పేజీ చూడండి)



దైవజ్ఞ పాతూరి శ్రీరామమూర్తి

1-11-1961 బుధవారము మొదలు
7-11-1961 మంగళవారము వరకు

మేషం :

(అశ్విని, భరణి, కృత్తిక 1 పా.)

ప్రస్తుతం గ్రహస్థితి చాలావరకు అనుకూలంగా ఉన్నది ధన కష్టం తొలగిపోతుంది. సంఘంలో గౌరవంతోపాటు, వృత్తిలో జరిగేమార్పులు కూడా లాభకరంగా కనుపిస్తవి. కోర్టుకచేరీలలో శ్రమకు తగినట్టు ఫలితం పొందగలుగుతారు. పైనవేసు కున్న బాధ్యతలు త్వరగా నెరవేర్చుకుందామని ప్రయత్నిస్తారు. కావి, ఆలస్యం తప్పదు అయిన వారితో అభిప్రాయాలు భేదిస్తూ ఉంటవి సాహస కార్యాలయందు, లాటరీ, చట్టా వ్యాపారాలవంటి పనుల యందు ఆసక్తి కలిగే సూచనలున్నవి ప్రయాణ కార్యక్రమాలలో శ్రమపడినా ఫలితం దక్కుతుంది. గతకాలంలో మీరు చేసిన పొరపాట్లు ప్రస్తుతం మిమ్ములను చికాకు పరుస్తవి. 2,3 తేదులలో హొదా పెరుగుదల, శుభవ్యయము

* * *

వృషభం :

(కృత్తిక 2, 3, 4 పా, రోహిణి, మృగశిర 1, 2 పా.)

మీ వృత్తి వ్యాపారాలలో వ్యతిరేక లక్షణాలు, కష్టనష్టాలు లేకుండా ముందుకు పోగలుగుతారు. మొత్తంమీద సౌఖ్యంమాత్రం తక్కువ అని చెప్ప వలసి ఉంటుంది మీ మాటను పైకి ఆమోదిస్తు న్నట్టు నటిస్తూ దాటున వ్యతిరేకంగా ప్రచారం చేసేవా రుంటారు. అనేక సందర్భాలలో మీరు

> **గ్రహస్థితి**
>
> కర్కాటకంలో రాహువు, కన్య, తులలో బుధ శుక్రులు, తులలో సూర్యుడు, తులా, వృశ్చికాలలో అంగారకుడు, మకరంలో గురు శని కేతువులు, కటక సింహ కన్య తులలలో చంద్రుడు.

రహస్యంగానూ, పట్టుదలతోనూ వ్యవహరించ వలసి వస్తుంది ధనాదాయం భాగుంటుంది వృత్తికి సంబందించిన అనుకూల వార్తలు తెలుస్తవి. అధికారులతో సంప్రదింపులు జరుపుతారు. ఈ సమయంలో ఇతరుల పనులలో ప్రవేశించి పెత్తనం నడపటంవంటి బాధ్యతలు పైన పడుతవి పిల్లలమూలంగా ఆనందం లభిస్తుంది ఖర్చులు మాత్రం మీ అంచనాకు మించి జరుగుతవి పనులలో సాహసము, తొందరపాటువద్దు. 5,6 లలో స్వల్ప విషయాలలో చికాకు, వస్తు నష్టము.

* * *

మిథునం :

(మృగశిర 3, 4 పా, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పా.)

మనోధైర్యంతో పదిమందిలో మీ అంతస్తును కాపాడు కొంటారు. కొన్ని విషయాలలో అసంతృప్తిని కనబరుస్తున్నవారు కూడా మిమ్ములను అనుసరించి మీతోపాటు మంచిపేరును, ఫలితాన్ని పొందగలుగుతారు. ఇతరులతో కలిసి చేయుపనులలో బాగా అభివృద్ధిని సాధించగలుగుతారు. అయిన వారితో చిన్న చిన్న కలహాలు రాగల సమయం. విలువగల వస్తువులు కొంటారు. ఏ సమయంలో చేయవలసిన పనిని ఆసమయంలో నెరవేర్చి విశ్రాంతిగా ఉండగలరు. ఎప్పుడో ఆశవదలుకొన్న ఫలితం తలవని తలంపుగా చేతికి వస్తుంది. క్రొత్తవారి వద్ద నుండి వచ్చేవార్తలు, ఉత్తరాలు మొదలయినవి సంతృప్తికరంగా ఉండవు. 6,7 తేదులలో దుబారా ఖర్చులు, దేహబాధలు, కార్యసిద్ధి.

* * *

కర్కాటకం :

(పునర్వసు 4 పా, పుష్యమి, ఆశ్లేష)

దైవానుగ్రహంవల్ల ప్రతివిషయంలో సూజాగ్రత్త పడి చెడ్డపేరు రాకుండా సరిచేసుకుంటారు శ్రమ, ఖర్చులు అధికంగా ఉండవచ్చు. మాటలలో తొందర పడవద్దు. వ్యవహార విషయాలలో ముందుజాగ్రత్త, ఓర్పు అవసరం అగ్ని,ఆయుధాలు మొదలైనవాటికి సంబంధించిన పనులలో జాగ్రత్తగాఉండండి. దైవకార్యాలు మొదలైనవి కష్టంతో నెరవేర్చవలసి వస్తుంది. ముఖ్యంగా సంచారము,ఇతరుల సంప్రదింపులు వీటివల్ల విశ్రాంతిలోపిస్తుంది. ఇంతకు ముందుకన్నా ఆదాయం బాగుంటుంది. కుటుంబంలో సుఖము శాంతి లభిస్తవి. మీ పెట్టుబడులు వృధాకాకుండా కూడా జాగ్రత్త పడండి వారం రెండవ భాగంలో మీ ప్రయత్నాలు ఫలిస్తవి. 1,2 తేదులలో ఆందోళన, కార్యభంగం, కష్టవార్తలు.

* * *

సింహం :

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.)

ఈవారం ధనవిషయంలో బాగుంటుంది. దండుగ ఖర్చులు తగ్గిపోతవి మీకు చేదోడుగా ఉంటున్నవారికి ప్రస్తుతం కష్టంకలగటంవల్ల మీ కార్య క్రమాలలో కొంత నిదానం ఏర్పడుతుంది. కుటుంబ విషయాలలో ఉత్సాహకరంగా ఉంటుంది. శ్రమగా ఉండవచ్చుననుకున్న పనులు బంధు మిత్రుల సలహాతో సులభంగా జరుపగలుగుతారు. చాలాకాలంగా మీ మీద ఉన్న బాధ్యతలు వాటంతట అవి తొలగి పోతవి వస్త్రాలు, ఆభరణాలు మొద లయినవి కొంటారు కుటుంబంలోనివారి ఆరోగ్యం బాగుండదు. వృత్తి ఉద్యోగాలలో తోటివారి ఆదరాభిమానాలు, తగినంత విశ్రాంతి లభిస్తవి. 5,6 లలో వినోద కార్యక్రమాలు, దుబారాఖర్చులు, నీచులతో కలహాలు

* * *

కన్య :

(ఉత్తర 2,3 4 పా, హస్త, చిత్త 1, 2 పా.)

అన్నిరంగాలలోనూ మృదువుగా ముందుకు పోవటానికి చూస్తారు. ఈ సమయంలో కొంత వరకు మీ మాటను కాదనేవారు కనబడుతూ ఉన్నా కార్యభంగంమాత్రం ఉండదు. శుభ,లాభవార్తలు తెలుస్తవి. కుటుంబ ఖర్చులు అధికం అవుతవి. ముందుగా వాగ్దానాలు చేయవద్దు చాలాకాలం నుంచి ఉంటున్న కంగారు తగ్గుతుంది పనులలోను, వ్యవహార కార్యాలలోనూ బాధ్యతను పైన వేసుకొనకుండా ఆత్మీయుల సలహాను అనుసరించ వలసివస్తుంది. నిత్యకార్యక్రమాలలో అశ్రద్ధ, అందుకు తగినట్లు ఆటంకాలు కలుగుతూఉంటవి. వారం రెండవభాగంలో నీచులతో కలహాలువస్తవి. శుభ పుణ్య కార్యాలు అనుకూలిస్తవి. 6,7 లలో ధనలాభం, బంధువులవల్ల మంచి శుభవార్త.

* * *

తుల :

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు)

వృధాగా శ్రమ చేయవలసిన అవసరాన్ని తగ్గించుకోగలుగుతారు. వృత్తిలో మీరు ఖచ్చితంగా మాట్లాడి ఫలితం పొందవలసి వస్తుంది. అందువల్ల కొంత అశాంతి మాత్రం తోస్తుంది పిల్లల మూలంగా ఖర్చులు ఉంటవి. ఇతరుల వద్దనుంచి రావలసిన డబ్బుకాని, వస్తువులుకాని మీ అవసరానికి అందుకొన గలుగుతారు. మీవల్ల పనిగడుపుకొనేవారు మిమ్ములను మాటలతోనే సంతృప్తి పరచటానికి చూస్తారు. అంతరంగికంగా కొన్నిచిక్కులను ఎదుర్కొంటూ పైకి మాత్రం గొప్పగా కనుపించ వలసివస్తుంది. బంధువులవల్ల ప్రోత్సాహం లభిస్తుంది. ప్రస్తుతం దేహశ్రమను తగ్గించుకొనటం అవసరం. 6, 7, లలో కీర్తి, ఇష్ట వస్తులాభం. పనుల యందు ఉత్సాహం.

* * *

వృశ్చికం :

(విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

దైవబలంతో కార్యరంగంలో ఎదురు అవుతున్న చిక్కులు, ఆందోళన తొలగుతవి. స్వశక్తితో మీ పెట్టుబడులకు తగినట్లు ఉపయోగం పొందగలుగుతారు. శుభకార్యాలు నెరవేరుతవి. విశ్రాంతి లేకుండా శ్రమపడవలసిన సమయం. ఆదాయం ఒక సమయంలో లేక పోయినా మరొక సమయంలో లభిస్తూ ఉండటం వల్ల ఖర్చులను గురించిన చింత ఉండదు. క్రొత్త మనుష్యులతో వ్యవహార పరిష్కారాలు ఒప్పందాలు మొదలయినవి అనుకూలిస్తవి. నౌకరులతో కలహాలు వచ్చినా వెంటనే సమసిపోయి మీ పనులు సక్రమంగా జరుగుతవి. హాస్య ప్రసంగాలకు, వినోద కార్యక్రమాలకు దూరంగాఉండటం మంచిది. కుటుంబంలోని వారి ఆరోగ్యం బాగుండదు. 3,4 లలో సంఘకార్యాలు, వృత్తిలోఅనుకూలమైన మార్పులు.

* * *

ధనుస్సు :

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా)

గత వారంకన్నా ప్రశాంతత లభిస్తుంది అనుకున్న పనులు క్రమంగా నెరవేర్చుకుని ముందు జరుగవలసిన దానికి తయారుకాగలుతారు. ప్రతిబంధకాలు లేకుండా మీ మాట చలామణిఅవుతుంది. ఆదాయం మామూలుగా ఉంటుంది. కాని, దేహానికి, మనస్సుకు సుఖం లభిస్తుంది గాలివార్తలు నమ్మి క్రొత్తవారితో చేరతగిన సమయంకాదు. అనవసరంగా ఖర్చులను పెంచుకొనవద్దు. ఏ సమయంలో ఏ అవసరం వస్తుందోనని జాగ్రత్తగా ఉండండి. కుటుంబంలో తోటివారి ఆదరాభిమానాలు లభిస్తవి కొంచెం భారంగా ఉన్నట్లు తోస్తున్నా వృత్తికి సంబంధించిన లావాదేవీలలో మీ మాటను క్రియలో పెట్టగలుగుతారు. 5,6 తేదులలో అయినవారితో పేచీలు, సంఘంలోకీర్తి, శుభవార్తలు.

* * *

మకరం :

(ఉత్తరాషాఢ 2, 3, 4 పా, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా)

కష్టాన్ని సహించి మీరు చేసిన పనులయొక్క ఉపయోగం అనుభవంలో బాగుంటుంది. పదిమంది మిమ్ములను గౌరవిస్తారు. బంధు మిత్రులవల్ల జరుగవలసిన పనులు క్రమంగా అనుకూలిస్తవి. నూతన మార్గాలలో ఆదాయం పొందదగినసమయం. ఏ విషయాన్ని గురించి ఎవరు మాట్లాడినా యధార్థం తెలుసుకోకుండా అందులో జోక్యంకలిగించుకోవద్దు. స్నేహితులకు సహాయం చేస్తారు. కాని అందుకు తగినట్లు అవతలివారు ప్రవర్తించక పోవచ్చు. మీ హెూదా, ధనాదాయం బాగుంటవి. ప్రయాణాలు చేయవలసినట్లు తోచినా అభ్యంతరాలు వస్తవి. విలువగల వస్తువులు కొంటారు 2,3 తేదులలో కష్టవార్తలు, సంచారం,పనులలోశ్రమ.

* * *

కుంభం :

(ధనిష్ఠ 3, 4 పా, శతభిషం, పూ. భాద్ర 1, 2, 3 పా.)

ఎదుటివారి యొక్క శక్తి సామర్థ్యాలను తెలుసుకుని నడుచు కొన గలుగుతారు. అందువల్ల పదిమంది యొక్క మంచితనాన్ని సంపాదించ గలుగుతారు. ప్రతిపనీ ఒకటికి, రెండు సార్లు ప్రయత్నించ వలసివస్తుంది. అయినా, చక్కగా జరుగుతూ ఉండటంవల్ల కష్టం కనుపించదు. మిమ్ములను నిరుత్సాహపరచేవారు తొలగిపోతారు. క్రొత్త మనుష్యులతో పరిచయం లభిస్తుంది. వారం రెండవభాగంలో నిర్నిమిత్తంగా తగాదాలు వస్తవి. ఆస్తి వృద్ధి ప్రయత్నాలు ప్రస్తుతం అంత అనుకూలంగా ఉండవు. విద్యా వ్యాసంగాదులు ప్రోత్సాహంగా సాగుతవి. కోర్టు కచేరీలలో నిదానము, ధనవ్యయము ఉంటవి .1,2 తేదులలో అపవాదులు, ధర్మకార్యాలు.

* * *

ఈవారము ధరలు


ఈవారం ఆరంభం నుంచీ బంగారు ధరలో మందీ లక్షణాలు కనిపిస్తూ ఉంటవి. వెండి ధరలో కొద్దిగా తేజీ వచ్చి తగ్గుతుంది. పసుపు ధర క్రమంగా పెరిగే ధోరణి కనుపిస్తుంది. వస్త్రాలు, నూలు ధరలు తేజీలో నిలబడి ఉంటవి. ఆహారధాన్యాల ధరలు నిలకడ లేకుండా తరచు హెచ్చు తగ్గులు వస్తూ ఉంటవి. అయితే గత వారంకన్నా మందీ అని చెప్పవచ్చు చింతపండు ధర పెరుగుతుంది. వేరుశనగపప్పుకు తాత్కాలికంగా గిరాకీ వస్తుంది వేరుశనగనూనె ధర మందీలో నిలబడి ఉన్నా వారాంతంలో గిరాకీ వస్తుంది. నూవుల ధర తగ్గుదలలో ఉంటుంది. నూవుల నూనె ధరలో పెద్ద మార్పు ఏమీ ఉండదు.

మీనం :

(పూ. భాద్ర 4 పా, ఉ. భాద్ర, రేవతి)

ఈ వారం అన్ని విషయాలలోనూ బాగుంటుంది మీ ఆరోగ్యం మాత్రం తృప్తిగా ఉండదు. బంధువుల మూలంగా ఖర్చులు అధికం అవుతవి. యుక్తితో అవతలి వారి మనస్సుకు బాధలేకుండా మీ పని సాధించుకుంటారు. ఈ సమయంలో వచ్చే ఉత్తరాలు లాభదాయకంగా ఉంటవి. మీ పనులు ఇతరుల భావంలో చాలా స్వల్ప విషయంగా తోచవచ్చు. కాని, గ్రహబలంవల్ల చక్కని ఫలితం పొందగలుగుతారు మంచివారి సహాయము, ప్రోత్సాహము లభిస్తవి. ప్రయాణసూచన లున్నవి. ధనసంబంధమైన లావాదేవీలలో పొరపాట్లు, అందువల్ల తగాదాలు రాకుండా చూచుకొనండి. 4,5 లలో అధికంగా శ్రమ, ధనలాభం, నిర్ణయంకాని యోచనలు.

★



"కుర్చీ వేసి కూర్చోమని మీరేగదా అన్నారు సార్ ...!

మనమూ మనదేహస్థితి

డా॥ గాలి బాలసుందరరావు

జఠరాశయము: దాని నిర్మితులు

గతవారం జఠరాశయం నిర్మితిని గురించి కొద్దిగా తెలుసుకున్నాము. కాని జీర్ణక్రమంతో ఆ ఉపాంగము అతిముఖ్యమైనది. అందువలన అందులో వివిధ భాగములను గురించీ, దాని నిర్మితిని గురించీ మరికొన్ని విషయములు విపులంగా తెలుసుకోడం చాలా అవసరం.

ఈసొఫెగస్, డయాఫ్రమము ద్వారా చొచ్చుకొని ఉదరంలో ప్రవేశించి జఠరాశయము కుడివైపున దానిలో ప్రవేశిస్తుంది. ఇక్కడ ఉంగరం ఆకృతి గల కండరముల ఆధిక్యతవల్ల ఒక స్ఫింక్టరు ఉన్నది. హృదయానికి ఇది అతి సమీపంలో ఉన్నందున, దీని లోపలి ద్వారమును హృదయ ముఖద్వారము అంటారు. ఇది బిగుసుకునిపోతే ఆహారం జఠరకోశంలోకి పోవడానికి వీలులేక, ఎగదన్ని వాంతిగా వెళ్ళిపోతుంది. లేదా, ఈసొఫెగస్ క్రిందిభాగం సాగి భాండీకరిస్తుంది.

ఈసొఫెగస్ కలయికకు ఎడమవైపున జఠరాశయం, తక్కిన భాగముల కంటె విస్తరించి పెద్దదిగా ఉంటుంది. ఈ భాగమును 'ఫండస్' (Fundus) అంటారు. ఫండస్ అంటే, ఒక ఖాళీగా ఉండే ఉపాంగం, ముఖద్వారానికి దూరంగా ఉండే భాగం అని అర్థం. కన్ను, జఠరాశయము, గర్భాశయము—ఇటువంటి అవయవము లన్నీ ఖాళీగా వుండి, వాటి ద్వారానికి వెనుక విస్తరించి ఉంటుంది. ఆ ప్రదేశములను ఫండస్ అంటారు. జఠరాశయం ఫండస్, హృదయ ముఖద్వారానికి ఎడమవైపున అర్ధగోళాకారంగా ఉంటుంది. జీర్ణంకోసమై జఠరాశయంలో ప్రవేశించిన ఆహారం యీ ప్రదేశంలో నిలువచేయబడుతుంది. ఈ ప్రదేశానికి చాలా పెద్దదిగా సాగే శక్తి ఉన్నది ఈ ప్రదేశంలో ఉన్న మ్యూకస్‌మెంబ్రేనులో జీర్ణకర రసమును స్యందించే గ్రంథులు చాలా తక్కువ. ఆ గ్రంథులు క్రిందవున్న పైలోరస్ అనే భాగంలో ఎక్కువగా ఉంటవి. ఫండస్‌లో నిలవ చేయబడిన ఆహారం కొంచెం కొంచెంగా పైలోరస్‌లోకి పంపబడి జీర్ణమై పైలోరస్‌లోనిద్వారంగుండా దానినిఅంటిఉన్న డుయోడినం అనే ప్రేగు భాగంలోకి పోతుంది. పైలోరస్ అంటే "ద్వార రక్షకుడు" అని అర్థమని యిదివరకే చెప్పేను. పైలోరస్ డుయోడినంతో కలిసేచోట మరియొక స్ఫింక్టరు ఉన్నది. దానిని పైలోరిక్‌స్ఫింక్టరు అంటారు. ఇది తెరుచుకుంటేనే జీర్ణమైన ఆహారం డుయోడినంలోకి పోతుంది ఏ కారణంచేతనయినా ఇది తెరుచుకోక బిగుసుకుని పోతే, ఆహారం బయటకిపోయే దారిలేక వెనక్కు తిరిగి వాంతి అయిపోతుంది. ఆ హృదయ ముఖద్వారమూ మూసుకునిపోతే, జఠరకోశం రాయిలాగా ఉండగట్టి కడుపులో ఏదో తిరుగుతున్నట్లు, రాయి పెట్టినట్లూ ఉంటుంది. ఫండస్ మరీ పెద్దదై, దానిపైన ఉన్న డయాఫ్రమును పైకి తన్నిపట్టి దాని సంకోచ వ్యాకోచములకు ఆటంకం కలిగించి ఊపిరి పీల్చడం కష్టసాధ్యమో అసాధ్యమో అవుతుంది. డయాఫ్రమము ఎడమభాగం మీద ఆనుకునిఉన్న హృదయం సంకోచ వ్యాకోచములకు అంతరాయం కలిగి, ప్రాణం ఉక్కిరిబిక్కిరి అవుతుంది. అంతకుముందే హృదయం వ్యాధిగ్రస్తమై ఉన్నవారు, విపరీతంగా తిన్నా, తాగినా శరీరానికి హాని కలిగించే పదార్థములను తిన్నా, పొట్ట ఉబ్బి మరణించడానికి యిదే కారణం. ఒక్కొక్కప్పుడు పిండప్రవృద్ధిలో లోపములవల్ల, ఈ పైలోరికద్వారము మరీ చిన్నదిగా ఉండి, ఆ పైలోరికస్ఫింక్టరులో కండరము, వ్యాకోచమే పొందకుండా ఉంటవి ఆ స్థితిలో బిడ్డ పాలు త్రాగితే జీర్ణమై పేగులోకి పోక ఎదురుతన్ని పొట్ట బిగుసుకుని, హృదయ ముఖద్వారం తెరుచుకుని ఉంటే వాంతి అయిపోతుంది ఆ వాంతి చిమటా లోనించి వచ్చే వసంతంలాగా చాలా దూరం పోయి పడుతుంది ఆహారం లేక బిడ్డ క్షీణించి కృశించి నశించిపోతుంది శిశువు త్రాగిన పాలల్లో యీవిధంగా చిమటా కొట్టినట్లు క్రక్కివేస్తుంటే జన్మసిద్ధమైన పైలోరిక ఆటంకమును శంకించి వెంటనే శస్త్రచికిత్సకుణ్ణి చూడాలి శస్త్రవైద్యంతో ఆ ఆటంకమును తొలగించడమో, వేరే మార్గం కల్పించడమో నిర్ణయించి బిడ్డ ప్రాణాలు రక్షించడానికి వీలు కలుగుతుంది.


జఠరాశయం ఆకారం ఎప్పుడూ ఒకేతీరుగా ఉండదు. ఖాళీ అయినప్పుడు ఒక విధంగానూ, నిండిఉన్నప్పుడు ఒకరకంగాను సంకోచస్థితిలో ఒక విధంగానూ, వ్యాకోచ స్థితిలో మరోవిధంగాను, వ్యక్తి నిలబడి ఉన్నప్పుడు ఒకవిధంగాను, పడుకొని ఉన్నప్పుడు ఒకవిధంగాను దాని ఆకారమూ, స్థితీ మారిపోతవి ఏమి మారినా వ్రేళ్ళాడగట్టిన దండ రెండు కొనల లాగా, డయాఫ్రమము వద్ద ఉన్న హృదయముఖాగ్రమూ, పైలోనికాగ్రమూ తమ స్థితిని మార్చుకోవు జఠరాశయ కాండము, రూపమూ, స్థితీ మాత్రమే మార్పు చెందుతవి. అందుకనే భుక్తాయాసంతో వూపిరి ఆడనప్పుడు, బాధగా ఉన్నప్పుడు ఒకప్రక్క నుంచి మరొక ప్రక్కకు తిరిగి పడుకున్నా, ఆనుకుని పడుకున్నా కొంచెం సుఖంగా ఉంటుంది

నిలబడివున్న వ్యక్తితో నిండిన జఠరాశయం నిలబెట్టిన వంక మామిడిపండులా ఉంటుంది. దానికి శరీర రేఖపైన లోపలికి వంగి ఉంటుంది. క్రింది శరీరరేఖ బయటికి వంగి ఉంటుంది. జఠరాశయం యితర భాగమూ పైలోరస్ కలిసేచోట జీడిమామిడి పండుకూ, జీడిగింజకూ మధ్య ఉన్నట్లుగా ఒక గాడి ఉంటుంది.


ఉదరభాగం (Abdomen) లోపలి ప్రక్కన పెరిటోనియం అనే పొర క్రేజరు కోటులోపలి ప్రక్క లైనింగు ఉన్నట్లుగా అంటిఉంటుంది. ఈ పొర చాలా మడతలు మడతలుగా ఏర్పడి ఉదరంలో ఉన్న జఠరకోశం, లివరు, పేంక్రియస్, మూత్రాశయం, మూత్రాశయం వంటి యితర భాగములను పూర్తిగానో కొన్ని ప్రక్కలనో అంటి ఉంటుంది. కొన్ని ప్రదేశాల్లో అతుక్కొని ఉంటుంది. జఠరాశయం ముందువైపునా వెనుకవైపునా అంటిఉంటుంది.

ఆహారంతో పూర్తిగా నిండివున్నప్పుడు ఫండస్ ఎడమ స్తనాగ్రం వరకు పైకి లంతుంది. అప్పుడు దానికీ హృదయానికీ మధ్య డయాఫ్రమము మాత్రమే అడ్డం. హృదయం ఇటుప్రక్కకూ అటుప్రక్కకూ ఎక్కువగా కదలగలదు కాని పైకీ క్రిందికీ ఎక్కువగా కదలడానికి వీలులేదు. అందువల్ల మితిమీరి తింటే ఎంత ప్రమాదం ఉన్నదో వూహించుకోవచ్చును

జఠరాశయం గోడలో నాలుగు పొరలు ఉంటవి పై పొర సీరం అనే ద్రవపదార్థమును




స్పందించే పొర. దానికింద కండరములతో యేర్పడిన పొర దాని తరువాత దానికీ మ్యూకస్‌మెంబ్రేనుకూ మధ్య ఉన్న పొర, అన్నింటికన్నా లోపల మ్యూకస్ మెంబ్రేనూ ఉంటవి జఠరాశయం గోడలో



కడుపులోపల మ్యూకస్ మెంబ్రేను మడతలు

(54 వ పేజీ చూడండి)


చేసిన ట్రిక్కే మళ్ళీ చేస్తూ గారడీ చెయ్యడం తమాషా కాదు
వేసిన వేషమే మళ్ళీ వేస్తూ కామెడీ చెయ్యడం 'మజాకా' కాదు
రెండోది ఒకటో రకంగా అయినా ఒకటోరకంగా చెయ్యడం
ఒకటోది రెండో రకం అయినా 'మూడో రకంగా' చెయ్యడం
ట్రిక్కూ కామిక్కూ కలిపే సినిమాజిక్కుల మనిషికే
హమేషా చెల్లే తమాషా -
కామెడీ, గారడీ, రెండింటికీ సారథి
మూటిలోను మేటియైన శ్రీ టి. కమలారెడ్డి

తర్మ గంభీరంగా ప్రవహిస్తోంది. చెట్లు దూసుకు పోతూ దూరమైపోతున్నాయి. పద్మిక మొలిచిన వేళ, పరిచిన తివాసీని జ్ఞాపకం తెస్తోంది. ఆపరా యిచ్చిన చెట్లుమీదికల్లా అల్లిబిల్లిగా అల్లుకు పోయిన తీగెలు చూస్తూవుంటే మానవజీవితంలో స్త్రీ పురుషులు ఒకర్నొకరు ఆధారం చేసుకుంటూ తర్వే సత్యం గుప్తంగా గోచరిస్తోంది. హోవేపు వదీ, హోవేపు పొలాలూ వున్న రోడ్డుమీంచి కారు నిశ్శబ్దంగా దూసుకుపోతోంది. ఎదురుగా వస్తున్న చల్లటిగాలి రాజా మనఃఫలకంలో గత స్మృతులని తవ్వి మేనుపులకరింపజేస్తోంది.

*　　*　　*

వదిన చెల్లెలు రేణు బంగారు బొమ్మ. ఇప్పుడెంతైవుంటుందో—

ఆమధ్య ఒకటి రెండు సార్లు వెళ్ళినప్పుడు అక్కడ రేణు కనిపించలేదు. అడగాలనిపించింది. ఎవర్నడగాలి, ఎలా అడగాలి అనే ప్రశ్నలు. తట్టుక అడగనేలేదు.

ఓమారు తల్లికి నస్తే చేసినప్పుడు ఒదిన్ని తీసుకురావడానికని వెళ్ళాడు. రిక్షాదిగి తలుపుతట్టాడు తను.

'రాజాబావా. . . . . ?' అంది రేణు

తలూపేడు తను.

'ఎంతపెద్దదానివయ్యేవు రేణూ!. . .'

'నువ్వో. . . . ?'

'పోల్చలేకపోయేను—'

'లోపలికిరండి. అక్కా బావా పార్టీకెళ్ళారు'

తను జంకుతూ లోకలికెళ్ళాడు. సంచీతీసి టేబిలు మీదపెడుతూ 'ఉండండి ఇప్పుడే వస్తా' అని రేణు వంటింటివేపు వెళ్ళింది.

కాఫీచేసి తెచ్చింది రేణు. చిన్నప్పుడు ఒదినతో కలిసి వాళ్ళింటికొచ్చిన రేణు—చిన్న గౌను, పిలక లాంటి జెడా, ఒకటి రెండు పళ్ళు అందంగా వూడిన నోరూ—ఆ ఆకృతి గుర్తుకొచ్చి నవ్వే వచ్చింది. కాఫీ పాల మారింది

'నవ్వుతున్నారేం ?'


'ఏంలేదూ. చిన్నప్పటి నీ తొస్సిపళ్ళ జ్ఞాపక మొచ్చి. "తొస్సిపూడి లాకుకాడ తొస్సిపళ్ళ చిన్నోడూ" అని పాడుతూవుంటార్లే. నువ్వు విన్లేదూ?' అన్నాడు తను నవ్వు ఆపుకోలేక నవ్వుకుంటూ.

రేణు నవ్వు తన నవ్వుకి శ్రుతికలిపింది.

'మునుపు నే వొచ్చినప్పుడిక్కడ కనిపించలేద

[illegible] - అయినదే

[illegible] భాస్కరం





నువ్వు. . . .'

'అమ్మా నాన్నల దగ్గిరుండేదాన్నప్పుడు. . . .'

ఆ వాక్యంతో వచ్చిన బరువు గుర్తించలేదు తను.

'మరి వచ్చేసేవేం?'

ముత్యాలదండ తెంచినట్టు కన్నీళ్ళు బొటబొట కార్చింది రేణు.

'అదేమిటి రేణూ ? . . . . .ఏడుస్తావేం?'

'అమ్మా నాన్నా కలరా తగిలిపోయారు'

పిడుగుపడితే యిలాగే వుంటుంది గాబోలు.

'.... .అప్పట్నుంచీ అక్కడగ్గిరే వుంటున్నాను—

ఆ ఒక్కమాటలో జీవిత చరిత్రఅంతా చెప్పింది రేణు. అధికంగా మాట్లాడ్డం ఆమెకీ తెలియదు. రెండుమాట్లు చెప్పించుకోడం తనకీ అలవాటులేదు.

ఆమర్నాడే వదిన్ని తీసుకు వచ్చేశాడు తను.

రేణు చిన్నప్పట్నా తనతో మాట్లాడ్డం మానేసింది. ఎప్పుడైనా మామయ్యగారి రమవస్తే, రమా, రేణూ, వదినా, తనూ పేకాట వేసేవాళ్ళు. వదిన దూరపు బంధువే. అడపా తడపా అవసరానికి అడ్డుపడి ఆపద గడుపుతుంది ఆత్మీయురాలైంది గూడానూ. అమ్మకి ఒదిన్నిచూస్తే పంచప్రాణాలూనూ. 'తల్లీ నా కాడ పిల్లల్లేని కొరత తీర్చేవు' అందొకసారి. పథ్యం వడ్డించి తినిపించే ఒదినతో.

'అదేమిటత్తా. ఎవరివాళ్ళకి వాళ్ళు చేసుకోరూ. బంధువులం అమాత్రం సాయం చెయ్యడం కూడా నో గొప్పేనా? భాగ్యాలా, బంగారమా, చేతి చాకిరీ యేగా!' అంది వదిన.

ఇంకోరోజు—

వదినా అమ్మా కష్టసుఖాలు చెప్పుకుంటున్నారు సావిట్లో.

'నాకీ రేణు గురించే పెద్ద బెంగ అత్తా. ఆఖరి పిల్లగదా అని అమ్మా నాన్నా గారాంచేశారు. పోనీకదా అని ప్రైవేటు మేష్టర్ని పెట్టేరు వాళ్ళ బావగారు. చదవదు. పనిపాటలైనా నేర్చుకుంటుందా అంటే అందులోనూ వెనకే. అదేమే అంటే కళ్ళల్లో నీళ్ళు పెట్టుకుంటుంది. దీనికి పెళ్ళెలా అవుతుందో అని ఇదవుతున్నానత్తా. అమ్మా, నాన్నా దీనిభారం నామీద మోపి తప్పుకున్నారు—' అంది వదిన, వేదనంతా కంఠంలోకి తెచ్చుకుంటూ.

(44-వ పేజీ చూడండి)





వనితా వాణి

చదువుకున్న అమ్మాయి

మందరపు లలితగారు వ్రాసిన కొన్ని కొన్ని విషయాలు హృదయానికి హత్తుకునేవిగా చాలా సహజముగా ఉన్నాయి. నిజానికి ఈ నవయుగంలో కూడా చదువుకున్న ఆడవాళ్లంటే "చదువుకు(ంటు)న్న అబ్బాయిలకు" కూడా ఏహ్యభావముండటము చాలా విచారకరము.

కళా రాజ్యలక్ష్మి (హైదరాబాదు)

* * *

వ్యాసము బాగాఉన్నది. కానీ, ఒకలోపం చేశారు. స్త్రీ జీతం,బత్తెం లేని దర్జీ అనీ, చదువుకున్న 'దాసి' అనీ వ్రాశారు ఇది స్త్రీజాతికే అవమానకరం. రాత్రి పదకొండు, పన్నెండు గంటలప్పుడు తలుపుదగ్గర హాజరైనంతమాత్రాన 'దాసి' ఎలా అవుతుంది.

వి కన్యాకుమారి (పెరంబూరు)

* * *

ఆడపిల్ల పరీక్ష పాసైతే దానికి కారణం మేష్టారుగారు ఆడపిల్ల కదా అని జాలి దలిచారు అంటారు. ఉద్యోగం దొరికిందా అంటే, యింటర్వ్యూ ఆడవాళ్ల కోసమేరా అంటారు. ఇక ఆఫీసుకి పొరపాటున లేటు వెళితే, వాళ్లకేమిరా నాయనా ఎంతచేసినా ఆడవాళ్లురా అంటారు. చదువుకున్న అమ్మాయి దాంపత్య జీవితం కూడా ముళ్లబాట మీద ప్రయాణమే. కాగితాలమీద వ్రాసి, ఉపన్యాసాలు యిచ్చినంత సులభంకాదు. అలా ఊహించినంత సుఖమయమైంది కాదు చదువుకున్న అమ్మాయికి ఉండే కష్టం, నిష్ఠూరాలను మందరపు లలితగారు చాలా చక్కగా విశదపరిచారు. ఏది ఏమైనా, మెటర్నిటీ లీవురా నాయనా అని విమర్శించేది ఆడదాన్నే కదా ! అందుకే వారంటే అలుసు. లలితగారికి నా అభివందనములు.

ఏ. వి. ఎస్. (విశాఖ—4)

కోతలు

"కోటి విద్యలు కూటి కొరకే" అన్నట్లు కోతలు కోసి తమ పొట్టను పోషించుకోనేవారూ లేకపోలేదు

ఆళ్లచెర్వు అన్నపూర్ణా రంగయ్య (గుంతకల్)

* * *

పోతులూరి రాజ్యలక్ష్మిగారు 'కోతలు' అనే వ్యాసం ఏ ఉద్దేశ్యంతో వ్రాశారో, అది వనితలకు ఏవిధంగా ఉపయోగపడుతుందో అర్థంకాలేదు. 'ఇక మంచి వనితాభ్యుదయమునకు తోడ్పడు వానినే ప్రచురింప ప్రార్థన.

పరిమళ, పంకజ, సుమిత్ర (నెల్లూరు)

హాస్టల్ జీవితం

విశాఖగారు వ్రాసిన "మా హాస్టల్‌లో ఒకరోజు" అన్న వ్యాసం చాలా బాగుంది. వారు ల్రైటిన్ విషయాలు వ్రాస్తే బాగుండవని వ్రాయలేదు గాని, అక్కడా క్యూ చాలా చూడ ముచ్చటగా ఉంటుంది. ఇంకా వ్రాస్తే మాకే అవమానంగా ఉంటుంది. మీ పత్రిక మూలంగా నైనా వార్డెన్ల హృదయాలు మారుతాయని ఆశిస్తున్నాను. రచయిత్రికి నా ధన్యవాదాలు.

ఎస్. ఇందిర (గుంటూరు)

సంస్కారం-సహృదయం

కొండముది లలితాదత్తుగారు అన్నట్లు ఈనాడు వ్యక్తుల్నిబట్టి తప్ప వారు నివసించే ప్రదేశాల్ని బట్టి ఈ సభ్యతా సంస్కారాలు కొలువలేము. అయితే నా అనుభవంలో మా బంధువుల్లోనే ఒక ఆమెను చూచాను. ఆమె చాలా పేద కుటుంబములో నుండి వచ్చి మధ్య తరగతి కుటుంబంలోని వ్యక్తిని పెళ్లి చేసుకొన్నది. కాని ఆమె గొప్ప ధనికురాలుగా ఉన్నట్లు, గొప్పగా చదివినట్లు, మా బంధువు లందరికీ సంస్కారము లేనట్లు ప్రతిరోజు విమర్శిస్తూ ఉంటుంది.

అయితే ఎక్కువ చదువులు చదివినవ్వటికీ మితంగా మాట్లాడేవా రున్నారు. విద్యలేనివారు డబ్బు లేనివారు కూడా కొందరు సంస్కారము కలవారు ఉన్నారు.

శ్రీమతి వసుంధరాదేవి (కర్నూలు)

* * *

లలితాదత్తుగారి వ్యాసం చాలా బాగుంది. ఇప్పటి పరిస్థితుల ననుసరించి వ్రాశారు. ఈ వ్యాసం చదువుతూంటే నాకు మా బంధువులలో ఒకాయన జ్ఞాపకానికి వచ్చాడు. ఆయన ఇంజనీరు, ఎక్కువగా పట్టణాలలోనే ఉంటారు కుటుంబంతో ఎప్పుడైనా మా యింటికి వస్తే (పల్లెటూరు) ఏదో అజ్ఞానులతో మాట్లాడుతున్నట్లు ఫీలవుతారు. తామే నాగరికుల మని అహంభావం ఎక్కువ. ఎవరైనా మాట్లాడితే బదులు చెప్పడు అందుకనే ఆయన్ని చూస్తే అందరికీ అసహ్యం. (పైకి ప్రకటించరులెండి!)

భమిడి హేమలతాదేవి (పాలంగి)

సంస్కారమనే చంద్రుడు నుండి జాలువారే వెన్నెల రేఖలు, మన సహృదయతని చాటుతాయి మరి! రూపురేఖలు, వేషభాషలు మన సహృదయతని, సంస్కారాన్ని చాటలేవు.

నా స్నేహితురాలు ఒక అమ్మాయి ఉంది. చిన్నప్పట్నుంచి పట్నంలో పెరిగింది. ఆమెలో ఉండవలసిన నవనాగరిక లక్షణాలన్నీ ఉన్నాయి. నడక, చూపు, అలంకరణ అన్నీ ఆమెకి గర్వం ఎక్కువ అని చెబుతున్నట్టుగా ఉంటాయి. కాని ఆమె ముఖంలో సహృదయత నాట్యం చేయకపోయినా ఆమె నిజానికి చాలా మంచిది. ఎవరైనా తనని పలుకరిస్తే, ఆప్యాయతగా, సరదాగా మాట్లాడుతుంది. కుసంస్కారికాదు అందుకే అంటున్నాను. వేషభాషలు మన సంస్కారాన్ని, సహృదయతని చాటలేవు అని !

టి. సుకన్య (హైదరాబాద్)

* * *

లలితాదత్తుగారి వ్యాసం చాల బాగుంది. ఆమె చెప్పినట్టుగా పట్టణంలో ఉన్నంతమాత్రమున సంస్కారము—సహృదయం అలవడవు. పెళ్లికని వచ్చినవారు అంత అసభ్యంగా ప్రవర్తించారు అంటే, పట్టణంలో ఉన్నవాళ్లకి కూడా ఏమాత్రం సంస్కారం ఉందో తెలుస్తూనే ఉంది. బాగా చదువుకుని విదేశాలకి వెళ్లి, డిగ్రీలు సంపాదించిన వారు ఎప్పుడూ అమర్యాదగా ప్రవర్తించరు ఎటొచ్చీ ఆమాత్రము చదువుకున్నవారే తెలిసీ తెలియని జ్ఞానంతో అజ్ఞానంలో పడిపోతూ ఉంటారు. మాకు తెలిసినవాళ్లు ఒకరున్నారు. ఆమె మెట్రిక్ వరకు చదువుకుం దనుకుంటాను. అయితే ఆమె తనకంటే తెలివైంది, చదువుకున్నది, ఫేషనబుల్ లేడీ లేదనుకుంటూ, అందరిని హేళన చేస్తూ ఉంటుంది. కాని అలాంటివాళ్లు తమని వెనక ఎంతమంది ఎన్ని విధాలుగా అనుకుంటారో ఆలోచించరు. అటువంటివారు సంస్కారము, సభ్యత కలవారిని చూసి అయినా నేర్చుకుందికి ప్రయత్నించరేమో ? అనిపిస్తుంది. ప్రయత్నించినా అలవడదేమో !

కుమారి దోసపాటి (బరంపురం)

* * *

కొండముది లలితాదత్తుగారు వ్రాసిన సంస్కారం—సహృదయం చాలా బాగుంది. పట్టణవాసుల ప్రవర్తనకు ఒక అద్దంలాంటి వ్యాసం ఇది. పల్లెటూరి ఆడపిల్లలు బస్తీ వెడితే లేనిపోని స్టైయిల్ చూపుతారు. రచయిత్రికి ధన్యవాదములు.

కోటి నాంచారమ్మ పాండురంగారావు (కైకలూరు)

* * * *

డిగ్రీలు సంపాదించినంతమాత్రాన సంస్కారం అలవడదనే విషయాన్ని రచయిత్రి చక్కగా నిరూపించారు పుట్టి పెరిగిన వాతావరణాన్ని అనుసరించి సంస్కారం అబ్బుతుంది అంతేకాని దానిని నేర్చుకోడానికి కాలేజీలు అంటూ ఏమీ లేవు. చక్కని వ్యాసం వ్రాసిన కొండముది లలితాదత్తు గారికి ధన్యవాదాలు.

ఎ సుందరరావు (అసన్‌సోల్)

లలితాదత్తుగారి సహృదయం వ్యాసం చదివాను. బాగా డబ్బువున్నవాళ్లు చాలామంది వాళ్ల ధనమే వాళ్లేకి సంస్కారమని అనుకుంటారు సహృదయం పుట్టుకతో రావలసినదే అది కూడ ఒక అదృష్టమే ఈ విషయాన్ని ఉదహరిస్తూ బాగా వ్రాశారు.

బి గిరిజ, (రాజమండ్రి)

* * *

శ్రీమతి లలితాదత్తుగారి వ్యాసం ఎంతో సమంజసంగా ఉంది. నిత్యమూ కనబడుతున్న కృత్రిమ సంస్కారులను గూర్చి చక్కగా హృదయంగమంగా వ్రాశారు వారికి నా ధన్యవాదములు

బి సుజాత (బాపట్ల)

* * *

కొండముది లలితాదత్తుగారు వ్రాసిన వ్యాసం చదివాను నాకు బాగా నచ్చింది స్త్రీల విషయం లోనే కాక పురుషుల విషయంలో కూడ అంతే. పల్లెటూరిలో పుట్టి పెరిగి కొంతకాలం పట్టణంలో కాలేజి చదువులు చదివినంతమాత్రాన తామేదో పెద్ద నాగరికత తెలిసినవారివలె ఫేషన్లు నేర్చి స్వగ్రామంలో నలుగురుచేత వాళ్లు మాటలు అనిపించుకుంటున్నవారిని నేనుకూడ చూశాను ఈ వ్యాసం కొందరి విషయంలోపూర్తిగా అక్షరాల నిజం

పి ఎస్ వతి (విస్సన్నపేట)

* * *

లలితా దత్తుగారు వ్రాసిన వ్యాసం చదివిన తరువాత నాకు తెలిసినావిడ గురించి వ్రాస్తున్నాను ఆవిడది చాల చిన్న పల్లెటూరు ఎక్కువగా చదువలేదు ఆమెకీమధ్య పెండ్లి అయినది అత్తవారింట్లో అంతా చదివినవారే. ఆమె భర్తకి ఉద్యోగం. అత్తవారింటికి వెళ్లివచ్చిన తరువాత మేము చూడటానికి వెళ్లినాము మాతో సరిగ్గా మాట్లాడలేదు, సరిగదా కూర్చోండి అని కూడా అనలేదు అంతక్రితం మేము చాలా స్నేహంగా ఉండేవాళ్లం. పల్లెటూరులో పుట్టి పెరిగినా బస్తీలో చదివి బడాయి చూపించేవారిని గురించి బాగా వ్రాశారు లలితా దత్తుగారు

జొస్తి గౌరి (దుప్పగూడెం)

* * *

నా గ ర కు లు

శ్రీమతి రాధారాఘవ్‌గారు వ్రాసిన వ్యాసం చూచాను వివిధ వ్యక్తుల నుద్దేశించి వ్రాసిన ఆ వ్యాసం చాలా బాగున్నది అనాగరికుల కిది బోధనా విషయమని నా అభిప్రాయము.

ఉరిటి వెంకటరమణ (విజయనగరం)

* * * *

నాగరకత అంటే పై పై మెరుగులు ఆడంబరం కాదు ఆత్మశుద్ధి, ఆత్మగౌరవం నిజమైన సభ్యత నలుగురిలో తిరిగేటప్పుడుచూపే మర్యాద నిజమైన నాగరికతకు లక్షణాలు

మాకు తెలిసిన ఒక పెద్దమనిషి ఉన్నారు. ఆయన బాగా చదువుకున్నవారు, తెలిసినవారు, ఎన్నోప్రదేశాలు తిరిగినవారు మంచి ఉదారులు కాని నాలుగురోజులకు కూడా స్నానము చేయరు పదిరోజులకు కూడా బట్టలు మార్చరు ఆయన భోజనము చేసేటప్పుడు మనము అక్కడివుండి చూడలేము పైగా ఆయన అంటారు ఎందుకే ఇప్పుడి కాలంలో నాగరకత బలిసిపోయింది మీరు డాబుగా బట్టలు వేసుకొని తిరగటం తప్పితే నాలాగా మీరు తినగలరా? పొట్టపొడిచినా అక్షరం వుండదు బి ఎ చదివిన అమ్మాయిగాని, అబ్బాయిగాని ఇంగ్లీషులో సరిగా జవాబు చెప్పలేరు. ఇదేనా ఇప్పటి నాగరకత అంటారుకాని ఆయన తను శుభ్రముగా లేను అని అనుకోరు


చదువు సంస్కారంఉండి, సభ్యతవుండి ఎదుటివారికి బాధ కలిగించకుండా ఉన్నప్పుడే నిజమైన నాగరకత అనిపించుకుంటుంది

ఇంకొకరకం స్త్రీలు వున్నారు వారు ఏమి చదువుకొనకపోయినా, ప్రతిమాటలోను వచ్చిరాని ఇంగ్లీషుమాటలు దొర్లించి తామేదో పెద్ద నాగరికులం అని ఎదుటివారిని చాలా అవజ్ఞ పెడతారు

తంగిరాల రాజ్యలక్ష్మి (బాపట్ల) ★

ఎప్పుడూ ఇంతే—105

శంకర్





(గతసంచికతరువాయి)

రవికి అంతవరకూవున్న ఉత్సాహమంతా నశించింది అయినా అతను ధైర్యాన్ని కోలుపోలేదు "సుజాతా! అధైర్యపడకు నీ కిష్టమైతే మనిద్దరం ఏ బొంబాయైనా వెళ్ళిపోదాం మనకి డబ్బుకు లోటులేదు. స్నేహితులకు కొదవలేదు అక్కడ రిజిష్టర్డు మారేజి చేసుకుందాం"

"వద్దు రవీ! అటువంటి పని చెయ్యడానికి నా మనసొప్పదు"

రవి కాస్సేపు ఆలోచించి, "పోనీ నేను కూడా వచ్చి మీ నాన్నగారిని అడిగిచూడనా?"

సుజాత ప్రయత్నించి చూడమంది అవాళ రాత్రి రవి రూములో మిత్రబృందమ్ ఈ వార్త విని చాలా విచారించారు పరిస్థితి చాలా క్లిష్టమైనదనే అభిప్రాయం వెలిబుచ్చారు

"అందుకే ప్రేమబాట బహుదుర్గమమైనదన్నారు!" అని గిరి అన్నాడు

"బాట ఏమిట్రా? నీ మొహం బాటాలేదు గీటా లేదు. బాటా షూ కంపెనీలాగా!— 'గాలిలో తేలిపోవడమే ప్రేమ లక్షణం' అంటే "ఏరోప్లేనెక్కి ఢిల్లీయో, బొంబాయో, చెక్కేయడం మంచిది" అన్నాడు సూర్యం.

రవి "లాభంలేదురా ఆ 'ప్రపోజలికి' ఒప్పుకోలేదు" అన్నాడు

"ఇదుగో అబ్బాయ్! ఆడవాళ్ళతో అన్నీ చెప్పి చేస్తే ఇలాటి చిక్కులే వస్తాయి. "స్త్రీబుద్ధిః ప్రళయాంతకః" అని వూరికే అనలేదు టాక్సీ మాట్లాడదాం షికారెళ్దాం రమ్మని ఆవిడిని ఎక్కించు. కబుర్లుచెప్తూ అనకాపల్లిరోడ్డు పట్టించేద్దాం మీ యింటికి సరాసరి తీసికెళ్ళు మీ నాన్నదగ్గర కెళ్ళి, "ఇదిగోనాన్నా మీ కోడలు" అని చూపించు ఆవిడా ఏమి అనలేదు" అన్నాడు రహమాన్

"ఎందుకనలేదూ? 'అబ్బాయి ఈ పప్పులేమీ వుడకవ్ మా యింటికి తీసికెళ్ళి నన్ను దిగబెట్టు!' అందంటే అప్పుడు మనవాడి గూబ గుయ్యిమంటుంది. అసలు విషయం అది కాదురా బాబు అదేమిటో నేను చెప్తానుండు ఒరేయ్, రవీ! జోగుల్ని పిలవరా!" అని సత్యం పురమాయించాడు రవి జోగుల్ని పిలిచాడు

జోగులు రాగానే సత్యం "జోగులా నువ్వు మాకో సాయం చెయ్యాలి" అన్నాడు.

"చిత్తంబాబూ సెలవివ్వండి"

"నేనూ అదే అందామనుకుంటున్నాను మా బుర్రలు వేడెక్కిపోయాయి 'బాదంగీరు' పట్రా" అని గిరి పురమాయించాడు జోగులు వెళ్ళబోతుంటే సత్యం ఆగమన్నాడు

"జోగులా, 'బాదంగీరు' తరవాత తెద్దువుగాని, ముందు రవిగాడి విషయంలో నీ సలహా ఏమిటో చెప్పు" అన్నాడు సత్యం తక్కిన వాళ్ళకూడా జోగుల్ని సలహా అడగడం మంచిదేనన్నారు

"బాబూ! పాపారాయుడుగారు మహాపొగరుబోతు ఆయన్ని అదుపులో పెట్టాలి. లేకపోతే లాభంలేదు నాకు నాలుగు రోజులు గడువిస్తే అసలు సంగతేటో, దానికి తగిన మందేటో కనుక్కుంటా" అన్నాడు జోగులు.

"రైట్ ఇవాళ్టినుంచీ అయిదో నాటికల్లా నీ సలహా మాకు అందాలి సరే, వెళ్ళిబాదంగీరు పట్రా" అన్నాడు సత్యం జోగులు వెళ్ళాడు

రవి, "వీడి ఇంత తెలివితక్కువ బుర్ర అనుకోలేదురా చివరకు జోగులా మనకి సలహా ఇచ్చేది? వాడికి అసలు మతేరేదు నిన్నపొద్దున్న నన్ను మీసం గీసుకోవద్దని గోలపెట్టాడు అలాంటివాడి సలహా

(42-వ పేజీ చూడండి)

పవని నిర్మలప్రభావతి

సరసాలూ - విరసాలూ

దంపతులంటే, పెనవేసుకున్న లతా, వృక్షమూ, బండికి కట్టిన ఎద్దులూ, ఇంకా ఇంకా కమ్మటి ఉపమానాలు ఎన్నైనా ఇవ్వొచ్చు అల్లాగే ఆ జన్మాంతం పరస్పరం అనురాగంతో వుండాలి కూడా అది నే కాదనను కానీ ఆ అనురాగానికయినా, సరసాలకయినా ఓ వయసూ, సమయమూ, సందర్భమూ అంటూ వుండాలి! నలుగురి ఎదుటా తమ అనురాగబంధాన్ని ప్రదర్శించటంచేత, ఓవిధంగా హాస్యాస్పదులు కావటమేకానీ, మరోలాభం వుండదు మా లలిత దంపతులు చూడండి! కొత్తగా పెళ్ళయినవాళ్ళూ, చిన్నవాళ్ళూ, వాళ్ళ ప్రేమ విలువ కట్టలేనిదిగా వుండొచ్చు కానీ, సందర్భం, సమయం అంటూ లేకుండా, వాస్తవిక ప్రపంచాన్ని విస్మరించటంతో అందరి విమర్శలకూ గురికావాల్సి వచ్చింది!

మరికొందరున్నారు చిన్నవాళ్ళైవరేనా పోనీ కాస్సేపు నలుగురి ఎదుటా సరసాలాడుకుంటుంటే, కాస్సేపు చూచి భరించవచ్చు కానీ వయసుమళ్ళి, ముసలి వాళ్ళవుతూ కూడా అలావుండేవారిని చూస్తే చిరాకేస్తుంది అదీ స్వంతఇంట్లో, కొడుకులూ, కూతుళ్ళ వగైరాలకే తలనొప్పి అనిపిస్తుంది అలాటిది పదిమందిలో తాము నూతన దంపతులంతటి చమత్కారంగా ప్రవర్తిస్తుంటే అది ఎలాగోవుంటుంది దేనికయినా ఓ వయసు అనేది వుందికదా! పసిపిల్లలు పెద్ద మాటలు మాట్లాడుతూ, ముసలివాళ్ళలా ప్రవర్తిస్తుంటే ఎంత అసహ్యం వేస్తుందో, పెద్ద వాళ్ళుగావుండే దంపతులు, చిన్నపిల్లల్లా ప్రవర్తిస్తున్నా, అల్లాగే వుంటుంది నామటుకు నాకు!

ఇంకోజాతివాళ్ళున్నారు వాళ్ళ అసలు జీవితంలో ఎలావున్నా, నలుగురూ తమది "ఆదర్శ దాంపత్యం" అనుకోవాలనే పిచ్చిఊహతో, ఓ దృశ్య కావ్యం తయారు చేస్తారు దానితో అందరూ తమ అనురాగాన్నీ, ఆదర్శ దాంపత్యాన్నీ గురించి మెచ్చుకుంటారనే అపోహపడ్తారేకానీ, అది "నటన"లా వుంటుందనే సంగతి బొత్తిగా మర్చిపోతారు

ఆమధ్య ఓసారి ఏదో విందు సందర్భంలో వచ్చిన ఓ దంపతులను చూస్తుంటే పరమఅసహ్యమనిపించింది వయసులో చిన్నవాళ్ళా అంటే కారు ఆయన గారికేమో సుమారు ఏభై ఆరు ఏభై ఏడు సంవత్సరాలుండొచ్చు ఆవిడా ఏభై ఏళ్ళ మనిషే! ఆయన ఓరచూపుచూస్తూ, ఆవిడతో ఛలోక్తులు విసరుతాడు! ఆవిడ "చిలిపినవ్వుతో" సమాధానమిస్తుంది. అది వాళ్ళ దృఢతర అనురాగబంధాన్ని విపులం చెయ్యకున్నా, హాస్యాన్ని, కొంతవాచాలత్వం కలవాళ్ళకు కాలక్షేపాన్ని ఇచ్చింది!

ఏవయసేనా కానీండి భార్యాభర్తలు అనగానే సినిమాల్లోలా అనురాగాన్ని ప్రదర్శించ అనుకోటం కేవలం పిచ్చితనమేకాకుండా, అసహ్యం కూడాను! తెరమీద పాత్రధారుల (గమనించ ప్రార్థన) నటనను చూచి, ఆ ఆదర్శదాంపత్యానికి మనం ముచ్చట పడొచ్చు! కానీ వాస్తవిక ప్రపంచంలో, విచక్షణా జ్ఞానం లేకుండా ప్రవర్తించేవారిని చూస్తుంటే చిరాకేస్తుంది

మన పెద్దలతరాలనుంచి గమనించిచూస్తే, కొంతకాలం, ఎవరేనావుంటే, లేక పగటిపూట భార్యాభర్తలు, ఎదుటపడటంకానీ, మాట్లాడుకోటం గానీ నిషిద్ధంగా వుండేదిట మరీ అంత ఘోరం కాకున్నా, మెల్లిగా మార్పు వచ్చింది పెద్దల్లో, చిన్నల్లో కూడ! కానయితే ఆమార్పు చౌకబారు సినిమా ప్రేమలబాణీల్లోకి దిగిపోవటమే శోచనీయం!

సుమారు నాలుగునెలల క్రితం అనుకుంటా, మా ముందు వరసలో కూర్చున్న దంపతులు సినిమా చూడటానికే వచ్చారో, లేక వాళ్ళిద్దరిదే ఓ సినిమాలా తయారు చెయ్యటానికే వచ్చారో నాకైతే అర్థం కాలేదు చుట్టూరావున్న జనం, లెక్కలేనట్టుగా, ఆవిడ, ఆయన భుజంమీద వాలిపోయింది! అయినా తనకంతకంటే ప్రపంచంతో సంబంధం లేనట్టుగా ఆవిడని దగ్గర తీసుకూర్చున్నాడు! చుట్టూ మగ, ఆడ ఎంతోమంది జనం! సీరియస్‌గా సాగుతున్న ఆ సినిమాలో "రొమాంటిక్ సీన్సు" లేవన్న కొరత వాళ్ళ తీర్చేశారు!

ఇందాకా సరసాలలో ఘోరాలు చెప్పానుకదూ? ఇక విరసాలను గురించి కాస్త చెబుతాను ఓరకం దంపతులున్నారు! వీళ్ళ "విరసాల"తో ప్రాణాలు ఎగిరిపోతుంటాయి! ఇంకా పైచెప్పిన "సరసా"లయినా భరించవచ్చుగానీ ఈ విరసాలు ప్రాణాంతకంగా వుంటాయి

చిన్నబాబాయి దంపతులు, ఏదేనా శుభకార్యం వగైరాలకు హాజరవుతారంటే ముందునుంచే హడలుగా వుంటుంది శుభకార్యం మాట ఎలావున్నా, బాబాయి పిన్ని భీమ, దుర్యోధన పాత్రలు ధరించి అదో "సీను"గా తయారుచేసి వూరుకుంటారు. ఓ పదిమంది బలగం తయారై వాళ్ళిద్దర్నీ సమాధానపరచటానికి ప్రాణాలుపణంగా ఒడ్డాలి! చిన్న విషయంమీద రేగుతుంది ఇద్దరిమధ్య కలహం! అది వాళ్ళిద్దరిలో వుంటే చిక్కులేదు! కానీ సూదంటు రాయిలా నలుగుర్నీ ఆకర్షించేలా చేసుకుంటారు! అదో గొప్పని కూడా అభిప్రాయ పడ్తుంటారు!

"ఈనాటి యువకుల్లా పెళ్ళాంచేతిలో కీలుబొమ్మను కాను నేను!" అంటాడు బాబాయి!

"మగాడి చెప్పుకింద పురుగులా పడుండే చచ్చు పీనుగనుకాను నేను!" అంటుంది పిన్ని!

కీలుబొమ్మలో, ఉట్టిబొమ్మలో తమ స్వంత ఇంట్లోనో, లేక ఏకాంతంలోనో తేల్చుకోవచ్చుగదా? అహా! అలాకాదు చిలికి చిలికి గాలివాన చేసేస్తారు! దాంతో చూచేవాళ్ళకు, అనుకోకుండా ఏ హత్యానేరంలోనో ఇరుక్కున్నంత బాధ కలుగుతుంది. ఇద్దరూ తమ "ఆదర్శం"కోసం (ఇదోరకంలెండి!) నలుగురిలో ఎంత చులకనైపోయారో మాత్రం గుర్తించుకోరు!

కోపతాపాలూ, పట్టుదలలూ ఉండొచ్చు! ఒక్కోసారి అనుకోకుండా అలా కోపం రావటం కూడా మానవ సహజమైన విషయమే! కానీ దానికీ ఓహద్దు అంటూ లేదా? సరసానికిలానే భార్యాభర్తల విరసానికి కూడా ఓ సందర్భం అంటూ లేదా? నిజంగా కోపాలే వచ్చాయనుకుందాం! ఉన్నపళాన మాటకు మాట పదిమందిలో అనుకుంటే అభిమానం పోయేదెవరికి? చూచేవాళ్ళకు వేడుకేగానీ సానుభూతి చూపిస్తారా?

మా స్నేహితురాలి అన్నయ్య ఒదోరకం మనిషి! ఇంట్లో మామూలుగావున్నా, నలుగురు మనుష్యుల్ని చూచాడంటే, ఆవిడని "కుంక, వెధవ"ల్లాటి విశేషణాలులేంది సంభోదించడు! దానివల్ల ఆవిడను కించపరుస్తున్నాడనే సంతోషమేకాని, తన పరువు, సంస్కారమూ, పూర్తిగా కడిగేసుకుంటున్నాడనే సంగతి తెలుసుకోడు!

కొందరు ఆడవాళ్ళు కూడా అంతే! ఊరికే భర్తని నలుగుర్లో విసుక్కోటం అదో గొప్పతనంగా భావిస్తారు. కానీ దానివల్ల తమని తాము అగౌరవపర్చుకుంటున్నామని కాస్తయినా తెలుసుకోరు! ఎవరింట్లో వాళ్ళు ఎలాఅయినా వుండొచ్చు కానీ నలుగురున్నప్పుడేనా కాస్త అభిమానమనేది వుండాలి కదా?

అంతకూ చెప్పొచ్చేదేమిటంటే, దంపతులన్నతర్వాత అనురాగమూ వుంటుంది ఒక్కోసారి కోపాలూ, విసుగులూ కూడా వుంటాయి! కానీ ఆ రెంటినీ ఏదో ఓ అపోహతో గొప్పకోసమే కానీండి లేక సహజంగానైనాసరే! పదిమందిలో వున్నపళాన ప్రదర్శించటం ఉచితమైనపనికాదు సరసాలెంత అసహ్యకరంగా వుంటాయో (నలుగురిలో) విరసాలంత మొరటుగా, కుసంస్కారానికి చిహ్నంగా వుంటాయి! అదేమంటే భార్యాభర్తలు ఆలాజాలంగా ఉండటం తప్పా? అంటారు కొందరు అది నేను కాదనను! కానీ ఆలాజాలం నలుగురినీ ఆకర్షింపజేసేంతటి జుగుప్సాకరంగా వుండకూడదనే అంటాను మనకుండే ప్రేమయినా, ద్వేషమయినా వెళ్ళబోసుకోటానికి సమయమూ, ప్రదేశమూ అంటూ దొరక్కపోవు! అందాకా కాస్త ఓపిక పట్టుకోవాలి! మరికొందరు అగ్నిసాక్షిగా (పోనీ మరేసాక్షిగానయినా కానీండి) వివాహం చేసుకున్న భార్యా భర్తలయితే అలావుంటంలో తప్పేమిటి? అంటారు! భార్యభర్తలయినా, పబ్లిక్ సినిమాహాల్సు, పదిమంది వుండే ప్రదేశాలూ తప్ప తమ ప్రేమనుగానీ, ద్వేషాన్నిగానీ వ్యక్తం చేసుకోటానికి పనికిరావనే అర్థంలేనిఆలోచన మాత్రం వెర్రితనమే!

ఏదేలావున్నా, ఇది వాస్తవిక జీవితం! రంగస్థలమూ కాదు! తెరా కాదు! మరి నటనలోపనేముంగీ! పోనీ ప్రదర్శించాలనే కుతూహలం దేనికి చెప్పండి? ఎటొచ్చీ పదిమందిలో మన ప్రవర్తనతో (అదీ మితిమీరిన) ఇటు ఆదర్శదంపతులనో లేక ప్రపంచ నియంతలనో పేరు సంపాదించుకోవాలనే అపోహపడటం ఏమంత సబబయిన పనికాదనిమాత్రం చెబుతున్నాను! అంతే!



జరిగిన కథ

పోలయ్య అంటే ఆ ఊళ్ళో చాలా మందికి అభిమానం, గౌరవం. కొంతమందికి అతనిపై అయిష్టం కలగడానికి కూడా కారణం లేక పోలేదు. నరసింహప్ప చలమయ్య ఒకరినొకరు సాధించుకోవాలని ఎత్తులు వేస్తూ ఉంటారు. నరసింహప్ప పోలయ్యను తన పక్షంలో చేర్పించటానికి ప్రయత్నిస్తాడు. ఇందిర చెల్లెలు లలిత రాజారావును ప్రేమిస్తుంది. రాజారావును మంచిచేసుకునేందుకు చలమయ్య అలివేణిని నియోగిస్తాడు. ఎన్నికలలో పోటీ చెయ్యమని పోలయ్యను రాజారావు ప్రోత్సహిస్తాడు. చలమయ్య ఏర్పాటు చేయించిన మిల్లు కార్మికుల సభ పోలయ్య ప్రసంగంతో అభాసు అవుతుంది. అలివేణి రాజారావును ప్రేమిస్తుంది. మిల్లు కార్మికులలో రెండు వర్గాలు ఏర్పడుతాయి. ఇందిర, లలితలనుగూర్చి చలమయ్య చేస్తున్న ప్రచారాన్ని మునసబు నరసింహప్పకు తెల్పుతాడు. మెట్రిక్ పరీక్షకు హాజరయ్యేందుకు ఇందిర, పోలయ్య విజయవాడ వెడతారు. అక్కడ పోలయ్యకు శారదతో పరిచయం అవుతుంది. ఒకరినొకరు ప్రేమించుకుంటారు. విజయవాడనుంచి తిరిగివచ్చింతరువాత రాజారావు ప్రోద్బలంతో పోలయ్య ఎన్నికలకు అభ్యర్థిగా నిలుస్తాడు. చలమయ్య మిల్లు కార్మికులలో ఒకవర్గంచేత సమ్మె చేయిస్తాడు. పోలయ్య నిరశనవ్రతంచేసి సమ్మె చేసిన కార్మికులకు మళ్ళీపనులు ఇప్పిస్తాడు. పోలింగు ప్రారంభమైనరోజు సాయంత్రం పోలయ్య రాజారావు ఇంటికి వస్తూ ఉండగా ఎవరో దొంగ చాటుగా అతని తలపగలగొడతారు. గాయపడిన పోలయ్యను నరసింహప్ప సహాయంతో రాజారావు హైదరాబాదు తీసుకువెళ్ళి ఆస్పత్రిలో చేరుస్తాడు.

సూర్యకిరణాలు ఆసుపత్రి గోపురాలమీదపడుతున్నాయి వింతశోభనుకూరుస్తూ. రాత్రిపని చేసే 'సిస్టర్లు', డాయీలు పగలు డ్యూటీకి వచ్చిన వారికి బాధ్యతలు అప్పగింతలు పెడుతున్నారు కిరాయి గదిలో పోలయ్య బెడ్డుదగ్గరఉన్న డాక్టరూ సిస్టరూ డ్యూటీ బదలాయింపు ధ్యాసలేకుండా కనిపెట్టుకుని ఉన్నారు. రాజారావు, నరసింహప్ప అక్కడే ఆదుర్దాగా చూస్తూ కూర్చున్నారు అందరి దృష్టులూ పోలయ్యమీదనే ఉన్నాయి డాక్టరు, సిస్టరూ మధ్యమధ్య తమ చేతి గడియారాలు చూసుకుంటున్నారు. పది నిమిషాలు గడిచాయి. పోలయ్య కళ్ళు తెరిచాడు. చుట్టూ కలియచూశాడు. రాజారావు, నరసింహప్ప పోలయ్య దగ్గరకు వచ్చారు.

"నేను ఎక్కడ ఉన్నాను?" నీరసంగాఉంది పోలయ్య స్వరం నరసింహప్ప పోలయ్య చేతిని పట్టుకొని "నీకేం భయంలేదుబాబూ!" అంటుంటే ఆయనకంఠం రుద్ధమైంది. కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. రాజారావు ఆశ్చర్యపడ్డాడు నరసింహప్పనుచూసి "పోలయ్యమీద ఆయనకింత అవ్యాజమైన ప్రేమఉందా!" అనుకున్నాడు. "దొరవారూ!" అన్నాడు పోలయ్య.

"ఇంక ఫరవాలేదండి!....గట్టి ఆయుర్దాయం....పళ్ళుకూడా చాలా బాగుంది. ఒక ఇంజక్షన్ ఇస్తే—కాస్త నీరసం తగ్గుతుంది" అంటూ డాక్టరు స్వయంగా ఇంజక్షన్ ఇచ్చాడు. మరోసారి ధైర్యంచెప్పి సిస్టర్‌తో వెళ్ళిపోయాడు.


"మీమాట నిర్లక్ష్యం చేశాను....దానికి ఫలితం ఇది....ఒంటరిగా తిరగవద్దు అన్నారు..... ఏటిఒడ్డున కూర్చున్నాను ఏదో ఆలోచిస్తూ.... చీకటిపడిపోయింది. మీ ఇంటికనే వస్తుంటే వంతు మలుపులో ఎవడో వెనుకనుంచివచ్చికొట్టాడు" అన్నాడు పోలయ్య రాజారావుతో

"రాత్రంతా నిద్దరలేకుండా మీరు కూడా కాచుకు కూర్చున్నారు. మీరు ఇందిరగారింటికివెళ్ళి విశ్రాంతి తీసుకోండి" నరసింహప్పతో అన్నాడు రాజారావు

"మీరుమట్టుకు కూర్చోలే రాత్రంతా" అన్నాడు నరసింహప్ప

"నాకు ఫరవాలేదు. మీరు పెద్దవారు.

(40–వ పేజీ చూడండి)



హైదరాబాద్ మూవీస్‌వారి పెళ్ళికాని పిల్లలులో జగ్గయ్య, కాంతారావు.

సంక్షిప్త వార్తలు

సెన్సారు అవకతవకల తొలగింపుకు కేస్కర్ హామీ

చలనచిత్రాల సెన్సారు విధానంలో ఉన్న అవకతవకలను తొలగిస్తామనీ సెన్సారు కత్తెర తీవ్రతను కొంతవరకు తగ్గిస్తామనీ కేంద్ర సమాచార శాఖ మంత్రి డా. బి. వి. కేస్కర్ ఇటీవల బొంబాయిలో అన్నారు.

భారత చలనచిత్ర నిర్మాతల సంస్థ, నిర్మాతల గిల్డు, జాతీయ క్రీడాసంస్థ (వోర్డు) ల సంయుక్త యాజమాన్యాన జరిగిన సత్కారపు విందులో డా. కేస్కర్ ప్రసంగించారు.

"బాధల్లో ఉన్న జీవికి ప్రపంచమంతా తన శత్రువులే అనిపిస్తుంది. చలనచిత్ర పరిశ్రమకు సెన్సారు విధానంపట్ల గల భావం కూడా ఇలాంటిదే. చలనచిత్ర పరిశ్రమలో ఉన్న ఇబ్బందులు సెన్సారు విధానాలవల్ల ఏమాత్రం ఏర్పడిన కాలేదు."

"పరిశ్రమలోని ప్రముఖులతో పలుమారు సంప్రదింపులు జరిపి సమస్యలేర్పడ్డ కొన్ని చిత్రాల కథలు, పాటలు, మాటలు పరిశీలించటం జరిగింది. దీని ఫలితంగా అటు పరిశ్రమవారు గాని ఇటు సెన్సారువారు గాని చెప్పేది పూర్తిగా సరైంది కాదని తేలింది."

'చలనచిత్ర పరిశ్రమ పెద్ద పరిశ్రమే. అంతే గాదు, ప్రజాబాహుళ్యంపైన తన ప్రభావాన్ని చూపగల పరిశ్రమ. కనుక పెద్దనాచిత్రాలు నిర్మించేటప్పుడు సమాజ సంక్షేమాన్ని మనస్సులో ఉంచుకోవాలి.'

"ప్రస్తుతం అమలులో ఉన్న సెన్సారు నిబంధనల అవధిలో, ఏది చేయాలో, ఏది చెయ్యకూడదో, తెలియనప్పుడు దానివల్ల ఇబ్బందులు కలుగుతున్నప్పుడు నన్ను (మంత్రిని) సంప్రదించి ఉండాల్సింది. సెన్సారు విధానాన్ని గూర్చి పత్రికలు చాలా విమర్శించాయి. కాని ఈ దండయాత్ర జరిపేముందు పరిశ్రమవారు మాతో సంప్రదించి వుంటే చాలా బాగుండేది" అన్నారు.

ప్రస్తుతం చిత్రపరిశ్రమలో దుబారా చాలా ఉంది, దాన్ని తగ్గించుకోటం మంచిది. మళ్ళీ మాంద్యం అంటూ ఏర్పడితే పరిశ్రమ ఇక ఎప్పటికీ కోలుకోకపోవచ్చునని కూడా డా. కేస్కర్ అన్నారు.

* * *

సమాచార చిత్రనిర్మాతల సంఘ అధ్యక్షుని ఎన్నిక

భారతీయ సమాచార చిత్రనిర్మాతల సంఘానికి అధ్యక్షుడుగా శ్రీ గోవర్ధనదాస్ అగర్వాల్ ఎన్నికైనారు. ఇప్పటిదాకా శ్రీ సత్యజిత్ రాయ్ అధ్యక్షులుగా ఉన్నారు.

సంస్థ కార్యవర్గానికి శ్రీయుతులు కె. ఎ. అబ్బాస్, ఫలీ బిల్లిమోరియా (ఉపాధ్యక్షులు), రుస్తుం మాస్టర్, కె. టి. జాన్ (సంయుక్త కార్యదర్శులు) యఫ్. అల్వారెస్ (కోశాధికారి), రావ్ గబేలే, కె. పంచోలి, శ్రీమతి దుర్గాఖోటే ప్రభృతులు ఎన్నికయ్యారు.

* * *

ఆంధ్ర చిత్రవాణిజ్య మండలి అధ్యక్షుని ఎన్నిక

ఆంధ్ర చలనచిత్ర వాణిజ్యమండలి అధ్యక్షులుగా శ్రీ పి. చంద్రశేఖరరావు ఎన్నికయ్యారు. చలనచిత్ర వాణిజ్యమండలి కార్యనిర్వాహక వర్గం సమావేశానికి శ్రీ ఆర్. వి. గిరిజాప్రసాద్ అధ్యక్షత వహించారు.


మండలి కార్యనిర్వాహక వర్గానికి శ్రీ చంద్రశేఖరరావుతోబాటు శ్రీయుతులు డి. సత్యనారాయణ, పి. బి. బెనర్జీ (ఉపాధ్యక్షులు), కె. సి. గంగ్వాల్ (కోశాధికారి), పి. సుబ్బారావు, పి.పి. శేఖరరావు (గౌరవ కార్యదర్శులు), కె. సుబ్రహ్మణ్యం, జి. కామరాజు, ఎస్. రామచంద్రన్, ఎం. ఎస్. రాజు (డిస్ట్రిబ్యూటర్ల పక్షం నుంచి); బి. సత్యనారాయణ, కె. కృష్ణ, ఘ. లక్ష్మణరావు (ప్రదర్శకుల నుంచి), డి. బి. ఎ. కృష్ణచౌదరి (నిర్మాతల పక్షం నుంచి) సభ్యులుగా, ఎన్నికయ్యారు.

ఆంధ్ర, తెలంగాణాలకు విడివిడిగా కాకుండా ఆంధ్రప్రదేశ్ అంతటికీ వర్తించే సినిమాటోగ్రాఫిక్ శట్టాన్ని ఏర్పరచాలనీ, ప్రభుత్వ చలనచిత్ర శాఖ కార్యాలయాన్ని విజయవాడలో ఏర్పాటు చేయాలనీ, సినిమా ఆపరేటర్ పరీక్షల బోర్డు ఆంధ్రనిర్వహణను ప్రభుత్వం చిత్ర వాణిజ్య మండలికి ఇవ్వాలనీ కోరుతూ, ముడిఫిల్ము, కార్బన్‌లు మొదలైన వాటి దిగుమతిపై కొత్త విధిస్తున్న ప్రభుత్వ విధానాన్ని నిరసిస్తూ చలనచిత్ర వాణిజ్యమండలివారు తీర్మానించారు.

గౌరవ కార్యదర్శి శ్రీ బి. సత్యనారాయణ వందన సమర్పణానంతరం అల్పాహార విందుతో సభ ముగిసింది.

* * * *


బిమల్‌రాయ్ నిర్మించిన కాబూలీవాలా చిత్రంపై వినోదపు పన్నును తీసివేస్తూ మహారాష్ట్ర ప్రభుత్వం ఉత్తరువు చేసింది.



సుఖీభవావారి బికారిరాముడులో జి. వరలక్ష్మి


ఆఖరిసారిగా చెప్తున్నానమ్మా నన్ను మా క్లాసువాళ్ళతో కలిసి ఢిల్లీ ఎక్స్కర్షన్ వెళ్ళడానికి 500 రూపాయలూ ఇవ్వకపోతే కత్తితో పొడుచుకుని చచ్చిపోతా
ఏమండోయ్ వీడు నన్ను ఎలా బెదిరిస్తున్నాడు చూడండి
అంతసరదాగా ఉంటే ఓసారి పొడుచుకో
తెలుస్తుంది
అయ్యో నా తండ్రి ఎంతపని చేశావురోయ్
హారి ఎంతపని చేశావురా !!! నిజంగా ఇలా చేస్తావని తెలిస్తే ముందే ఇచ్చేద్దును
ఇప్పటికైనా మించిపోయిందేమీ లేదు ముందు నా చేతిలో 500 పెడితే బ్రతుకుతాను. లేకపోతే గుండాగి చచ్చిపోతా
ముందు డాక్టరు దగ్గరకి పదు
ముందు డబ్బు చేతిలో పడితేనే కాని బ్రతకలేను
సరే ఇందా ఇదిగో
సరే, నా కత్తి ఇదిగో చూడండి
సత్యమూర్తి

గాజుభవనం





ఒక ఊళ్లో రాముడనే అబ్బాయి ఉండేవాడు. అతని తల్లిదండ్రులు చిన్నప్పుడే పోయారు. అప్పటినుంచీ వాళ్ళ అమ్మమ్మదగ్గరే పెరిగాడు. ఆవిడ ఇక్కడా అక్కడా పనిచేసి వాళ్ళిద్దరికీ చాలినంత సంపాదించేది. రాముడు చదువు పూర్తిఅయిన తర్వాత వాళ్ళ అమ్మమ్మకు తోడ్పడుతూ ఉండేవాడు.

ఒకరోజు సాయంత్రం రాముడితో వాళ్ళఅమ్మమ్మ ఊరిబయట చిట్టడవికి వెళ్ళి కట్టెపుల్లలు ఏరుకు రమ్మని చెప్పింది. రాముడు సరే నని బయలుదేరాడు. చిట్టడవికి వెళ్లే దారిలో ఆఊరి రాజుగారు అంతకు ముందే, కొన్నిరోజుల క్రితం కట్టించిన గాజుభవనం ఉంది. రాజుగారు దానిని తన కూతురుకోసం నిర్మించారు. ఒక పెద్ద ఉద్యానవనం మధ్య చెట్లచాటునుంచి సగం సగం కనిపించేది, పగలు ఎండలోనూ, రాత్రి లోపల వెలిగేదీపాలకాంతిలోనూ అతి ప్రకాశవంతంగా కళ్ళకు ఇంపుగా ఉండేది. ప్రజలు, యాత్రికులు, ఎక్కడెక్కడనుంచో వచ్చి దానిని చూసిపోతూఉండేవారు. రాముడికి లోపలికి వెళ్ళి చూద్దామని ఉండేదికాని ద్వారంవద్ద రక్షకభటులు రానిచ్చేవారుకాదు.

ఆవేళ రాముడు ఆ స్ఫటిక హర్మ్యం పరిసరాలు చేరుకునే సమయానికి లోపలదీపాలు పెడుతున్నారు. క్రమంగా దీపాలకాంతితో నిండిపోతూ దూరంగా కనిపిస్తున్న ఆ భవనంవైపు చూస్తూ, రాముడు తను బయలుదేరిన పనిసంగతే మర్చిపోయాడు: అలా ఎంతసేపు నిలబడ్డాడో అతనికే తెలియలేదు కాని చీకటిపడిపోతున్నదని హఠాత్తుగా గ్రహించాడు. అమ్మమ్మ

చెప్పినదాని జ్ఞాపకంవచ్చి చిట్టడవి వైపు పరిగెత్తాడు.

కావలిసినన్ని కట్టెపుల్లలు ఏరుకుని ఇంటికి తిరిగిపోదామని బయలు దేరాడు. అప్పటికి బాగా చీకటిపడి పోయింది. వెన్నెల బాగా కాస్తోంది. రాముడు ఆలస్యమయిపోయిందని త్వరత్వరగా నడుచుకుంటూ పోయాడు. కొంతసేపుతర్వాత అతని కొక అనుమానం కలిగింది ఎంత నడిచినా ఇంకా అడవిలోనే ఉండడంవల్ల దారితప్పి పోయానేమో నని. మరికొంత సేపటికి నిజంగానే దారితప్పినట్టు తెలుసుకున్నాడు.

రాముడికి భయంవేసింది. సహాయంకోసం అరుద్దామనుకున్నాడు కాని ఏ క్రూరమృగాలు వచ్చిపడ తాయోనని ఊరుకున్నాడు. అలిసిపోయి ఒకచెట్టుకింద కూర్చున్నాడు. తెలియకుండానే కునుకు పట్టింది. ఏదో అలికిడికిని కళ్లు తెరిచాడు. వెన్నెలలో చెట్లమధ్య ఎవరో కదులుతున్నట్లు అస్పష్టంగా వినిపించింది. మరికొంచెం జాగ్రత్తగా చూస్తే ఆవ్యక్తి పుల్లలను ఏరుతున్న ముసలమ్మ అనిపించింది. ఏదెయ్యమో అని ముందు భయపడ్డాడు. ధైర్యం చేసుకుని అరవపోతూఉండగా ఆ ఆకారం అమాంతంగా అదృశ్యమయిపోయింది. రాముడు భయంతో లేచి నుంచున్నాడు.

మళ్లీ ఆ ముసలమ్మ చెట్ల చాటునుంచి ఇవతలకు వచ్చింది. ఆమె రాముడిని అసలు చూసినట్లే లేదు! మెల్లిగా ఒక్కొక్క పుల్లనే ఏరి బుట్టలో వేసుకుంటోంది. చూస్తూ ఉండగానే చెట్లమధ్యనుంచి మళ్లీ వెళ్ళి పోయింది. రాముడు ధైర్యంగా ఆమెవెంటనే వెళ్ళాడు. అప్పుడప్పుడు కనిపించి అదృశ్యమవుతున్న ఆమెకు కొంతదూరంగానే ఉండి అనుసరించాడు. అలా వెళ్ళగా, వెళ్ళగా ఒక జలపాతం కనిపించింది. ఆ జలపాతమే పెద్ద వాగుగా, పెద్ద హోరుతో ప్రవహిస్తోంది. ముసలమ్మ ఇటూ అటూ చూడకుండా వాగులోదిగి నేరుగా జలపాతంలోనికి నడిచి మాయమైపోయింది! రాముడు కూడా ముందు వెనుకలు ఆలోచించకుండా ఆమె వెళ్ళిన దారినే వెళ్లాడు. జలపాతంలో పూర్తిగా తడిసిపోయాడు. కాని జలపాతం వెనుకవైపు ఒక పెద్దగుహ ఉంది. ముసలమ్మజాడ ఎక్కడా కనిపించలేదు. ఇంతదూరం వచ్చి ఇక వెనుదీయటమేమిటని రాముడు లోపలికి నడిచాడు. గుహ ఒక పెద్ద సొరంగంలోకి దారితీసింది. ఆ సొరంగం కూడా పాతాళానికి వెళ్తుందా అన్నట్లు కిందకు దిగిపోయింది! రాముడు మాత్రం తడుముకుంటూ వెళ్లి దాని వెంబడే నడుచుకుని పోయాడు.

ఇలా కొంతదూరం వెళ్ళిన తర్వాత చీకటి తగ్గి వెలుగు కొద్ది కొద్దిగా కనిపించింది. రాముడిది గమనించి అవతల ఏమి ప్రమాదం ఉంటుందోనని అట్టే చప్పుడు చెయ్యకుండా జాగ్రత్తగా వెళ్లాడు. వెలుగు క్రమంగా అధికమయి పోతోంది. అకస్మాత్తుగా సొరంగం ఆగిపోయి ఒక పెద్దగది ఎదురయింది. ఆ గది నిజంగానే చాలా పెద్దది. కొన్ని కాగడాలు వెలుగుతున్నాయి. రెండుగోడలు నున్నగా చదునుపట్టి నట్లున్నాయి. మూడవదానికి మాత్రం పెద్ద తలుపొకటి ఉంది! మూసేసి ఉంది.

రాముడు ఇటూ అటూ చూశాడు.

(38-వ పేజీచూడండి)

సందేహం

అలపర్తి వెంకటసుబ్బారావు

మట్టి తింటే మొన్న
తిట్టావుగా నన్ను
కొట్టావుగా బెదురు
పెట్టావుగా అమ్మ!

ఎసరులోనికి బియ్యం
మేరుతూ యీనాడు
మరి నీవు తిననేం
మట్టిగడ్డలు చాల?

వెన్న లేదా తినుట
కెన్నో లేవా యిటుల
మన్ను తింటావేల
అన్నావుగా అమ్మ!

వెన్న లేదా తినుట
కెన్నో లేవా యిటుల
మన్ను తింటావేం
మరి నీవు యీవేళ?

మట్టి తిన్నావంటె
పొట్టలో జేరి అది
గట్టిపడి, బల్లయై
పొట్టుబ్బు నన్నావు!

ఇట్టులే ప్రతిరోజు
గుట్టుగా మరి నీవు
మట్టెంత తిన్నావో
పొట్టెంత ఉబ్బింది?

వేదవతీదేవి

బేరాలు-సారాలు

నా చిన్నతనాన్నుంచీ చూస్తూ ఉన్నాను ఏ వస్తువయినా బేరమాడటంలోని మెళకువలు నాకు అగమ్యంగానే ఉండిపోయాయి. ఆలోచించగా— సరి అయిన రీతిని వస్తువు ధర నిర్ణయించుకుని బేరం చేయగలగటమూ ఒక గొప్ప కళేనని నాకు అనిపిస్తోంది ఈ కళ నాకు సుతరామూ అబ్బలేదని కూడా ఒక తీర్మానానికి వచ్చాను

తెల్లవారి లేస్తే ఏదో ఒక వస్తువు మనకు కావలసి రావటమూ, కొనవలసి రావటమూ అందరకూ అనుభవంలోని విషయమే ముఖ్యంగా గృహిణికి కూరగాయల దగ్గరనుంచీ బట్టల వరకూ నిత్యావసరవస్తువులు ప్రతినిత్యమూ కొనవలసిన అవసరం కలుగుతూనే ఉంటుంది.

నా చిన్నతనంలో అమ్మ అతి చులాగ్గా బేరం చేయటం చూస్తూఉండేదానిని కూరగాయల అబ్బి వచ్చాడనే అనుకుందాం సరుకు నాణ్యం ఇట్టే పరిశీలించి, వెలకట్టి—వాడు చెప్పిన ధరకు ఎంతో కొంత తగ్గించి అడిగేది అమ్మ వాడు చప్పున గంప నెత్తిన పెట్టుకుని వాకిలిదాకా వెళ్ళినా, మళ్ళా గునుస్తూనే వెనుకకు వచ్చి ఇచ్చి వెళ్లేవాడు

'ఇంతకు అడగాలని ఎలా తెలుస్తుంది చెప్మా!' .. అని ఆశ్చర్యపడుతూ ఉండేదానిని నేను

లమ్మ నవ్వి పెద్దదాని వయ్యాక అనుభవం మీద నీకే తెలుస్తుందిలే! ఎవ్వరూ చెప్ప నక్కర లేదు' అని అంటూ ఉండేది కానీ అప్పటికీ ఇప్పటికీ ఎన్ని అనుభవాలు పొందినా, నాకు వస్తువు బేరం చేయటమనే కళ అబ్బనేలేదు

నేను గృహస్థధర్మాన్ని స్వీకరించి ఆట్టే దినాలు కాలేదు అప్పటికి క్రొత్త కాపురం, క్రొత్త పరిచయాలు క్రొత్త అనుభూతులతో తేలిపోయే తొలి రోజులవి

తొలి ఉషస్సుతోపాటూ కూరగాయల అమ్మి కేక విన్పించింది కళ్ళు నులుముకుంటూ వరండా లోకి వచ్చి పిలిచాను శ్యామవర్ణం, స్థూల కాయం, నెత్తిన గంపతో ఆ అమ్మి ప్రత్యక్షమైంది నా అంతట నేను బేరంచేసి ఏ వస్తువయినా కొనటానికి అదే ప్రథమం ఆ అమ్మి చెప్పిన ధరకు ఒక అర్ధణా తగ్గించి బేరమాడి ఏవో రెండు రకాలు కూరగాయలు పుచ్చుకున్నాను అయితే, నాకు ఒకసంగతి చప్పున గుర్తుకు వచ్చింది గంపలోనుంచీ కూరగాయలు అమ్మ స్వయంగా ఏరుకునేది వాళ్ల ఇష్టప్రకారం వేయనిస్తే—అన్నీ నాసిరకం ఏరి మరీ వేయరూ ?

నేను ఒక్కొక్కటీ ఏరి కూరగాయలు తక్కెడలో వేయటానికి ఉపక్రమించాను. నాకు నాణ్యమైతే తెలియకపోవచ్చును కాని, అమ్మకునే వాళ్లనే ఏరి వేయమనటం మరీ అలుసున్నూ, నష్టమున్నూ కదా !

లన్నీ ఏరి తక్కెడలో వేస్కి మొగ్గు కూడా అడిగి వేయించి నిటారుగా లేచి నుంచున్నాను. నా కేదో అనుమానం వేసింది ఆ స్థూలకాయురాలు పమిటచెరగు నోటికి అడ్డం పెట్టుకుని ఉంది పర్వతంలాంటి ఆమె శరీరం మాత్రం వూగిసలాడిపోతూ ఉంది

ఆ అమ్మి శరీరం అలా ఉప్పొంగిపోవడానికి కారణం అప్పటికప్పుడు స్ఫురించకపోయినా, అది తెలుసుకోవటానికి నాకు అట్టేసేపు పట్టలేదు. మరికొంతసేపటికి వంటకు ఉపక్రమించి, కత్తిపీట ముందువేసు కూర్చున్నాక, నాకు సర్వం అవగతమైపోయింది. నేను ఇంకా వివరించక పోయినా—మీకు కూడా ఈసరికి అర్థమయే ఉంటుంది.

అదిమొదలు ఆ అమ్మి రోజూ ఉదయం వాకిట్లో ప్రత్యక్షమవుతూ ఉండేది నేను బేరం చేసి సరుకు నాణ్యం చూసి కూరగాయలు తీసుకుంటూ ఉండేదాన్ని. ఒకరోజున ఆ అమ్మి వచ్చే సరికి, "ఈరోజు కూరలు ఉన్నాయిలే అమ్మీ! రేపురా!" . అన్నాను

ఆ అమ్మి తిరిగి వెళ్లకుండా లోపలకువచ్చి నెత్తిమీదిగంపదించుకుని, 'బోణీచేయండిఅమ్మాయిగారూ! మీచేయిబంగారంలాటిది మీరుబోణీచేయనిరోజు నాకు చుక్కెదురే ! అందుకే కాదమ్మా, అందరిమీదా ఒక అణా తగ్గించి మీకు ఇస్తుంటా ! తోటలో నుంచీ కోసుకొచ్చా నవనవ లాడుతున్నయ్ ! మిరప కాయలు ఒక్క అణావి పుచ్చుకోండి!' . అంటూ ప్రాధేయపడింది

నా హృదయం ఒక్క గంతు వేసింది స్తోత్ర పాఠం వల్లెవేస్తే సాక్షాత్తు ఆ శేషశయనుడే ఉబ్బితబ్బిబ్బయి వరాలు ప్రసాదిస్తాడట ! ఇక నే ననగా ఎంత !

'ఆ అమ్మి అంతగా అర్థిస్తున్నప్పుడు—నాకు ఇప్పుడు పచ్చిమిరపకాయలు అవసరం లేకపోతేనేమి, ఒక్క అణావి నేను కొని బేరంచేస్తే పాపం—ఆ అమ్మి బేరం చురుగ్గా సాగుతుంది !' . అనే సదుద్దేశ్యం నాకు కలిగింది

ఇలా రోజూ ఆ అమ్మివద్ద అవసరం ఉన్నా, లేక పోయినా—ప్రతిరోజూ ఏదో ఒకటి కొని బోణీ చేసేదానిని ఇలా చేయటంలో నాలో నాకే ఏదో ఆధిక్యతాభావనా, ఆత్మసంతృప్తీ కలుగుతూ ఉండేది ఆ సంతృప్తిలో నేను బేరం చేయటం కూడా మరిచిపోయాను తనకు రోజూ బోణీ చేస్తున్నాననే కృతజ్ఞతతో ఆ అమ్మి అందరిమీదా మనకు ఎంతో కొంత తగ్గించి యిస్తూ ఉందిలే— అని నాకు దీమాగానూ ఉండేది

కానీ, ఒకరోజున ప్రక్కింటి ఎద్మాక్షితో యథాలాపంగా మాట్లాడుతున్నప్పుడు కూరగాయల ధరవరల విషయం ప్రస్తావన వచ్చింది. ఆ మాటల్లో—ఆ అమ్మి రోజూ నాకు అమ్ముతున్న కూరగాయల ధర అందరిమీదా కొంత తక్కువ కాకపోగా, మరొక అణా ఎక్కువ కూడానూ అని తేలింది దానితో ఇన్నాళ్ళుగా మేరు సమానంగా పెంచుకువస్తున్న నా ఆత్మాభిమానానికి—అది దురభిమానమే అనుకోండి— ఆఘాతం తగిలినట్లయింది. అప్పటి నా లేత మనస్సుకు అది పెద్ద విచారకారణమూ అయింది

తను ఇన్నాళ్ళుగా చేసిన మోసం నాకు తెలిసిపోయిందనే అనుకుంటాను, ఆ అమ్మి మళ్ళీ మా యింటికి రాలేదు అయితే—ఆమె చెప్పే కారణం వేరు నా చేయి తిరిగిపోయిందనీ, నా చేతి బోణీ ఇప్పుడు తనకు అచ్చిరావటంలేదనీ— ఇలా ఉంటుంది ఆ అమ్మి ఉద్దేశం అయితే ఈ మాటలకు నాకు మరొకప్పుడైతే ఏమోకాని ఇప్పుడు మాత్రం కించ కలుగలేదు

ఇది వ్యాపారసరళి మృదువైన మాటలతోనూ, అంతో ఇంతో పొగడ్తలతోనూ—తన సరుకు అమ్ముడుపోవడానికి తంటాలు పడుతూ ఉంటాడు వ్యాపారస్థుడు ఆ సరుకు అవతలి వారికి సుతరామూ అవసరం లేకపోయినా, తన వాక్చాతుర్యంతో దాని అవసరం స్ఫురింపేటట్లు చేసి కొనిపించాలని చూస్తాడు ఆ బేరంలో సాధ్యమైనంత లాభం గణించాలని చూస్తాడు

ఇక కొనుగోలుదారు విషయం—సరుకు నాణ్యం తెలిసి కొంచెం అటూ యిటూగా ధర నిర్ణయించగలవాడయితే ఫరవాలేదు లేక యీ విషయంలో ఏమీ అనుభవంలేనివా డయితే వ్యాపారస్థుడు చెప్పిన ధరనుబట్టి బేరం చేయవలసి ఉంటుంది ఈ ఇద్దరి మధ్యా జరిగే బేరంసారం వినటానికి ఒక్కొక్కప్పుడు తమాషాగానూ, వినోదంగానూ కూడా ఉంటుంది చివరికి తేలే సారాంశంతో ఈ ఉభయుల నైపుణ్యమూ బయట పడుతుంది

అసలు సరుకు అమ్మేవాడు చెప్పిన ధరకు కొంత తగ్గింపుగా అడగాలనేది ఒక సూత్రం. నాణ్యాన్నిబట్టి ధర నిర్ణయించగల అనుభవజ్ఞత లేనివారికి ఈ సూత్రం ఒక ఆయుధం వంటిదీ!

చిన్నప్పుడు అమ్మ చేసే బేరాలు చూచి చూచి నేను ఒక నిర్ధారణకు వచ్చి ఏర్పరచుకున్న సూత్రం ఇది నేను కాపురానికి వచ్చిన తొలి రోజుల్లో ఈ సూత్రం తూ చ తప్పకుండా అవలంబిస్తే బేరసారాల్లో మనకు ఏమీ నష్టం ఉండబోదనీ నిశ్చయం చేసుకున్నాను

అయితే, ఈ సూత్రం సర్వకాల సర్వావస్థల్లోనూ గుడ్డిగా అనుసరించటంవల్ల మనకు కలిగే మేలు కూడా అంతగా ఉండబోదు ! ఒకనాటి కథనం చెపుతాను

ఆనాటి మధ్యాహ్నం ఎండవేళ వీధి వసారాలో పుస్తకం చదువుకుంటూ కూర్చున్నదానివల్లా— పాత పేపర్లు కొనేవాడి కేకతో ఈ లోకంలో పడ్డాను రెండు నెలలనుంచీ న్యూస్ పేపర్లు అలమారు నిండా నిండిఉన్నాయి అమ్మివేస్తే పోతుందికదా అని వాడిని పిలిచి,

'రేటు ఎలా అబ్బీ !' . అన్నాను

'శేరు మూప్పావలా అమ్మా ! ఎవరినయినా కనుక్కొని యివ్వండి' అన్నాడు వాడు

'అదేమిటబ్బీ ! మరీ అంత ఎక్కువ చెబుతున్నావ్ ! శేరు అర్ధరూపాయేకదా !'. అన్నాను చప్పున మామూలు పాఠం వల్లెవేస్తూ

ఆ క్షణాన నాకు ఎదుటివాడు చెప్పినదానికి అంతో ఇంతో తగ్గించి అడగాలనే సూత్రమే జ్ఞాపకం ఉంది గాని, ఈ విషయంలో సరుకు అమ్మజూపుతున్నది నేననీ, కొనవలసినవాడు ఎదుటివాడనే జ్ఞానం బొత్తిగా లేకపోయింది

ఆ అబ్బి ముఖం రకరకాలుగా మారసాగింది నోరు తెరుచుకుపోయింది చెవులద్వారా సరఫరా అయిన నా మాటల్ని అర్థం చేసుకోవటానికి అతని మెదడు ఎదురు తిరిగినట్లు తోచింది కళ్లుఅప్పగించి నిలువబడ్డాడు

నిర్ణీత పద్ధతిలో బేరం అడిగాను కదా అనే విజయగర్వంతో నిలువబడ్డ నాకు అతని వాలకం చూసి కొంచెం అనుమానం వేసింది అంతలో గభాలున విద్యుత్తు మెరిసినట్లు నా బుర్రలో సంచలనం ప్రారంభించింది. నాలుక పిడచ కట్టుకో నారంభించింది.

ఎలాగో నోరు పెగల్చుకుని 'ఇప్పుడు లేవులే అబ్బీ ! వూరికే అడిగాను'. అంటూ అతన్ని సాగనంపాను

ఇటువంటి అనుభవాలు క్వాచిత్కంగా అక్కడా అక్కడా కనిపిస్తాయి బేరసారాల్లోనూ, చిల్లర మారకాల్లోనూ ఇలాగే బోల్తాపడటం ఈమధ్య దశాంశ పద్ధతి అమల్లోకి వచ్చిన క్రొత్తల్లో తరుచు జరుగుతుండేది

ఒకసారి మా బామ్మతో కలిసి దగ్గరలోనే ఉన్న మరొక వూరికి నేను ప్రయాణం చేయవలసి వచ్చింది మేము ఎక్కడవరకూ వెళ్లేదీ అడిగి మా ఇద్దరి టికెట్లకూ కలిపి డెబ్బైఅయిదు నయాపైసలివ్వమని కండక్టరు అడిగాడు. నేను చిల్లరకోసం పర్సు తీయబోతుండగా బామ్మ పెద్దగా 'డెబ్బైఅయిదు పైసలేమిటబ్బాయి! మాకు తెలియదనుకున్నావా ఏమిటి ? టికెట్టు ఆరణాలు కదా ! ఇద్దరికీ కలిపి ముప్పావలా ! అంతకు మించి కానీ ఎక్కువిచ్చేది లేదు డెబ్బైఅయిదు పైసలూ ! ఇంకా నయం !'. అన్నది.

సరి, ఇహ ఆ బస్సు ప్రయాణంలో మన ముఖకవళికలు ఎన్ని భంగిమలలో మారి ఉంటాయో వర్ణించ బూనటం కేవలమూ అసాధ్యమే అవుతుంది కనుక—ఎవరికి వారు వూహాగానాలు చేసుకోవలసిందే

వీధిలోకి వస్తే మనకి ఏదో ప్రయాణసాధనం కావాలి ఒకమాదిరి బస్తీల్లోనూ, కొన్ని పట్టణాల్లోనూ కూడా మధ్యతరగతి జనానికి ఈ రోజుల్లో ఉపయోగపడుతున్న ముఖ్య సాధనం సైకిల్ రిక్షా ఈ రిక్షావాలాలతో బేరం చేయవలసి రావటం మన అందరికీ అనుభవంలోని విషయమే. ముఖ్యంగా హైదరాబాదులోని రిక్షావాలాలతో బేరం చేయటం ఒక్కొక్కసారి వినోదప్రాయంగా ఉంటుంది ఈ బేరం సమయాసమయాలను బట్టి ఇటో అటో మొగ్గు తేలుతూ ఉంటుంది. మధ్యాహ్న భాస్కరుడు తీవ్రాతపం విసిరి కొడుతున్నప్పుడూ, ఆకాశం మేఘావృతమై పర్జన్యగర్జనలు వినవస్తున్నప్పుడూ—రిక్షావాలా తన సింహాసనంపైన భీష్మించుకుని కూర్చుని మామూలుకంటె రెట్టింపు రేటు వసూలుచేయాలని సరదా పడతాడు అప్పట్లో అవసరం మనది మనం ఇచ్చుకుంటూన్న చార్జీ ఎంతో ఎక్కువని తెలిసి కూడా సమయం మనకు అనుకూలించేది కాదు కనుక తప్పనిసరిగా రిక్షా అధిరోహించవలసిందే

అయితే, ఈ సమయం మరొకప్పుడు మనకు అనుకూలించేదీ కావచ్చును ఏ చల్లనివేళో బేరం గిరాకీలేక గుంపులుగా రిక్షాలు పెట్టుకుని కూర్చున్నారనుకోండి అప్పటివరకూ గాఢ స్నేహితుల్లాగా ముచ్చట్లు ఆడుతూ కూర్చున్న యీ రిక్షావాలాలు ఒక్కసారిగా పరమ శత్రువులైపోతారు ఒకరితో ఒకరికి కాంపిటీషను జాస్తి అవుతుంది అటువంటి సమయంలో మనది పైచేయిగా ఉంటుంది ఎవరి మేధస్సునుబట్టి వారు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చును

కానీ ఈ బేరసారాల్లో మన తెలివితేటలన్నీ బట్టలుకొనే విషయంలో ఉపయోగించవలసినంతగా మరెందులోనూ అవసరం లేదేమో ! ఈ రోజులలో వస్తున్న వస్త్రాల రకాలు ఇన్నీ అన్నీ కావు మిల్లు బట్టలు, ఆర్టుసిల్కులు, చేనేత వస్త్రాలు—ఇలా ఎన్నో రకాలు—తళతళా, మిలమిలా మెరుస్తూ, ఇంద్రధనస్సును మించిన రంగులతో కన్నులు జిగేల్ మనిపించే ఈ వస్త్రాల అసలు విలువ వూహించుకోవటం కూడా సాధ్యమైనపని కాదు

అయితే, సాధారణంగా ఏ షాపులోకి వెళ్లినా మనకు ఒక బోర్డు సాక్షాత్కరిస్తూ ఉంటుంది 'ఫిక్సెడ్‌రేట్' అని అది చూచి కూడా లోపలకు వెళ్లినవారు బేరం మొదలుపెట్టకా మానరు 'బేరం లేదమ్మా ! ఒకటేరేటు'. అంటూనే అమ్మకందారు సన్నగా బేరం ప్రారంభించకా మానడు. అటువంటి సమయంలో కొనేవాడూ బట్ట నాణ్యం, మన్నికా తెలిసినవాడయి ఉండాలి. సరిఅయిన పద్ధతిని బేరం చేయగల నేర్పూ, చాకచక్యమూ కలిగినవాడయి ఉండాలి

ఇటువంటి నేర్పూ, చాకచక్యమూ, పక్కింటి పద్మాక్షిలో కావలసినంత ఉందని నాకు తెలిసింది. ఆవిడ కొనుక్కునే చీరెలన్నీ, నమ్మటానికి శక్యం కానంత చౌకగానూ, అందంగానూ కూడా ఉంటాయని ప్రతీతి ఉంది


నాకు ప్రాణం లేచివచ్చినట్లయి, ఒకరోజున పద్మాక్షి దగ్గరకు వెళ్లి 'ఎంతో చౌకగా అన్నీ బేరం చేస్తావుట ! ఎలా చేస్తావో ! ఆ రహస్యం నాకుకూడా చెప్పవూ ?'.. అని అడిగాను.

పద్మాక్షి హేలగా నవ్వి నాకు ఆ రహస్యోపదేశం చేసింది . 'ఏముందీ ! ముందు నీకు బాగా మనస్సుకు నచ్చిన సరుకేదో ఎన్నిక చేసుకో. దాని ధర అంతో యింతో అంటూ చెబుతాడు కదా ! దానిని సరిగ్గా రెండు పెట్టి భాగించి ఆ వచ్చిన రేటుకు అడగటం ఈ రోజుల్లో ప్రతి వస్తువా రేటు రెట్టింపుచేసి చెప్పటం పరిపాటే అయింది కనుక, నీవు అడిగినది శతవిధాల సరి అయిన ధరే అయిఉంటుంది అతను కాస్త గునిస్తే మాత్రం ఏమి, మూడు వంతులు ఎట్లాగా ఇవ్వటానికి వప్పుకుంటాడు అథవా ఇవ్వనిపక్షంలో నీవు అడిగిన రేటునుంచి ఏ కొంచెమో ఎక్కిస్తూ బేరం చేసుకురావాలి ఎప్పుడూ కూడా మనం బేరం చేసేటప్పుడు అవతలివాడి బెట్టుసరి ఏ స్థాయిలో ఉందో గమనిస్తూ సాగాలి "

నాకు పద్మాక్షి మాటలు వీనులవిందుగా వినిపించాయి నేటికి బేరసారాల్లోని సుళువూ, మెళకువా తెలిసి వచ్చాయికదా అని నాకు చాలా ఆనందం కలిగింది పద్మాక్షి చేసిన మంత్రోపదేశం నా మనస్సులో బాగా నాటుకుపోయింది ఈసారి బట్టలు కొనే సమయంలో ఈ చిట్కా ఉపయోగించాలని అనుకున్నాను

పద్మాక్షికి మళ్లీ చౌకబేరం చేయాలని నేను

(37 వ పేజీ చూడండి)




చిత్రకారిణి : బి. స్వర్ణమాల

అబ్బ! కళ్లెం పొడుగైంది!! ఎలా!!

అగ్గిరాముడు బొమ్మల కథ సత్యమూర్తి 8





విన్నమామా!

'విట్టు చదివినోళ్లు వెంటనే నవ్వాలి.
తాకలేదు—నవ్వు తాకపోతే !
నవ్వు రాకపోయిన నవ్వి తీరాల్సిందే,
అల్పమైన గాని అవకతవకే !!
పత్రి కొకాటి అట్టు పట్టుకు నవ్వొచ్చు,
ఎప్పుడైన గాని—తప్పులేదు !
విట్టులేని పత్రి కొట్టె పుల్లాకురా—
విశ్వదాభిరామ ! విన్నమామ !!
విట్టు మింగినోడు వేదాంతి అవతాడు,
సుఖము మింగి నతడు సూరి అవును,
నవ్వు మింగినోడు నారాయణుండౌను,
నవ్వగలిగి నతడె నరుడు, వరుడు !

బి. ఎస్. రాజు (కోట)


గొప్ప సదవకాశం!

నోమనీ బ్యాంక్ లిమిటెడ్ వారిచే, అసలు లేకనే అప్పులివ్వ బడును. ముఖ్యంగా రైతులకు మాత్రమే! నోమోర్ ఫ్యూచర్ స్కీము క్రింద గొప్పగా అప్పులివ్వబడును. ఈ గొప్ప సదవకాశమును ,ం విడచుకొనకండి. నేడే వివరములకు బోర్డు ఆఫ్ డైరెక్టర్లను సంప్రదించండి!

లుబ్ధాగ్రేసర చక్రవర్తి (అధ్యక్షుడు), శనేశ్వరరావ్ (కార్యదర్శి), ఏ. వి. రావ్ (కోశాధికారి), లెక్కల్రావ్ (ఆడిటర్), సర్వావలక్షణశాస్త్రి, హాళసయ్యం గారు, వంశనాశన అయ్యర్, సర్వస్వాహాన్, లంబోదరన్ (సభ్యులు).

ఎగ్గొని శ్యామసుందర్ (గుత్తి)

* * *



బండరోవటం లేటో — యమునులాకటం కొలో
చిత్రకారుడు : ఎం. సూరిబాబు (సోంపేట)

'అప్పుతవీయం'

ఇందు గల డందు లే డను
సందేహము వలదు వలదు మా అప్పారావే
సందు లు గొందులు వెదకిన
అందందే గన్పడు సకల జనులు 'కంటే'!

(మా ఆధునిక 'అప్పుతవీయం'—నుండి)
నరసింహం, సోమయాజి (రాజమండ్రి)

* * *

రోడ్డు కవిత్వం

"నేను రోడ్డంట నడుస్తూంటే
కాలికి రాయి తగిలితే
వేలు కటుక్కుమంటే
మనసు చివుక్కుమంటే
బాధగా రాయితీసి
అవతల పారేయబోతే
అకస్మాత్తుగా అది వజ్రమైతే
అప్పుడు నా ఆనందం కాదూ?"
[చిన్న చిన్న పంక్తులతో
పైనుక్రింద పైనువ్రాసా
నవకవిమాట నిజమైతే
నాదిమాత్రం కవితెందుకు కాదు?]

టి. బాలకృష్ణబాబు (ఏలూరు)

★



కవి సార్వభౌముడు



"అక్కా, అక్కా, శుభవార్త!—"

మండువాదగ్గర కూర్చుండి తన చిన్నతమ్ముడగు దుగ్గన్న శిఖలో మల్లెపూలచెండు తురుముచు పరధ్యానముగానున్న శ్రీదేవికి ఆ కంఠ మెవరిదో గుర్తుకు రాలేదు. స్వతంత్రులైనవారి స్వాతంత్ర్యముతో పాటు వృద్ధులైనవారల గాంభీర్యము కూడ ఆ కంఠధ్వనిలో మిళితమై యున్నది. ఆ రెండింటికి పొంతన కుదరలేదు. ఆమె కాశ్చర్యమై, 'ఆ గొంతు ఎవరిదిరా?' అన్నది.

"ఎవరిదో నాకూ తెలియడములేదక్కా—మన లోపలివాకిలి అరుగుమీదినుంచి వినిపిస్తున్నట్లున్నది. వెళ్ళి చూచివస్తాను" అనుచు దుగ్గన్న వాకిటిలోనికిపోయి కొద్ది క్షణములలోనే సంతోషము వెల్లివిరిసిన ముఖముతో తిరిగివచ్చి నవ్వుచు, "ఆగొంతు ఎవరిదో పోల్చుకోలేవా అక్కా? అసలు ఎటువైపు నుంచి వస్తున్నదో చెప్పగలవా పోనీ ?" అనుచు దేవమందిరమువంక జూచెను. శ్రీదేవి దృష్టి యప్రయత్నముగా ఎదురుగానున్న గృహదేవతా మందిరమువంకకు ప్రసరించినది.

"శుభవార్త! శుభవార్త!"

మరల వెనుకటి కంఠమే ఈ మాటలు పలికినది. ఈమారుమాత్ర మవి తమ దేవమందిరమునుండియే వినవచ్చుచున్నట్లయినది. ఆనందముతో నామె సర్వాంగములు పులకరించినవి. గేదగిరేకులవంటి యామె చెక్కిళ్ళు ఎర్రవారినవి.

"దుగ్గా, అది సాక్షాత్తు శంకరుని కంఠమువలె నున్నదిరా!"

అక్కమాటలు విని దుగ్గన్న పకపక నవ్వసాగెను.

కవ్వురోన్నవారని , దేహముంతయు నాగుపూలతో
ద్రది. 'మన తిమ్మరాజాగొంతు అక్కా!'
వి(భమానందములనుండి (శీదేవి యింకను కోలు
కమే, 'తిమ్మరాజెవరు తమ్ముడూ?' అన్నది.
ఇంకను విరుగబడి నవ్వుచునే దుగ్గన్న "తిండికి
మ్మరాజు, పనికి——" అని మధ్యలో నాగినాడు
(శీదేవి (గహించుకొని నవ్వుచు, 'మన పోతరాజు
నాడా నాయనా?—లోపలికి ఎందుకు తీసుకొని
దు? వాని గొంతువలె లేదే!' అన్నది.

"వాడు పదిగొంతులతో మాట్లాడగలడక్కా!
వైపున నిలుచుండి అటువైపునుండి వినబడు
ట్లు కూడా మాట్లాడగలడు. ఎంతవాడనుకొన్నావు,
గటుక్కారు!"

చెప్పుచ పోతరాజు అప్పు డింటిలోనికి వచ్చి తన
కంఠముతో "అక్కా వీడు నన్నేదో అంటున్నట్లు
డే. నామీద పితూరీలు చెబుతున్నాడా?—తర్వాత
వీపు వగలేస్తాను" అన్నాడు.

"శుభవార్త ఏమిటి నాయనా?"

"నీకు త్వరలో పెండ్లి (పయాణము తగల
తున్నది. జ్యోతిష్కులు లగ్నాలు పెడుతున్నారు.
ఆమాట చెప్పడానికే ముందువచ్చాను."

"పెండ్లి ఎవరిది ?"

"బహుశః పెండ్లికొడుకే ఇప్పుడు వచ్చి నీకు
బుతాడనుకొంటాను. నాకెందుకులే."

దుగ్గన్న అందుకొని, "చూడు అక్కయ్యా!
ఈ మనని ఉడికించడానికి అసలు సంగతి చెప్పక
స్తున్నాడు" అనెను.

పోతన దుగ్గనశిఖలో మల్లెపూలచెండు చూచెను.
అక్కయ్య నాకుకూడా తలలోపూలచెండుపెట్టవూ?

"రా, నాయనా. నీకు మల్లెచెండు పెట్టేదా?
జ్యంగిచెండు కావలెనా ?"

'రెండూనూ' అనుచు వాడు (శీదేవిముందు
గార్చుండెను. ఆమె వాని జులపాలు సరిచేసి కుదు
గా లేనిసిగ ఊడదీసి, ఘుమఘుమలాడుచున్న
గంధతైలము రాచి దువ్వి జడవేయుచుండెను.

"అక్కయ్యా నీవు జడ వేస్తుంటే, అచ్చముగా
మా అమ్మ జడ వేస్తున్నట్లుగానే ఉంటుంది
ఒకటే భేదము !—"

"ఏమిటది ?"

"మా నాన్న ఎుయ్యలకు రాయడానికి మా
అమ్మను సుగంధ(దవ్యాలు ముట్టనీయడు. అందు
ల్ల మా కక్కడ మా అమ్మ పుణ్యావాసనేకాని, ఇటు
వంటి కమ్మని తైలవాసనలు (పాప్తముకావు."

"నాయనా, ఇన్నాళ్లూ అడగడమే మరిచిపోయి
నాను. మీ అమ్మ పుణ్యానామమేమిటో ?"

వాడు వెంటనే (పేమార్ద్రమైన కంఠముతో
కన్నులు చెమరించుచుండగా నోరార "లక్కమ్మ—
లక్ష్మీదేవి. నీ పేరన్నమాటే, అక్కయ్యా" అనుచు
కన్నులు మూసికొనెను.

"ఆమె ఎట్లా వుంటుంది నాయనా ?"

"సరిగ్గా నీవలెనే ఉంటుంది అక్కయ్యా. ఇంకా
కొన్నేళ్లుపోతే నీవు అచ్చుగా మా అమ్మవలెనే ఉంటావు.

జడవేయడమైనది. ముడివేసినది. మల్లెచెండొకటి
టియు, గులాబిచెండొకటియు, చేతులతో పట్టు
కొని ఏది ఎక్కడ పెట్టుదునాయని యాలోచించు
మన్నది. అది చూచి వాడు "ఆగు. కాస్త ఆగు

కవిసార్వభౌముడు

అక్కయ్యా! ముందు నా (పశ్నకు జవాబుచెప్పి ఆ
చెండ్లు పెట్టు" అనెను.

(శీదేవి ఆగినది వాడు ఏదో ఘరధ్యానములో
ఉన్నట్లుగా (పశ్నించెను. "సరే కాని అక్కయ్యా,
నాకు జ్ఞాపకము రావడములేదు. నీవు చాలా పురాణాలు
చదివినావు, విన్నావుగదా!—(శీ కృష్ణుడు సత్యభామను
వివాహమాడబోయేటప్పుడు రుక్మిణీదేవి కూడా వెంట
వెళ్ళినదా?"

"నీవు అడుగుతుంటే నాకూ ఎక్కడా చదివినట్లూ
విన్నట్లూ జ్ఞప్తికి తగలడములేదు.ఏమి, తప్పక వెళ్లే
ఉంటుంది—నీ తలలో ఈ రెండు చెండ్లూ పెడితే,
రుక్మిణీ సత్యభామల యోగమువలెనే ఉన్నదిరా!"

"ఎంతదానవక్కయ్యా! ఏమో అనుకొన్నాను—
ఎందుకు, అదుగో పెండ్లికొడుకు పల్లకిలో వస్తు
న్నాడు."

అతడన్నట్లుగానె చిరపరిచిత పల్లకి బోయీల
హోహూంబటబింనాదము వినవచ్చినది. అది యామెకు

తండ్రి:- ఆదేమిట్రా ఆ అవ
తారం. రెండో తరగతి పుస్తకం
కొనుక్కోమని డబ్బులిచ్చి పం
పితే, చొక్కాలు చింపుకొని
వచ్చావేమిటి ?

కొడుకు :- నే చింపుకోలేదు
నాన్నా! మునిసిపాలిటీవద్ద పుస్త
కం కోసం క్యూలోనిలబడితేనూ!

వి. ఆర్. శేఖర్ (చేబ్రోలు)

చిరపరిచితమైన తన భర్త పల్లకి బోయీల ధ్వని.
(పఫుల్లమైన ముఖముతో నామె వెంటనేలేచి భర్తకు
పాద్యాదులు సిద్ధము చేసినది. పల్లకి వాకిట నాగినది.
(శీనాథు డందులో రాలేదు. ఖాళీగా వచ్చిన పల్లకిని
బోయీలు దాని పంచలోనికిచేర్చి దానిపైనలంకారాదు
లకు వస్త్రములు చుట్టుచున్నారు. (శీదేవి యించుక
యుత్కంఠతో చూచుచుండగానే దుగ్గన్న వీథి
లోనికి పోయి చూచి పరుగున నింటిలోనికి వచ్చి,
"అక్కా, అక్కా! బావతో పాదచారులై చాలామంది
వస్తున్నారు. విద్వాంసులు మహామం(తులు ఇంకా
ఎవరో ఎవరో చాలామంది వస్తున్నారు" అనుచు
నతడు తన బావగారు గోష్ఠిసలుపు శాలలోనికిపోయి,
అక్కడనున్న రత్నకంబళములు, ఆసనములు, బాలీ
సులు, దిండ్లు అన్నియు సరిచేసిపెట్టెను. ఆ గదిలో
అగురుధూపము వాసింపజేసెను. త్వరితగతిని (శీదేవి
సిద్ధపరపించిన పన్నీటివాసనగల శుద్ధోదకభాండము
లను పోతన తోడుతో ఇంటిముంగిట నుంచెను.

(శీనాథభట్టు తనతో వచ్చిన పెద్దలందరికి
పాదోదకమిప్పించి తాను శీఘ్ర(పక్షాళనము చేసికొనెను.

వారి పాదోదకమును తెచ్చుచుండి (శీదేవి పరచిన
ధౌతవస్త్రములతో దుగ్గనయు, పోతనయు నొత్తిరి.
(శీనాథభట్టు పాదముల తడి పోతనయె స్వయముగా
నొత్తెను. ఆ స్పర్శలో ఆ కు(ఱవానికిగల భక్తియో,
మాధుర్యమో మార్దవమో, ఏదో అనిర్వాచ్యమైనది,
(శీనాథుని పాదములకు స్ఫురించినది. తనువు పులక
రింపగా నాతడు కన్ను లరమోడ్చి తన వెనుక దూరముగా
నిలిచియున్న యొక వి(పునివంకచూచి, 'తిప్పనార్యా,
నీ తమ్మునివంక చూచినావా, వీనిది అమృతహస్తము.
వీడు నన్ను ఎప్పుడు తాకినా, ఇంతే, నాకు పరవశత్వము
కలిగించుచున్నాడయ్యా!" అనెను

తిప్పన చేతులు జోడించి, 'ఏమో, తమ అను
(గహము!" అనెను

అప్పుడచ్చట చేరినవారిలో కొండవీటిలోని (పము
ఖులెందరో కలరు. శృంగారనైషధ మహా కావ్య కృతి
పతి, సోమ సిద్ధాంత వ్యాఖ్యాతయు నగు మామిడి
సింగన మహా(పధాని వారిలో న(గ(గణ్యుడు. కొండ
వీటి యాస్థానకవి అనేక గద్య పద్య కావ్య నాటకకర్త,
(శీనాథుని (పాణమి(తము నగు వామనభట్టబాణు
డున్నాడు రాజుకొండ యాస్థాన విద్వచ్ఛిరోమణి
యగు విశ్వేశ్వరపండితుని సోదరుడును, స్వయముగా
శబ్దశా(స్త్రపారంగతుడును, కాదంబరీ నాటకకర్తయు
నగు నృసింహ విద్వన్మణి యున్నాడు దైవజ్ఞశిఖామణి
యు, (పభువుచే నీ వికారి సంవత్సర మార్గశీర్ష
మాసములో ధనుస్సం(కమణ పర్వసమయమున
రు(దవరా(గహారము (పతి(గహించిన రామచం(ద
జ్యోతిషికుడును, అతని తమ్ముడు గంగాధర జ్యోతిషి
కుడును ఉండిరి పరహిత వైద్యశిఖామణియు,
కొండవీటి (పాణాచార్యులును, పొన్నుపల్లి అ(గహార
(పతి(గహీతయు నగు భూలోకధన్వంతరి సింగ
నార్యు డున్నాడు. ఇంకను న్యాయ వైశేషిక మీమాంసా
వేదాంత శా(స్త్రములలో ఉద్దండ పండితులు, సాంగ
వేదవిదులు,అధ్వర(పయోగకుశలురగు సహ[illegible]
శైవ వైష్ణవాగమ నిష్ణాతులు [illegible]
[illegible] కార్యము సాధింప
[illegible] (పసంగించుచుండిరి సింగన
(పధాని యొక్కడే ఎక్కువ మాటాడక అందరి
పలుకులు (శద్ధగా నాలకించుచు నాలోచనాపరుడై
యుండెను. వామనభట్టబాణుడు పూర్వము బహు
కాలము (శీవిద్యానగరమున నివాసముచేసి వచ్చిన
వాడగుటచే, నక్కడి విద్వదతిశయమును డిండిమ
భట్టు బిరుదాంకితుడగు అరుణగిరినాథుని (పాగల్భ్య
మును వర్ణించుచుండెను.

గృహాభ్యంతరమునుండి (శీగంధము పుష్పమాలి
కలు రాగా, ముందుగా వానితో (శీనాథు డతిథుల
నందర నలంకరింపజేసెను. ఇంతలో నందరికిని
బంగారుపూతవెట్టిన వెండి పళ్లెరములలో ఫలాహార
ములు వచ్చినవి. కర్పూర వాసనగల కొమ్మ్ము అరటి
పండ్లు, గింజలు తీసిన పనసతొనలు, కాశ్మీర పరిమళ
ముగల దానిమ్మ గింజలు—మొదలైన వెన్నో వచ్చి
నవి. అవి వారు సేవించునంతలోనవే, వెండిపా(త
లతో మిరియములు, లవంగములు, ఏలకులు ఘుమ
ఘుమలాడుచున్న నిమ్మరసము కలసిన చెరకు పానీ
యము వచ్చినది. వాని రుచిని ఒండొరులు కవిత్వ
పాకముతోడనో, రూపములతోడనో, పలుకులతోడనో
ఉపమించుచు చమత్కరించుచుండిరి. వామన

భట్టబాణుడు ఆ పానీయము నృసింహాకవి రచించిన కాదంబరీ నాటకమువలె నున్నదనెను అందులో గూడ నీ మిరియములఘాటుకూడ గలదా యని ప్రాణాచార్యులు ప్రశ్నించిరి "అయ్యో! లేకేమి అదే ఎక్కువపాలు!" లనుచు నందులోనుండి సామాన్యులకు నోరు తిరుగని కఠిన శ్లోకములు వామనుడు గడగడ చదివి వినిపించి యందర నవ్వించెను

ఆ ఫలాహారసేవకుముందే శ్రీనాథుడు పోతనను తన దగ్గర కూర్చుండబెట్టుకొని, 'నాయనా, నీవు తినుటకు సిగ్గుపడెదవు రామయ మంత్రినిమించి తినకపోయినచో నేను పూరకోనుసుమా!'అని మరి మరి పెట్టించి తినిపించెను.

"ఆ రామయ మంత్రి ఎవరు? ఆయన భోజన పరాక్రమమెట్టిది?" అని ప్రాణాచార్యులు ప్రశ్నించిరి

"ఆయనా, ఆమధ్య నేను గురజాలసీమ వెళ్ళినప్పుడు చూచిన కరణము. ఆయన పరాక్రమమిప్పుడుకాదు పనికి పోతరాజు తిండికి తిమ్మరాజు అని మాదుగ్గ పరిహాసము చేయుచున్నాడు. నేడు పోతరాజు తిండి చూచిన తర్వాత చెప్పెదను" అని శ్రీనాథుడు పోతనను తిండిలో ప్రోత్సహించెను పోతనయు అతని పదునాలుగేళ్ళ యీడుకుమించి పోతరాజవలెనే ఆరగించెను.

పానీయములైనపిమ్మట కస్తూరి కుంకుమ పచ్చకర్పూరము జాజి ఇత్యాదులు పరిమళించుచున్న తాంబూలము లందరు సేవించుచున్న సమయమున రామయమంత్రి భోజన పరాక్రమము వర్ణించుట శ్రీనాథునకు తప్పలేదు ఆతడు చిరునవ్వు నవ్వెను. ఆతని ఎర్రని ముఖమున తాంబూలరాగమున కానవ్వు తోడై అది మరింత యెర్రనై కోకనదమువలె భాసించెను

"రామయకు పోతన ఏమాత్రము సాటిరాడు. ఆయన భోజన పరాక్రమము చూచి తీరవలసినదే!" అనుచు నెమ్మదిగా వచనమువలెనే ఈ పద్యము చదివెను

'గ్రామముచేతనుండి పరికల్పిత ధాన్యము లింటనుండి శ్రీ రామకటాక్ష వీక్షణ పరంపరచే గడతేరగాక, యా రామయ మంత్రి భోజన పరాక్రమమేమని చెప్పవచ్చు, నా స్వామి యెరుంగు దక్కిళి గాతురి తాలఫలప్రమాణమున్!'

మరల శ్రీవిద్యానగరములోని పండితులయు, కవులయు ప్రశంసలే నడచినవి శ్రీ మాధవ విద్యారణ్య భారతీస్వామివారు శృంగేరినుండి శ్రీ విరూపాక్షక్షేత్రమునకు తమ శ్రీ పీఠాస్థానమును మార్చినదాదిగా, అక్కడ ద్రావిడ కర్ణాట మహారాష్ట్ర ఘూర్జరాంధ్ర పండితులు చేర నారభించిరి కాకతీయులనాడు ఏకశిలానగరమున రాజగురువులగు విశ్వేశ్వర శంభువుల యాస్థాన విద్వాంసులుగా నుండిన గౌడ విద్వాంసుల వంశములవారును, అక్కడ నెలవు లేర్పరచుకొని రాజాస్థానమునందుగౌరవపదము లలంకరించుచుండిరి ఇంతియకాదు దూరభూములగు కశ్మీరము, కాశీ నవద్వీపము మొదలగు విద్యాస్థానములలోని విద్వాంసులును ఎందరో విదేశ ప్రభువుల యొత్తిడులకు నిలువజాలక నెమ్మది నెమ్మదిగా నక్కడికి చేరుకొనుచుండిరి ఎందరు విద్వాంసులు వచ్చినను వారికందరికి శ్రీపీఠసన్నిధినో రాయల రాజాస్థానముననో సామంతమండలేశ్వరుల కడనో సంపన్న నాగరకులయొద్దనో సుఖమగు నాశ్రయము లభించుచుండెను. అందుచే శ్రీ విద్యానగరము శీఘ్రకాలముననే సర్వ విద్యా నిలయమై విజ్ఞుల నగరమను సార్థకనామము సంపాదించుకొనినది అక్కడి పండితులనందరిని ఎంతవాడైనను ఏకాకిగా జయించి రా గలుగుట కలలోని మాట!— వారి గోష్ఠి తాత్పర్యమిది!

ఈ ప్రసంగములు ఇట్లు జరుగుచుండగా దైవజ్ఞసోదరు లిరువురు వేరుగా కూర్చుండి సంప్రతించుచు నొక చెక్కపలకపై రాతి బలపముతో లెక్కలు వేయుచుండిరి తుదకు వారొక నిర్ణయమునకు వచ్చి జ్యేష్ఠుడగు రామచంద్రుడు తాళపత్రము గ్రహించి ఘంటము గలగలలాడుచుండ దానిపై దైవజ్ఞ నిర్ణయము లిఖించి యక్కడ సమావిష్టులైనవారికి వినిపించెను శ్రీరస్తు విజయోస్తులతో ప్రారంభమైన ఆ పత్రిక సారాంశమీ విధముగా నుండెను

"కవి సార్వభౌమ శ్రీనాథభట్టారకులకు కొంత కాలమువరకు వారి జన్మమంతటిలో మహోన్నత కీర్తి, విజయలక్ష్ములు అనుభవింపగల సూచనలున్నవి ఉత్తమ యోగకాలము! అట్టి యంతర్దశ

ఉపాధ్యాయుడు:- అబ్బాయి నీ పేరేమి?

విద్యార్థి :- ఎ. బి. సి డి. అంటారండీ

ఉపాధ్యాయుడు:- అంటే

విద్యార్థి:-అప్పలబ్రహ్మయ్య కేరాఫ్ ధర్మారావు.

ఓలేటి లక్ష్మీనరసింహులు, (మదనపల్లె)

ఈమధ్యనే ప్రారంభమైనది గ్రహాదులేమియు ఎట్టి దోషస్థానములందును లేవు అందువలన శాంతులేమియు చేయ నవసరము కనబడదు మహత్కార్యమునకు వా రుద్యుక్తులైనందున కార్యసిద్ధికై పౌష్టిక క్రియలు సూచించుచున్నాము ఏకాదశాహదీక్షగా సావిత్రీమంత్రపునశ్చరణము—నిత్యము మహారుద్రాభిషేకములు—మొత్తము ఏకాదశ సంఖ్యాక వేదపారాయణములు—గ్రహనక్షత్ర జపములు—సూర్య నమస్కారములు! వీనిలో ప్రాతర్వేళల జపాదులు,మధ్యాహ్నవేళ అభిషేకములు, ఆ పిమ్మట వేదపారాయణములు చేయుచున్నచో పదునొకండుమంది ఋత్విక్కుల సాహాయ్యముతో సర్వము సుసంపన్నము కాగలదు ఆ తర్వాత రెండు మూడు దినములలో తదంగ హోమ తర్పణమార్జన బ్రాహ్మణ భోజనాదులు పూర్తి చేయవచ్చును సంకల్పము రేపటి యుదయముననే యాత్రాలగ్నము నేటినుండి పదునారవనాటి శన్యుషస్సున విద్యా విజయమునకు వైశాఖ బహుళమును కొంతవరకు జ్యేష్ఠశుద్ధమును ఉత్తమ కాలములు ఇది మాఘారంభము కావున యాత్రకును విజయసభా ప్రయత్నములకును తగినంత శ్రద్ధ తీసికొన్నచో కాలవ్యవధి సరిపోవును. ఎట్టి సందర్భములందును జ్యేష్ఠము దాటిన తరువాత వాదసభ మేము సూచింపము ఈ జాతకునికి అటు పిమ్మట గూడ బహుకాలమువరకు విజయపరంపరలు కనబడుచున్నవి కాని అవి స్పర్ధతోగాక, కొంతలో నర్థిత్వముతో కూడుకొన్నవి"

ఎందరు పత్రికను శ్రద్ధాభక్తులతో నాలకించిరి జ్యోతిష్కుడా పత్రమును శ్రీగంధ కుంకుమ పుష్పములతో నలంకరించి ఈయబోగా, శ్రీనాథుడు వినయముతో లేచి యంజలితో గ్రహించి కన్నుల కద్దుకొని ప్రక్కనున్న వ్యాసపీఠముపైనుంచి తానును దానిని గంధపుష్పాక్షతలతో నర్చించి, సభ్యుల యనుమతితో వ్యాసపీఠమును లోని దేవాయతనమునకు గొంపోయి యచ్చట నుంచెను తిరిగి వచ్చుచు వెండి పళ్లెరములో నూట యెనిమిది సువర్ణములను, వేరు వేరుగా రెండు దుశ్శాలువలను తెచ్చెను. కవిసార్వభౌముడు ముందు రామచంద్రుని, తర్వాత గంగాధరుని, గంధపుష్పతాంబూలాదులతో పూజించి, చెరి రెండు శాలువలు వారికి కప్పి సువర్ణపాత్ర రామచంద్రుని పాదములముం దుంచి సమర్పించి, యా దైవజ్ఞుల కిద్దరికి పాదాభివందన మాచరించెను. వారు 'విజయోస్తు' కవి సార్వభౌమ, విజయోస్తు!' అని యాశీర్వదింప నక్కడి వేదవిదులును పెద్దలును తథాస్తు వచనములతో స్వస్తివాచనము కావించిరి.

అక్కడివారిలో వామనభట్టబాణుడు కవి సార్వభౌమ బిరుదాంచితుడు ఈ గోష్ఠికిముందే ఆనాడు సర్వజ్ఞ చక్రవర్తి బిరుదాంచితుడగు కొండవీటి ప్రభువు పెద కోమటి వేమారెడ్డి గృహరాజసౌధములో మహాసభచేసి, విద్వత్సమక్షమున వారి యనుమతితో తన విద్యాధికారియగు శ్రీనాథభట్టును కవి సార్వభౌమ బిరుద పట్టముతో నలంకరించి శ్రీ విద్యానగరమునకు విద్యా విజయ ప్రస్థానముచేయ నర్థించియుండెను

వామనభట్టు శ్రీనాథునికంటె వయస్సులో పెద్దవాడైనను మొదటినుండియు నాతని సోదరప్రేమతో గారవించుచుండెను. అత డీ జ్యోతిష సమ్మానము చూచి రోమాంచకంచుకితాంగుడై, "శ్రీనాథా, నే డింతకుముందే నీవు కవి సార్వభౌముడవైనను అప్పుడే ఎన్ని జన్మములనుండియో కవి సార్వభౌమత్వము కలవానివలెనే ప్రవర్తించితివోయి నేనును కవిసార్వభౌమ బిరుదాంకితుడనైనను, దైవజ్ఞులను సార్వభౌమోచితగా నిట్లు సమ్మానించు తలంపుకూడనా కెన్నడు కలుగలేదోయీ!" అనెను ఆ మాటలకందరు హర్షించిరి పైకి అనకున్నను సింగనప్రధాని శ్రీనాథుని వితరణోన్నతికి నంతరంగమున నెంతయు సంప్రీతుడై శ్రీనాథుని విద్యానగరయాత్రకు తా నెట్టి సన్నాహములు చేయవలెనో నిర్ధారణ చేసికొనెను

అంతట నక్కడ గోష్ఠికికూడియున్నవారిలో నుండియే ఆ మరునాటినుండి సాగింపవలసిన కర్మకాండకు ఋత్విక్కులను నిర్ణయించిరి ఇంటిలో సంధ్యాదీపము వెలిగించిన పిమ్మట, సేవకులు, ఇల్లంతటను దీపములు వెలిగించిరి 'జయ కవిసార్వభౌమ' ఘోషతో నందరు బయలుదేరిరి శ్రీనాథుడు వారినందరను వీడుకొలుపువరకు వేచియుండి, తిప్పనార్యుడు, ఏకాంతముగా శ్రీనాథునితో నిట్లు ప్రసంగించెను

"భట్టాచార్యా, మీరు రేపటినుండి దీక్షతో నుండెదరు గనుక నేడే సెలవు తీసికొనుచున్నాను.

కవిసార్వభౌముడు

శ్రీ విశ్వేశ్వర దేశికులు పంపిన వారి 'చమత్కార చంద్రిక' శ్రద్ధగా చూడవలసినదని మీకు విన్నవింపుమని మరి మరి సెలవిచ్చిరి సెలవు తీసికొందును. రేపు మధ్యాహ్నమే నేను రాచకొండకు బయలుదేరుచున్నాను సెలవు!—మా తమ్ముడు పోతన ఏడీ?—పోతనా, పోతన్నా!—"

పోతన రాలేదు దుగ్గన పరుగునవచ్చి "పోతన్న రానంటున్నాడు ఇక్కడే ఉంటాడట" అనెను

తిప్పన కొంత చిరాకుతో వా డెక్కడ నున్నాడని యడిగెను

"మా శ్రీదేవి అక్కయ్యదగ్గర బిక్కమొగముతో నిలిచి, నేను రాజుకొండ పోను మీతో శ్రీవిద్యానగరము వత్తును అనుచున్నాడు"

"మీ అక్క ఏమనుచున్నది?" అని శ్రీనాథుడు చిరునవ్వు నవ్వుచు నడిగెను

"అక్క తప్పక రమ్మనుచున్నది"

శ్రీనాథుడు మరింత వికసించిన ముఖముతో, "తిప్పనార్యా, వింటివా గృహమహారాజ్ఞి యాజ్ఞ?" అనెను

తన తమ్ముడు చిన్నవాడనియు, అతనికై తమ తల్లిదండ్రులు బెంగపెట్టుకొందురనియు, తండ్రికి కోపము కూడ రావచ్చుననియు, తిప్పన పరిపరి విధముల చెప్పిచూచెను శ్రీనాథుడు సందీయలేదు

"తిప్పనార్యా, మీ తమ్మునికి ఎక్కడను భయమెంతమాత్రము లేదు బాలకృష్ణుని నందయశోదలు కాపాడినట్లు మేము వేయి కన్నులతో వానిని కనిపెట్టియుందుము నేనే రాచకొండ వచ్చి నీకు వాని నప్పజెప్పెదనులే—వాడు నీకు తమ్ముడుగానే కనిపించును గాని మాకు బాలకృష్ణుడుగా భాసించుచున్నాడు. పోయి రమ్ము శ్రీ విశ్వేశ్వర దేశికులకు నా అభివందనములు తెలుపుము మంచిది!"

అంతటితో గూడ తిప్పన వెడలక తమ్ముని తన వెంట గొంపోవుట కింకేమో చెప్పబోవుచు నిలిచెను. శ్రీనాథుడు చప్పున లడ్డుతగిలి, కొంచెము తీవ్రమైన కంఠముతో 'తిప్పనార్యా, మా విజయయాత్రలో వాడు నాతో తప్పక ఉండవలె! యత్ర యోగీశ్వరః కృష్ణో . . తత్ర శ్రీర్విజయోభూతిః ధ్రువా నీతిర్మతిర్మమ!" అనెను

ఆ పై నెదురు చెప్పలేక తిప్పనార్యుడు చిత్తమని యంగీకరించెను అంతవరకు కనబడకున్న పోతన యప్పుడు పరుగున బయటికివచ్చి అన్నను కౌగిలించుకొని, "అన్నా, ఏమీ అనుకోకు! నాన్నను కోపింపవద్దని చెప్పు! అమ్మ పాదాలకు రోజూ నమస్కరిస్తున్నానని చెప్పు! అనెను ప్రేమాతిరేకమున తిప్పన వాని శిరస్సు మూర్కొని పెద్దలకడ జాగ్రత్తగా మసలుకోవలెనని బుద్ధులుచెప్పి శ్రీనాథున కప్పగించి తమ్ముని యవసరములకై పణములిచ్చుటకు ఉత్తరీయపు కొంగుముడి విప్పుచుండెను. శ్రీనాథు డాతని వారించి "నీవద్దకు చేర్చువరకు నేనే వానికి రాజభోగముగా నడిపించెదనులే" అనుచు సెలవిచ్చి పంపివేసెను.

(సశేషం)

బేరాలు-సారాలు

(29 వ పేజీ తరువాయి)

ఇంతగా ఉత్కంఠపడటానికి ముఖ్య కారణం పొదుపరితనమే అయినా మరో వాంఛ కూడా నా అంతరాంతరాల్లో లేకపోలేదు

ప్రక్కింటి ఒదిన గారు కొత్త చీరె కట్టుకున్నకున్నదీ అనుకుందాం. ఆ చీరె అందంగానూ ఉంది చూచిన ఎదురింటి అమ్మాయి ఆ చీరె బాగుందని మెచ్చుకుంటూనే ఆమె దానిని ఎక్కడ కొన్నదో, ఎంతకు కొన్నదో వగైరా వివరాలు సేకరిస్తుంది అంతతో వూరుకుంటే కథే లేదు. ఆ ముచ్చట అలా అలా ఆ వాడకట్టులో ప్రసారం అవుతుంది ఆ మర్నాడో, మూడవ రోజో, ప్రసక్తానుప్రసక్తంగా—'నీవు కొన్న చీరె అంత ఖరీదు లేదుటమ్మా ! సరిగ్గా అదే మోస్తరు చీరె ఎంతో చవగ్గా పద్మాక్షి కొన్నది! నిన్ను ఆ కొట్టువాడు దగా చేసినట్లున్నాడు !' . అంటుంది పనిచేసుకువచ్చి ఆ అమ్మాయి

చీరె కొనుక్కున్న ఒదినగారి మనస్సు దీనితో వికలమై పోతుంది తాను దగా చేయబడ్డాననే వ్యానతే కాక, విశేషించి ఆ చీరెయందు కూడా విరక్తి కలగటానికి సావకాశమూ ఉంది

కాని చవుకగా చీరె తెచ్చుకున్న పద్మాక్షికి మాత్రం స్త్రీసంఘంలో ఘనమైన స్థానమే ఉంటుంది ఆవిడ నేర్పూ, తెలివితేటలూ కలదనే ప్రశంస వస్తుంది

నాకూ యిటువంటి ప్రశంస పొందాలనే వాంఛ లేకపోలేదు. కాగా, పద్మాక్షి చేసిన మంత్రోప దేశం ఆచరణలో పెట్టే సదవకాశం ఆతర్వాత కొద్ది దినాలకే వచ్చింది

జీతాలు వచ్చిన తొలి రోజున ఆయనగారు నాకొక చీరె కొనిపెట్టాలని ముచ్చటపడ్డారు ఇద్దరమూ ఆ సంధ్యవేళబజారుకు బయలుదేరాము

చాలాసేపు ఏరితేనే గాని నాకు చీరె నచ్చింది కాదు పాలతరగవలె తెల్లగా తళతళలాడుతున్న చీరె ఒకటి తీసి . 'దీని ఖరీదెంత !' అడిగాను

షాపు అతను లేబిల్ చూసి 'పాతిక రూపాయలేనమ్మా ! చీరె ఫస్టుగా ఉంది ఉంచండి' . అన్నాడు

నేను చప్పున మనస్సులోనే గుణించుకుని 'ఈ చీరె పాతిక రూపాయలు చేయదే ! మహా ఉంటే పన్నెండున్నర ఉంటుంది ఆ ధరకు యిస్తే పుచ్చుకుంటాం !' అన్నాను దీమాగా

అతడు నావంక అదోలా చూసి 'అమ్మా, మీ రసలు బట్టలు కొందామనే వచ్చారా, లేక పూరికే ' అంటూ ఆయనగారి వంక చూసి నీళ్లు నములుతూ ఆగాడు

షాపులోనుంచీ ఇవతలైతే పడ్డాము కాని నాకు తలెత్తి నా ప్రక్కను నడుస్తున్న ఉగ్రనర సింహావతారాన్ని చూచే ధైర్యం లేకపోయింది

నాకు అప్పటినుండి ఒక్క విషయం రూఢీ పడిపోయింది. బేరసారాలనే కల్లోల మహాంబోధి నుంచి లాభకారిగా వినిర్గమించడం అనేది—ఏ కొద్ది మంది మహామహులకు మాత్రమే చెల్లిందనీ—ఆ కళాభిజ్ఞత నన్ను సుతరామూ వరించలేదనిన్నీ ! ★

ముసలమ్మ ఏమూలా కనిపించలేదు. ఆగదిలో ఎక్కడా చడీచప్పుడూ లేకుండా ఉంది. దూరంనుంచి జలపాతం హోరుమాత్రం సన్నగా వినిపిస్తోంది. అంతే. కొంచెం అనుమానిస్తూనే రాముడు ఆ తలుపును సమీపించాడు. చాలా పెద్దది; కనీసం పదిహేను అడుగుల ఎత్తూ, ఏడెనిమిది అడుగుల వెడల్పూ ఉంది. ఒకటే ఒక రెక్క ఉన్నట్లుంది. తాళంలేదు. రాముడు లోపల బిక్కుబిక్కుమంటున్నా మరింత దగ్గరగా వెళ్ళి తలుపు తోశాడు. లోపలికి తెరుచుకుంది!

2

అవతల దృశ్యంచూసి రాముడి కళ్లు తిరిగిపోయాయి. కొన్ని వందల గజాల వైశాల్యమున్న ఒక పెద్ద మందిరం. దాని స్తంభాలన్నీ గాజువే! నేల నున్నటిరాయితో గచ్చు వేశారు. ఎటుచూసినా దీపాలు! వాటి కాంతులు కళ్లు మిరిమిట్లు గొలుపుతున్నాయి. అన్నిటికన్నా విచిత్రం ఆగదిలో రెండుమూడు పెద్దగోళాలు పడిఉన్నాయి. కొయ్యతోనే చేసినట్లున్నాయి. అవేమిటో రాముడికి అర్థంకాలేదు. ఒక్కొక్కటీ గజంపైన వ్యాసంకలిగి ఉంటాయి.

రాముడు లోపలికి ప్రవేశించాడు. గాజు స్తంభాలమధ్య నుంచి అడ్డంగా నడిచివెళ్లాడు. అవతలవైపు ఒక మూల ఇందాకటి ముసలమ్మ కనిపించింది. ఒక పెద్దకాగు పొయ్యి మీదపెట్టి ఏదో కలుపుతోంది. దాని వాసనకూడా తమాషాగా ఉంది. పక్కనే రెండు మూడు కాగులు కనిపించాయి. రాముడు రావటం అసలు గమనించినట్లేలేదు!

"గాజు భవనం"

(27-వ పేజీ తరువాయి)

అతను ఆమె దగ్గిరగా వెళ్ళి గొంతు సవరించుకుని దగ్గాడు. ముసలమ్మ తిరిగిచూసింది. రాముడు అనుకున్నట్లు భయంకరంగా లేనేలేదు. చాలా మంచిదానిలాగ కనిపించింది. ఆశ్చర్యంగా, "ఎవరబ్బాయ్ నువ్వు? ఇక్కడికెలా వచ్చావ్?" అని అడిగింది.

రాముడు జరిగినదంతా చెప్పాడు. ముసలమ్మ కొంచెంభయపడుతూనే, "అబ్బాయ్, రాముడూ, ఇదొక రాక్షసుడి పాతాళగృహం! ఆ కనిపించేవి అతను కొడుకు ఆడుకునే బంతులు! వాటితో ఈ గాజు స్తంభాలు విరక్కొడ్తేస్తూ ఉంటాడు. ఈ పెద్దకాగులో వండుతున్న జిగురుతో పగిలిపోయిన గాజు స్తంభాలను అతికించి బాగుచేస్తూఉంటాను. ఇందులో ఏం మహాత్మ్యం ఉందో గాని విరిగి ముక్కలైన స్తంభాలు కూడా సరికొత్తవిగా మారిపోతాయి"

"ఇప్పటికి ఏభైఏళ్ళుగా ఈపని చేస్తున్నాను. అడవిలో కొన్ని మూలికలు తెచ్చి ఇక్కడ రాక్షసుడి దగ్గరుండే వస్తువులతోవండి ఈజిగురు చెయ్యాలి. ఈరోజు మూలికలు తక్కువైపోతే చీకటైనా ఏరి తీసుకొచ్చాను. నా కెవరూ లేరు. ఈ పని చేసుకుని పొట్ట పోషించుకుంటున్నాను."

"అయినా నువ్విక్కడ ఉన్నావని రాక్షసుడికి తెలిసిందా బ్రతకనివ్వడు! పెద్ద ప్రమాదంలో ఉన్నావు. తండ్రీకొడుకు లిద్దరూ వేటకని వెళ్లారు. ఏ క్షణంలోనైనా రావచ్చు. ఇప్పుడేంచేద్దాం?" అన్నది. ఆమె మాట ముగించిందో లేదో దూరంగా పెద్ద కేకలూ అరుపులూ వినిపించాయి. ముసలమ్మ గాభరా పడుతూ, "దీనికవతల మరోగది ఉందిగాని అక్కడ దాక్కోలేవు. వాళ్ల తిండి, అన్నీ అక్కడే. చప్పున ఆ ఖాళీకాగులో దాక్కో-చెప్తాను!" అని రాముడుమీద మూతకూడా కప్పేసింది. రాముడు హడిలిపోతూ చేసేదేమీలేక నక్కి కూర్చున్నాడు. రాక్షసుల అరుపులు ఆ మందిరం మారుమూలల ప్రతిధ్వనించి, కాగు మూతని అదరగొట్టాయి.

"ఏం ముసలమ్మా జిగురు సిద్ధంగా ఉంచావా? భోజనం కాగానే మావాడాడుకుంటాడు" అంటున్నాడు పెద్ద రాక్షసుడు.

"అవునవ్వా! బంక తయారు చేసి ఉంచు. ఏదీ ఈ కాగులనిండా అదేనా?" మొదటిగొంతుక కన్నా కొంచెం సన్నగా ఉంది. భూమి దద్దరిల్లేట్లు రాక్షసుడికొడుకు కాగులవైపు నడిచివచ్చాడు. రాముడికి గుండె ఆగిపోయినంతపని అయింది.

కాని ముసలమ్మ అతన్ని కేక వేసింది. "ఈకాగులజోలికి రావద్దని నీకింతకుముందే చెప్పాను. వెళ్లి భోజనం చేసిరా, ఫో" రాక్షసులిద్దరూ పెద్దగా నవ్వుతూ అక్కడినుంచి వెళ్లిపోయారు. ముసలమ్మ రహస్యంగా రాముడిని బయటకు రమ్మని, వచ్చినదారినే వెనక్కి చూడకుండా పారిపొమ్మని చెప్పింది. రాముడు ఇదే అదను చిక్కిందనుకుని జలపాతంనుంచి ఊళ్లోకి తిరిగి ఎలా వెళ్లాలో కనుక్కొని బయటకు వచ్చేశాడు.

ఇంటికి చేరుకునేసరికి చాలా ఆలస్యమయిపోయింది. అతనికోసం బెంగపెట్టుకుని కూర్చునిఉన్న

వాళ్ళ అమ్మమ్మా, చీవాట్లు వేస్తే అడవిలో దారి తప్పాననాడే కాని రాముడు జరిగిన దంతా చెప్పలేదు.

మరునటి దినంకి తెల్లవారికట్ట రాముడి స్నేహితు లిద్దరు పరుగెత్తుకుంటూ వచ్చారు. రాత్రి రాజుగారి భవనంలో పెద్దపగులు ఒకటి ఏర్పడింది. రాజుగారు మంత్రులతో సమావేశాలు జరుపుతున్నారని ఊళ్లో అందరూ అనుకుంటున్నారని చెప్పారు. రాముడు వాళ్లతోబాటు ఈ వింత చూడటానికి వెళ్లాడు.


రాజుభవనం నిజంగానే బీటు పడింది. ముఖద్వారం వద్ద రక్షకభటులు హడావుడి పడిపోతున్నారు. ఎవరెవరో పెద్ద అధికారులు లోపలికి వచ్చి వెడుతున్నారు. జనం గుంపులు గుంపులుగా వచ్చేస్తున్నారు. స్ఫటిక హార్మ్యం పగులు కిరువైపులా పూర్తిగా విరిగిపడిపోక ఎలా నుంచుని వుందా అని రాముడు ఆశ్చర్యపడి పోయాడు. ఆ కోలాహలంలో రాత్రి జరిగిన సంఘటన మర్చిపోయాడు. ఇంతలో జనంలో ఎవరో అరిచారు. "బీటు పెద్దదయి పోతోం"దని అది కూడా నిజమే! సన్నగా కనిపిస్తున్న పగులు మరి కొంచెం వెడల్పయింది.

ఇలా రెండు మూడు గంటలు గడిచాయేమో. ఎండ క్రమంగా ఎక్కువ అవుతోంది. రాజభవనం పగులు అంచులు సూర్యకాంతిలో మెరిసిపోతున్నాయి. రాముడు అతని స్నేహితులూ, 'ఇక ఇంటికి పోదామా,' అనుకుంటూ ఉండగా రాజభవనంలో నుంచి ఒకడు డప్పు వాయించుకుంటూ ఒక చాటింపు వేశాడు. ఆ హార్మ్యం నిర్మించిన శిల్పి కూడా తను చేయగలిగిన దేమీ లేదని చెప్పాడు, భవనం ఇంకొక రోజుకన్న ఆగేట్లు లేదని కూడా చెప్పాడట రాజుగారి కూతురు తన స్ఫటిక హార్మ్యం కూలిపోతున్నదే, అని బెంగపడి పోయిందట. ఇది ఆమె ప్రాణానికి హానికరంగా తేలవచ్చునని వైద్యులనడంవల్ల, రాజుగారు ఈ భవనాన్ని ఎవరు రక్షించగలరో వారికే తన కుమార్తెనిచ్చి వివాహం చెయ్యదలచారట. మంత్రిగారూ యువరాజు కూడా ఈ నిర్ణయాన్ని పూర్తిగా ఆమోదించారు.

కొందరు ఈ చాటింపు పురస్కరించుకుని తాము సాయపడగలమని లోపలకు వెళ్ళారు. రక్షకభటులు అందరినీ తనిఖీచేసి పంపారు. రాముడు, తనూ లోపలికి వెళ్దామనుకుంటే స్నేహితులు వెక్కిరించారు, 'రాజుగారి కూతుర్ని పెళ్ళిచేసుకుందామనేనా" అని. రాముడు సమాధాన మివ్వకుండా నవ్వేసి ముఖద్వారంవద్దకు వెళ్ళాడు. గాని ద్వారపాలకులు అతన్ని చూసి, "ఇంత కుర్రాడివి నువ్వేం చెయ్యగలం"వని లోనికి పోనివ్వలేదు. రాముడు ఎంత చెప్పినా వినలేదు.

ఇక చేసే దేమీలేక రాముడు ఇంటికి తిరిగివచ్చేశాడు. మిత్రులు ఏడిపించటం ప్రారంభించే సరికి చికాకు వేసి, ఒంటరిగా ఎక్కడికో వెళ్ళిపోయాడు. తను నిజంగా రాజభవనం బాగు చెయ్యగలడు. రాత్రి రాక్షసుడు కోసం ముసలమ్మ వండిన జిగురు ఉంటే చాలు! కాని పట్టపగలు రాక్షసుడి ఇంటికి తను వెడితే ఏమి ప్రమాదం వస్తుందో, అని ఒకవంక భయంగానే ఉంది. ఇలా కొంతసేపు ఆలోచించి, ఆలోచించి చివరకొక నిర్ణయానికి వచ్చేశాడు— ఏమైనాసరే సాహసించి, జిగురు తీసుకువచ్చి స్ఫటికహార్మ్యం మరమ్మత్తు చెయ్యాలని.

(సశేషం)



అంతగా అయితే మీరు మళ్లీ రండి—తర్వాత నేను వెడతాను ''

''సరే అయితే నేను మళ్లీవస్తా పోలయ్యా!' అని చెప్పి నరసింహప్ప ఇవతళ్లకు వచ్చాడు

పోలయ్య స్పృహలేకుండా పడిపోవడం దగ్గరి నుంచి జరిగిందంతా చెప్పాడు రాజారావు

''దొరవారు ఎంతమంచివారు'' అన్నాడు పోలయ్య

పోలయ్య ఏదో చెప్పబోయి సిగ్గుపడ్డాడు

''రాత్రే శారదకు వెలిగ్రాం ఇప్పించాను—వెంఠనే బయలుదేరిరమ్మని'' అన్నాడు రాజారావు

పదిగంటలయ్యేప్పటికి ఇందిరా, భాస్కరంలు పోలయ్యను చూడటానికి వచ్చారు

''ఎంతపని జరిగింది పోలయ్యన్నా'' అని అంటుంటే ఇందిర కళ్లు చెమర్చాయి

''అమ్మాయిగారికి నామీద ఎంత దయ'' అన్నాడు పోలయ్య

''అదుగో—మళ్ళీ నన్ను గారూ—గీరూ అంటున్నావు—పోనీగదా చూద్దామనివస్తే'' అంది ఇందిర

''సర్లే—మా పెద్ద చెల్లాయికి నేనంటే ఎంతో జాలి'' అన్నాడు

''ఆఁ . అదీ అలా అన్నావు . . . . బాగుంది ''

భాస్కరం, రాజారావులు నవ్వుకున్నారు

''ఏమండోయ్ మరదిగారూ, భోజనానికి ఏ హొటలుకో పోయేరుగనుక—మా ఇంటికే రావాలి సుమా!'' అంది ఇందిర రాజారావుతో

''ఓయ్—అప్పుడే మరదిగారనేస్తున్నావ్ . . . . మీనాన్నవింటే పీక నులిమేస్తాడు జాగ్రత్త . . . . అన్నాడు భాస్కరం

''ఆరోజులు పోయాయండోయ్—ఇంజనీరు గారూ . ఇందాక మానాన్న వీరిని గురించి ఒకటే పొగడటం . . అది సర్లేగానీ శారదకు టెలిగ్రాం ఇవ్వకపోయారా?'' పోలయ్యవంక చూసి నవ్వుతూఅంది ఇందిర

ఇందిర ధోరణికి ఆశ్చర్యపడుతున్న రాజారావు వెంటనే సర్దుకుని ''నీవూ, మీ పోలయ్యన్నా ఆ మాటఅంటారని తెలిసే రాత్రే ఆపని చేశాను. సాయంత్రానికల్లా వచ్చేసెయ్యదూ ఆమె'' అన్నాడు రాజారావు

ఇంతలో అక్కడకు రాత్రికార్లో రాజారావుతో పాటు వచ్చిన ఇద్దరు ఆసాములు వచ్చారు

''అమ్మయ్య . ఆ భగవంతుడి దయవల్ల పోలయ్య దక్కాడు'' అన్నారు

*   *   *

సాయంత్రానికి ఇంకాస్త మెుపిక వచ్చింది పోలయ్యకు డాక్టరు కదలడానికి వీల్లేదన్నాడుగాని, లేకపోతే లేచికూర్చునేవాడేమో!

''మీరు స్టేషనుకు వెళ్లరూ, శారదను తీసుకురావడానికి'' రాజారావుతో అన్నాడు నరసింహప్ప

''అవును వెళ్లాలి'' అంటూ లేచాడు రాజారావు

''కార్లోవెళ్ళండి . కాని ఎట్లా, డ్రైవరు లేడుగా'' అన్నాడు నరసింహప్ప

''మాకారు డ్రైవరున్నాడుగా. . . ఏమండీ....

ఆదర్శాలు–అనురాగాలు

(23-వ పేజీ తరువాయి)

ఇప్పుడు మరెక్కడకూ వెళ్లక్కరలేదుగా'' భాస్కరంతో అంది ఇందిర

''ఇప్పుడేం పనిలేదులే''

''అయితే నేనూ, రాజారావుగారూ స్టేషనుకు వెళ్ళొస్తాం'' అంది ఇందిర

ఇందిరా, రాజారావులు కారులో నాంపల్లి స్టేషనుకు బయలుదేరారు

''నేను ఇప్పుడేవస్తా మామగారూ—అలా వెళ్ళి'' అంటూ భాస్కరం గదిలోంచి ఇవతలకు వచ్చాడు

పోలయ్య దగ్గర నరసింహప్పగారొక్కరే మిగిలిపోయారు ఏదో చెప్పాలన్న కుతూహలంతో ఆయన పోలయ్య ముఖంలోకి తేరిపారాచూస్తున్నాడు కాని నోరు రావడంలేదు చివరకు గొంతు పెకల్చుకొని ''బాబూ!'' అన్నాడు

భార్య:- ''ఏమండోయ్ ఇలారండి. అబ్బబ్బా.. ఈ తేలును కాస్త చంపేద్దురుగాని'' అని అంది.

భర్త:- ''ఆ. ఆ ... తేలా! అయితే ఎవరినైనా మగాడ్ని పిలుస్తానుండవే'' అన్నాడు కంగారుగా.

భార్య:- (ఆశ్చర్యంగా) ఏమండీ మీరు మగాళ్లుకాదా ఏమిటి కొంపదీసి.

భర్త:- (దీనంగా) కాకేమే, నిన్ననేగా నేను మీసాలంతీసేసింది.

జి. పరుస వేదీశ్వర రావు (నిజామాబాదు)

''ఏమిటి దొరవారూ!'' అన్నాడు పోలయ్య

''నన్ను దొరవారూ అని పిలవద్దు నన్ను నన్ను . నేను . '' మాటలు తడబడ్డాయి నరసింహప్పకు ఆయన ధోరణి పోలయ్యకేమీ అర్థంకాలేదు ''ఏమిటి చెబుదామనుకుంటున్నాడు? మాటలెందుకు తడబడుతున్నాయి ఈయనకు'' అనుకున్నాడు పోలయ్య

''ఉహూఁ తను చెప్పలేడు చెప్పకూడదు . చెప్తే ఏమనుకుంటాడో? . ఎంత బాధపడతాడో తనను ఉత్త కామాంధుడిగా, దగాకోరుగా—మోసకారిగా భావిస్తాడేమో? తను చులకనై పోతాడు. . . . .'' అనుకుంటున్నాడు నరసింహప్ప

''ఏమిటి దొరవారూ . . . సందేహిస్తారేం....

నేను మీకు కొత్త వాడినా? . . . బాబు ఇన్నాళ్లు తెలిసినప్పటినుంచి మీ కళ్ళముందు తిరుగుతున్నవాడిని . మీ కొడుకులాంటివాడిని . . . చెప్పండి దొరవారూ . . '' అన్నాడు పోలయ్య.

ఇంతలో అక్కడకు నరసింహప్ప పెద్దకొడుకు ప్రసాదు వచ్చాడు

''ఏంలేదుపోలయ్యా ఏమీలేదు . . .'' అన్నాడు నరసింహప్ప

''దొరవారు ఏదో చెప్పటానికి అభిమానపడుతున్నారు'' అనుకున్నాడు పోలయ్య

ప్రసాదు పోలయ్యను పరామర్శించాడు

మరికొంతసేపటిలో ఇందిరా, రాజారావులు, శారద ఆమె తండ్రితో గదిలోకి వచ్చారు

''ఏంనాయనా ఎలాఉంది ?'' అని పోలయ్యను ప్రశ్నించాడు శారద తండ్రి

''కాస్త కులాసాగానేఉందండీ రాజారావు గారూ, మా దొరవారూ లేకపోతే నాగతేమయ్యేదో!'' అన్నాగాడు పోలయ్య

పోలయ్యను చూడగానే శారద కళ్లల్లో నీళ్ళు తిరిగాయి

ఇందిర బయటకు వచ్చింది రాజారావు బయటకు వచ్చాడు అతనితోపాటు మిగతావాళ్లు కూడా ఏదో సాకుతో ఇవతలకు వచ్చారు.

శారద పోలయ్యకు దగ్గరగా వెళ్ళింది.

''టెలిగ్రాం అందగానే హడలిపోయాను . . . మనస్సులోనే వెయ్యిదేవుళ్ళకు మొక్కుకున్నాను'' అంది శారద

''శారదా!'' అంటూ పోలయ్య ఆమె చేతిని తన చేతుల్లోకి తీసుకున్నాడు

''ఇప్పుడేం బాధలేదుకదా ?'' అంది శారద

''అప్పుడే తగ్గుతుందా . ఆపరేషన్ జరిగింది ఇక ప్రమాదమేం లేదన్నాడు డాక్టరు ''

ఇంతలో ఇందిర గదిలోకివచ్చి, ''అయినట్టే లెక్క . . మనస్సులు కలిశాక మంగళసూత్రం పడినట్టే . . ఇక అదిమాత్రం ఎంత కాలంలే .. పోలయ్యన్న ఆసుపత్రినుంచి రాగానే'' అంది

''నాకు మంగళసూత్రం వేయించాలని చూస్తున్నావుకాని, మీ చెల్లాయి మాటేమిటి?''

''అదీ జరుగుతుంది. చూస్తూఉండు''

లోపలకు అడుగుపెడుతున్న నరసింహప్ప వాళ్లిద్దరి మాటలూవిని లోలోపలే నవ్వుకున్నారు

*   *   *

జరిగితే ఒకదాని వెంబడి ఒకటి అన్నీ శుభాలే జరుగుతాయి లేకపోతే అన్నీ కష్టాలే! పది హేను రోజుల్లో పోలయ్య మామూలు మనిషి అయ్యాడు.

ఆ నియోజకవర్గంనుండి నరసింహప్ప, పోలయ్యలు ఎన్నికైనట్లు, చలమయ్యకు, రాజయ్యకు డిపాజిట్టు పోయినట్టు ప్రకటించబడింది ఎన్నికల ఫలితాలు ప్రకటించబడిన నాలుగు రోజుల్లోనే పత్రికలో ఆంధ్రా మెట్రిక్ పరీక్షా ఫలితాలు కూడా ప్రచురించారు పోలయ్య, శారద, ఇందిర ముగ్గురూ ప్యాసయ్యారు లలిత ఫలితాలు ఇంకా తెలియలేదు

పోలయ్యకంటే ఎక్కువగా సంతోషించింది రాజారావూ, నరసింహప్పలు

ఎన్నికలలో గెలవకపోగా డిపాజిట్ కూడా

పోవడం చలమయ్యకు గొప్ప పరాభవంగాతోచింది సిగ్గుతో ఇంట్లోంచి బయటకు రావడంలేదు అన్నిటికంటే చలమయ్యను కుంగదీసింది అలివేణి వెళ్ళిపోతానని పట్టుపట్టడం

రాజారావు హైదరాబాదు వెళ్ళినప్పుడు తెలిసిన వారితోచెప్పి అలివేణికి ఒక బాలికల ఉన్నత పాఠశాలలో సంగీతం బోధించే ఉపాధ్యాయినిగా ఏర్పాటు చేశాడు తనకు తెలిసిన ఇద్దరు ఆఫీసర్ల అమ్మాయిలకు సంగీతం ట్యూషన్లు కూడా అలివేణికి కుదిర్చాడు "ఈమాట ఏబైతో నీవు స్వతంత్రంగా జీవితం గడువవచ్చు అలివేణి!" అని రాజారావు చెప్పేటప్పటికి ఆమె ఎంతో సంతోషించింది "మీ ఋణం ఎలా తీర్చుకోవాలో తెలియకుండాఉంది" అంది

"ఇందులో నేను చేసిందల్లా ఒక్కమాట సహాయమే నీకు విద్యవుంది .. అది లేకపోతే నేనేమీ చేయలేకపోయేవాడినేమో !" అన్నాడు రాజారావు

కాని అలివేణిని వెళ్ళవద్దని చలమయ్య ప్రాధేయపడుతున్నాడు "ఎన్నికల్లో వోడిపోవడంతో నాకు సగం మతిపోయింది నీవు కూడా వెళ్ళిపోతే నేను భరించలేను. నీకు ఇక్కడ ఏమి తక్కువైందని? కావాలంటే నీ పేర కొంతభూమి వ్రాసిస్తాను అలివేణీ!" అన్నాడు చలమయ్య

"ఇక మీతో ఉండలేను మీతోనేగాదు . . . ఇంకెవరితోనూ ఇలా గడపలేను ఈ జీవితంలో నాకు ఆనందంలేదు తృప్తి అంతకంటేలేదు స్త్రీలందరిలాగా ఒకరికి భార్యనై, బ్రతికే అదృష్టానికి నే నీ జన్మలో నోచుకోలేదు అందుకని స్వతంత్రంగా జీవించాలనుకున్నాను ఇప్పుడు వచ్చిన ఈ అవకాశాన్ని జారవిడుచుకోలేను" అంది అలివేణి

"ప్రతిదీ చేతులారా చేసుకోడం, అనుభవించడంగా ఉంది నాపని రాజారావును బుట్టలో వేసుకోమని చెప్పడం నాది బుద్ధితక్కువైంది అతని వలలోఎడిపోయావు అతణ్ణి మరగి నన్ను మోసం చేస్తున్నావు" అనూయవట్టలేక అన్నాడు చలమయ్య

"మీరనుకున్నంత నైచ్యానికి ఆయనా, నేనూ కూడా పాల్పడలేదు భగవంతుడు మావైపున్నాడు లేకపోతే మీరనుకున్నంత జరిగేదేమో! నేనే ఆయన్ను వేడుకున్నాను—స్వతంత్రంగా జీవించడానికి ఉపాధి కల్పించమని ఆయన నా కోరిక మన్నించారు" అంది అలివేణి

అలివేణిని నిర్బంధించలేకపోయాడు చలమయ్య అనుభవంలో తానేదీ జయించలేనని తెలుసుకున్నాడు "ఇక అలివేణిని నిర్బంధిస్తేమటుకు ఆగుతుందా, ఇష్టం లేనప్పుడు" అనుకున్నాడు

ఆరోజే అలివేణి వెళ్ళిపోయింది—ముందు తల్లి దగ్గరకు వెళ్ళి అక్కడినుంచి హైదరాబాదు వెడతానని

"నీకేం అవసరంవచ్చినా నాకు ఉత్తరం వ్రాయి అలివేణీ" అన్నాడు చలమయ్య

"బహుశ ఇంక మీ అవసరమేమీ నాకు ఉండదనుకుంటా" అంది అలివేణి

అలివేణి విష్క్రమణంతో చలమయ్య మానసికంగా పూర్తిగా క్రుంగిపోయాడు ఇల్లు కదలడంలేదు "కరణం, రంగపాండు కూడా రావడం మానివేశారే—కబురు పంపినా" అనుకున్నాడు అవును .ఎందుకు వస్తారు ? . . తనకు పరపతి ఏముందని ? ఆస్తి కూడా హారతి కర్పూరంలా చాలామటుకు హరించుకుపోయింది .. ఎన్నికలలో నిలబడటం కూడా ఒకవిధంగా జూదం వంటిదేమో ? . . ఈ ఎన్నికల పేరుతో ముందు ముందునుంచే ఎంత డబ్బు తగలేశాడు తను? తన దగ్గర ఒడుపుకోవలసినంతమటుకు ఒడువుకున్నారు కరణం, రంగపాండులు . ఇంక నాతో పనేముంది వాళ్లకు" అని విచారించాడు

చలమయ్య కాలుకాలిన పిల్లిల్లా ఇంట్లోనుంచి బాల్కనీలోకి, బాల్కనీలోంచి ఇంట్లోకి తిరుగుతున్నాడు బాల్కనీలోకిరాగానే రాజారావు మెట్లమీద కనిపించాడు. "ఎందుకు వస్తున్నాడితను ?... అలివేణి లేదని తెలుసుగా" అనుకున్నాడు "తనతో రాజారావుకేంపనిలేదే" అనుకుంటూవచ్చి కూర్చు

మల్లన్న:-ఏరా అబ్బీ! ఒకరి మీద ఒకరు కూర్చుని వెళ్లుతున్నారు?

తిమ్మన్న:-ఏమీ లేదురా! మా యజమాని సోమిగాడి యింటికి ఒకరి మీద ఒకరు వెళ్లితేగాని బాకీ యిచ్చేటట్లు లేదన్నాడు. అందుకే ఇలా వెళ్లుతున్నాము.

జి. వి. శ్రీధర్ (మద్రాసు)

న్నాడు ఇంతలో రాజారావు లోపలకువచ్చి "నమస్కారం చలమయ్యగారూ" అన్నాడు

"పో వెళ్ళిపో నన్ను సర్వనాశనం చేశావు నా అలివేణినీ—నన్నూ దూరం చేశావు" గొంతు బొంగురుపోయేట్టు అరిచాడు చలమయ్య

"ఊరికే ఆవేశపడకండి చలమయ్యగారూ మీకు కులాసాగాలేదని తెలిసివచ్చాను అలివేణి వెళ్ళిపోతే ఎందుకంత బాధపడతారు ? ఆమెమీదచూపిన ప్రేమ ఒక్కనాడైనా మీ భార్యమీద చూపించారా ? ఆమెకూ, పిల్లలకూ లేదనకుండా ఇంతతిండివేస్తే చాలనుకున్నారా ? అలివేణి వ్యామోహంలోపడి మీ రెప్పుడైనా ఈ సత్యాన్ని వూహించగలిగారా ? కనీసం వాళ్లను గురించి ఆలోచించారా ?" అని రాజారావు అంటుంటే ఒక్కొక్కమాటే వాడి బాణాల్లా చలమయ్య హృదయంలో నాటుకుపోతున్నాయి.

"అలివేణిని మరచిపొండి . . ఆమెమీది వ్యామోహం ఇల్లాలిమీద పెంచుకోండి ఆమెమీద చూపే వాత్సల్యం మీ పిల్లలమీద చూపండి . జయాపజయాలు దైవాధీనమని మీకు తెలియందికాదు రాజకీయాలలో ఒకరిది పైచెయ్యికావడం సహజం ఎన్నికలలో ఓడిపోయామని విచారపడతారెందుకు? ఎవరో ఒకరు గెలవడం, ఓడడం ఖాయం గెలిచినవారికి సంతోషంగా మీరు చేయూతనివ్వాలి ఊరి బాగోగుల విషయంలో మీకూ బాధ్యత ఉంది పౌరులైనందుకు ప్రేమించడంలో ఉన్నంత ఆనందం కక్షలు పెంచుకోడంలో ఉండదు చలమయ్యగారూ" అని రాజారావు అంటుంటే అతన్ని ప్రతివాక్యంలో ఎంతో సత్యం ఉన్నట్టు అనిపించింది చలమయ్యకు

"మనచుట్టూఉన్న వాతావరణం చూచుకోవాలి. ఆశ్రయించుకున్నవారి మనస్తత్వాలు గుర్తించాలి. మీరెప్పుడూ కరణం, రంగపాండు చెప్పిన సలహాలు గ్రుడ్డిగా పాటించారేకాని, వాటివల్ల ఏర్పడే ఫలితాలను ఆలోచించలేకపోయారు అసలువాళ్లు మీకు ఆలోచించే అవకాశంకూడా ఇచ్చిఉండరు.

"నరసింహప్పగారు మీకు పరాయివారుకాదే! ఆయన్ను మీరు అర్థం చేసుకోలేకపోయారు పైగా ఆయనను అవమానపరచడానికి నాకూ, ఇందిరకూ సంబంధం కల్పించి ప్రచారం లేవదీశారు దానివల్ల జరిగే పరిణామాలు మీరు ఆలోచించలేకపోయారు. అదృష్టవశాత్తు అది చిలికి చిలికి గాలివాన కాలేదు కాని, లేకపోతే ఇందిర కాపురం ఏమయ్యేది?"

చలమయ్య సోఫాలోంచి లేచాడు "రాజారావుగారూ! . చచ్చినపామును ఇంకా చంపకండి!" అంటూ రాజారావు చేతులు పుచ్చుకున్నాడు

"చలమయ్యగారూ మీరు మానసికంగా బాధపడుతుంటే చూడలేకపోయాను మానసికబాధ చిత్రవధలాంటిది దానినుంచి కాపాడడానికి యథాశక్తి ప్రయత్నిద్దామని వచ్చాను . నా ప్రయత్నం ఫలించింది రేపు సాయంత్రం హైస్కూలులో నరసింహప్పగారికి, పోలయ్యకు వాళ్ళ గౌరవార్థం విందు ఏర్పాటు చేశారు మీరు కూడా రావాలి" అన్నాడు రాజారావు

"నేనా . నేను వాళ్ళకు చేసిన అపరాధాలు మరచిపోతారా? . వాళ్ళకు నాముఖం ఎలా చూపను " అన్నాడు చలమయ్య

"పశ్చాత్తాపానికిమించిన శిక్ష మరోటిలేదు చలమయ్యగారూ గతం మరచిపొండి . పాత విద్వేషాలు, కక్షలూ విస్మరించండి . మీరంతా ఒకవూరివాళ్ళ నేను ఈ వూళ్లోనే పుట్టినా పైవూరివాడి క్రిందనే లెక్క నరసింహప్పగారూ మీరూ ఒక్కటవ్వాలి మీ రిద్దరూ పోలయ్యకు అండదండ లివ్వాలి"

"మీరు అలా లనకండి రాజారావుగారూ . ఊరును బాగుపరచడంలో మాకంటే మీరుచూపిన శ్రద్ధే ఎక్కువ" అన్నాడు చలమయ్య

"సరే ఇక నేను వెడతాను రేపు సాయంత్రం వస్తాను మనిద్దరంకలసి విందుకు వెడదాం" అన్నాడు రాజారావు

"ఇంక మీ మాటకు తిరుగులేదు "

రాజారావు వెళ్ళిపోయాడు. (సశేషం)

బుచ్చమ్మరహస్యం

(20-వ పేజీ తరువాయి)

ఎలా వుంటుందో చూడండి!" అన్నాడు మండి పడుతూ.

"ఒరేయ్ రవీ! నీకు తెలియదుగానీ, జోగుల్ని చాలా అద్భుతమైన బుర్రరా చూస్తూవుండు వాడు - ఎటువంటి సలహా ఇస్తాడో!" అన్నాడు సత్యం.

"ఏమైనాసరే, నేను స్వయంగావెళ్ళి పాపా రాయుడుగార్ని అడిగేస్తాను తన కూతుర్నివ్వనంటే, సత్యాగ్రహం ప్రారంభిస్తాను" అన్నాడు రవి

"సరేరా ప్రస్తుతం అదేమార్గం కనిపిస్తోంది మనమంతా కట్టకట్టుకు ఆయనింటికి వెళ్దాం మీ అమ్మాయిని మావాడికిచ్చి పెళ్ళిచేస్తారా, లేదా?' అని అడిగేద్దాం" అన్నాడు సూర్యం

మిత్రబృందం బాదంగీరులు సేవిస్తూ, ఘాటైన ఈ నిర్ణయానికి వచ్చేశారు మర్నాడు ప్రొద్దున్న, పాపారాయుడుగారింటికెళ్ళి, సుజాతను రవి కివ్వదల్చుకున్నాడో లేదో కనుక్కుందామని నిశ్చయించారు.

పాపారాయుడుగారు ఈ దేశంలో రెండే తరగతులున్నాయని నమ్మకం గలవారు జమిందారులూ, రాజులూ, మహారాజులూ ఒక తరగతీ, తక్కినవారంతా ఒక తరగతి మొదటి తరగతివాళ్ళు దర్జాగా వేటా, పార్టీలూ, కులాసా జీవితంతో కాలం గడపాలి రెండవ తరగతివాళ్ళు కష్టించి పనిచేసి ధనార్జన చెయ్యాలి ఆయన కలెక్టర్లకూ, గవర్నర్లకూ, మహారాజులకూ విందులిస్తూ, బ్రిటిష్ హయాంలో దివాన్‌బహద్దరు సంపాదించాడు ప్రస్తుతంలో జమీపోయి రాబడి తగ్గినా, హోదామాత్రం పోగొట్టుకోదల్చుకోలేదు ఇంట్లో నౌకర్లూ, గుమస్తాలూ, పరివారం చాలామంది వుంటారు ఆయన ఆస్తికన్నా, అప్పే ఎక్కువని పుకారుంది సుజాత ఆయనకు ఒక్కర్తే కూతురు. ఇద్దరు కొడుకులు మంచి ఉద్యోగాలలో వున్నారు ఒకాయన జడ్జీ మరొకరు కలెక్టరూ సుజాతకు గొప్ప జమిందారీ సంబంధం తేవాలని. ప్రయత్నంచేసి, ఒక సంబంధం తెచ్చారు పిల్లవాడు అందంగా వుండడు. సుజాతకు నచ్చలేదు.

పాపారాయుడిగారి వుద్దేశంలో సుజాత అభిప్రాయం తీసుకోవలసిన అవసరంలేదు తన మాట ప్రకారం ఆమె వివాహమాడాలి కాని సుజాత ఈ సంబంధానికి విముఖత చూపిస్తోందని తెలిసి ఆయనకు కోపం వచ్చింది ఈ రోజుల్లో పిల్లలు బొత్తిగా పాడైపోతున్నారని ఆయన అభిప్రాయపడ్డారు

అవాళ ప్రొద్దున్న గుమస్తావచ్చి, తనను కలుసుకోవడానికి నలుగురైదుగురు యువకులు వచ్చారనగానే ఆయన చిరాకుపడ్డారు ఎవరో చందాల కోసం వచ్చివుంటారనుకున్నారు తెల్లవారిలేస్తే బోలెడుమంది విరాళాలకోసం వస్తూంటారు అలాంటి వాళ్ళేననుకొని ఆఫీసు గదిలోకి ప్రవేశపెట్టమన్నారు

ఒక అరగంటవేచివున్నాక మిత్రబృందానికి పాపారాయుడుగారి దర్శనమైంది ఆయన వస్తూనే, "మీరు విరాళంకోసం వచ్చారనుకుంటాను" అని అన్నారు తను ప్రతి అంగుళంలో కూడా జమీందారు నన్నభావంతో

"కాదండి వివాహంకోసం వచ్చేమండి."

"సరే అందుకోసం వచ్చినా నా అభ్యంతరంలేదు. నాకు తోచినసాయం చేస్తాను"

"థాంక్స్ మేం మీరు ఒప్పుకోరేమోననుకున్నాం. మావాడు అన్ని విధాల మీ అమ్మాయికి తగిన వాడండి" అన్నాడు సత్యం. పాపారాయుడుగారికి తనకూతురు ప్రస్తావన ఎందుకు వచ్చిందో అర్థంకాలేదు. "మీరు చెప్పేదేదో సరిగ్గా చెప్పండి" అన్నారు కొంచెం చిరాకుగా

"అబ్బే ఏం లేదండి మావాడు మిస్టర్ రవి బి కామ్ (ఫెయిల్డు) మీ అమ్మాయిని చాలా—చాలా ఇదిగా—ప్రేమించాడు" అన్నాడు సూర్యం

"అసలు ప్రేమ గుడ్డిదని అన్నారుకాని, ప్రేమ గుడ్డిదికాదనీ, ఆఖరుకు ప్రేమకు చత్వారం కూడా లేదని, వీళ్ళ ఇద్దరి ప్రేమాచూస్తే తెలుస్తుంది ఈడూ, జోడూ . " అని సూర్యం, రవి,

---

ఒక సెలూన్‌లో గడ్డం గీయడానికి ముందు, గడ్డం కింద పటిక రాస్తున్నాడు మంగలి. గడ్డం చేయించుకోడానికి వచ్చిన వాడు "ఏమిటి తెగకుండనే పటిక రాస్తున్నావు" అన్నాడు. మంగలి:-ముందు జాగర్త ఎందుకైనా మంచిదండి. ఎంతో మంది రోజూ తెగిపోతోందని గోలపెడుతున్నారు.

యాం. యం ఖాన్ (రాజమండ్రి)

సుజాతల ప్రేమ వర్ణించబోతుంటే పాపారాయుడుగారికి కోపం వచ్చింది

"నాన్సెన్సు ఎవడా రవి? నా కూతురివేపు కన్నెత్తి చూడ్డానికివాడికెన్నిగుండెలున్నాయి? పాపారాయుడుతో ప్రేమ కబుర్లాడడానికి వచ్చారా మీరంతా? నాకు అట్టే కోపం తెప్పించకుండా పొండి" అని అరచారు పాపారాయుడుగారు

మిత్రబృందం ఆయన మూర్ఖతకు చాలా విచారించారు ఆయనంతమొండిగా ప్రవర్తిస్తూంటే తాము చేయగలిగిందేమీలేదని అనుకున్నారు

"అయ్యా ! ఇద్దరు ప్రేమికుల్ని విడదీయడం మహాపాపం! మీ అమ్మాయి భవిష్యత్తు గురించి కూడా మీరు ఆలోచించండి" అన్నారు అంతా కలిసి

"మీకు మతులు సరిగావుంటే మీ భవిష్యత్తు గురించి ఆలోచించి ఇక్కడనుంచి వెళ్లిపొండి నాకు కోపంవస్తే ఏం జేస్తానో నాకే తెలియదు నా కూతురు పెళ్లి సంబంధం గురించి మాట్లాడే తాహతైనా మీకులేదు" అన్నాడు పాపారాయుడు గారు ఉగ్రనారసింహావతారం ఎత్తి.

ఆయన చెప్పినదాన్లో కొంత సత్యంవుందనీ, అట్టేసేపువుంటే ఆయన ఏ తుపాకీలాంటిదైనా పట్టుకొని వెంటబడవ్చనీ, యమ్. బి. యమ్. వెంటనే విజయవంతంగా తిరోగమించారు. రవి రూములోకి చేరుకోగానే ఒక్కొక్కరూ నాలుగేసి బాదంగీరులు త్రాగారు

"ఎంతపని జరిగింది! మన యమ్ బి. యమ్ పేరూ, ప్రతిష్ఠ గంగపాలైంది" అని గుండెలు బాదుకున్నాడు గిరి

"నాకు తెలుసురా మనవాడు బొత్తిగా మైకంలో పడిపోయాడు కాస్త ముందూ వెనకా చూసుకొని మరీ ప్రేమించివుంటే ఈ తిప్పలు లేకపోవును" అన్నాడు రహమాన్

"అసలీ పాపారాయుడికి ప్రేమంటే ఏమిటో తెలుసునా? అని నా అనుమానం"

"ఒరేయ్! బ్రదర్స్ నా గురించి మీరుపడ్డ శ్రమకు చాలా కృతజ్ఞుణ్ణి ఇక చేయవలసింది ఒక్కటేవుంది. అది ఏమిటంటే పొటాసియమ్ సైనేడు . . . . "

"ఆఁఆఁ! అంతమాటే. వీల్లేదురా అంటే వీల్లేదు "బ్రతికియుండిన సుఖములు బడయవచ్చునురా" అన్నాడు సత్యం అని "జోగులూ!" అని పిల్చాడు వీళ్ళ సంభాషణంతా ఆలకిస్తున్న జోగులు "ఏంబాబూ?" అంటూ వచ్చాడు

"చూశావా ? ఎటువంటి చిక్కొచ్చిందో !"

"చిత్తం చూశానండి"

"రవి ఏమంటున్నాడో విన్నావా?"

"విన్నానండి"

"అయితే ఏదైనా ఉపాయం ఆలోచించావా?"

"ఆలోచించానండి"

"అయితే వెంటనే చెప్పు"

"రేప్పొద్దునదాకా గడువు కావాలండి"

"సరే" అన్నాడు సత్యం రవి విచారంగా చిన్న చిరునవ్వు నవ్వాడు "సత్యం! ఎందుకూనన్ను మళ్లీ ఆశాపాశంతో బంధిస్తావు ఉపాయాలకి జోగులా దొరికాడు? మనకి ఆ అదృష్టంలేదు సుజాతలాంటి అమ్మాయి నాలాటి నిర్భాగ్యుడికెలా లభిస్తుంది?" అని దీనవదనంతో సిగరెట్టు వెలిగించాడు

మిత్రబృందం అవాళంతా రవిని ఓదారుస్తూనే వున్నారు పాపారాయుడికి అనేక బిరుదులు (పాపాల భైరవుడూ, పాషాణహృదయుడూ, ఇత్యాది) ప్రసాదించారు సుజాత కూడా తెలివిగా ప్రవర్తించటం లేదని వాపోయారు రవి, పక్కమీద పడుకొని దిండులో తల పెట్టుకుని, అంటే మొహం దిండులోకి కూరుకుపోయేట్టు పెట్టేసి, నోటిమాట లేకుండా ఈ ప్రపంచమంతా మిథ్య అనే నిర్ణయానికి వచ్చిన వాడిలా ఆలోచిస్తూ ఆ రోజల్లా గడిపాడు. జోగులు సాయంకాలం తన కవసరంవుందని అయిదు రూపాయలు అడిగి పట్టుకుపోయి మరి రాత్రి రాలేదు మిత్రబృందం రాత్రంతా రవి రూములో, చతుర్ముఖయజ్ఞాన్ని జరిపించారు అంతేకాకుండా సత్యం బజారులో ఒక మాంత్రికుడి దగ్గరికివెళ్ళి "బగళా కవచం" (ఇది ధరించిన సర్వ కోరికలూ

సిద్ధించును) పట్టుకొచ్చి రవి మెడలో కట్టేడు రహీమాన్ ఒక ఫకీరుని ఆశ్రయించి తాయెత్తు తెచ్చియిచ్చాడు. "ఇవన్నీ దేనికిరా?" అని రవి అడిగితే "స్త్రీ వశీకరణానికి" అని చెప్పారు "మీమొహం! మనకు కావలసింది స్త్రీ వశీకరణంకాదురా! పురుష వశీకరణం, పాపారాయుడి అంగీకారం" అని రవి చెప్పగా, రవిని అనవసరంగా మాట్లాడొద్దని, మబ్బరంగా పడుకోమని చెప్పారు

తెల్లవార్లూ పేకాటాడి పండుకొన్నరవికి పొద్దున్న పది గంటలకి జోగులు కాఫీతెచ్చి లేపాక మెలకువ వచ్చి కాఫీ త్రాగాడు కాఫీ తాగాక రవికి తన స్థితి జ్ఞాపకానికి వచ్చింది ఇవాళో, రేపో తను ఈపాడు జీవితాన్ని వదిలిపెట్టెయ్యదల్చుకున్నాడు సుజాతలేని బ్రతుకు అంధకారమయం

"జోగులూ! నా కీ జీవితంమీద విరక్తి పుట్టేసింది"

"అవసరంలేదుబాబూ"

"ఏమిటవసరంలేదు"

"తమరు నేను చెప్పినట్లుచేస్తే, పాపారాయుడు గారు సుజాతమ్మని మీకిచ్చి పెళ్ళి చెయ్యడానికి ఇష్టపడతారు"

"అయితే సరే నువ్వు చెప్పినట్లే చేస్తాను చెప్పు"

"బాబూ ప్రతి మనిషి ఎప్పుడో ఒకప్పుడు పొరపాటు చేస్తాడు కొంత కాలానికి తన తప్పు తెలుసుకొని సిగ్గుపడతాడు తన పొరపాటు వీలైనంత వరకూ బయటపడకుండా వుండాలని కోరతాడు దానికి తగిన ప్రయత్నం చేస్తాడు అది కొంత కాలానికి మాసిపోతుంది ఆ వ్యక్తి నలుగురులో ఘరానాగా బ్రతుకుతాడు ఎప్పుడైనా ఎవరైనా 'నీ పాత చరిత్ర బైటపెడతాం' అని బెదిరిస్తే, వాళ్లను సంతోషపెట్టడానికి ఏపనైనా చేస్తాడు పాపారాయుడు జీవితంలో అటువంటిదేదైనా వుందేమోనని ఈ నాలుగు రోజులబట్టీ కనుక్కోడానికి ప్రయత్నం చేశాను"

రవిలో కొంచెం చురుకుపుట్టింది జోగులు మాటల్లో కొంత నిజం వుందని గ్రహించాడు ఆతృతగా "ఏదైనావుందా?" అని అడిగాడు

"ఉంది దానిని 'బుచ్చమ్మ రహస్యం' అని పిలవచ్చు దానికి సంబంధించిన ఫోటో కూడా ఒకటి సంపాదించాను మీరు ఆయనతో 'బుచ్చమ్మ రహస్యం, నాకు తెలుసు ఫోటో కూడా వుంది మీ అమ్మాయిని నాకిచ్చి పెళ్లిచెయ్యకపోతే పేపర్లో వేయిస్తాను' అని అనండి"

"దాంతో లొంగుతాడంటావ్?"

"తప్పకుండా"

"అయితే ఏమిటా రహస్యం"

"మీతో ఇప్పుడు చెప్పడానికి వీల్లేదు మీరు తెలుసునంటేచాలు ఆయన లొంగుతాడు"

రవి ఆలోచించాడు జోగులు మాటల్ని నమ్ముకుంటే తను నెగ్గుతాడా? అని సందేహం కలిగింది అయినా సుజాతకోసం తను ఏమైనా చేయాలి వెంటనే స్నానంచేసి బట్టలు వేసుకొని పాపారాయుడి గారింటికెళ్లాడు

పాపారాయుడుగారు ఆఫీసుగదిలో కూచొని గుమస్తాతో మాట్లాడుతున్నారు రవి సరాసరి ఆయనకెదురుగుండావున్న కుర్చీ దగ్గరకువెళ్ళి కూర్చున్నాడు పాపారాయుడుగారు అతనివేపు చిరాకుగా చూశారు

రవి, "నేను మీతో ఒక ముఖ్య విషయం మాట్లాడడానికి వచ్చాను మీతో ఏకాంతంగా మాట్లాడాలి" గుమస్తా గదిలోంచి వెళ్ళిపోయాడు

పాపారాయుడుగారు "నువ్వు చెప్పే విషయం నాకు తెలుసు . . ."

"మీకు తెలియదు మీకు తెలిసిన విషయమల్లా సుజాతా నేనూ ప్రేమించుకొన్నా, మా వివాహం జరగడానికి వీల్లేదని కాని మీరు అంగీకరించకపోతే నేను చెప్పదల్చుకున్నదేమిటంటే—'బుచ్చమ్మ రహస్యం' నాకు తెలుసు ఫోటో కూడా సంపాదించాను వెంటనే పేపర్లో ఫోటోతోసహా వేయిస్తాను

"ఆ!" అని నిర్ఘాంతపోయారు పాపారాయుడుగారు ఆయన వేటాడినప్పుడు పులిని, తుపాకితో కొట్టి, అది చచ్చిందనుకొని దగ్గరకువెళ్తే, అది పడుకొనివున్నదల్లా హఠాత్తుగాలేచి మీదపడినా, పాపారాయుడుగారు అంత ఆశ్చర్యపోయివుండరు "నీకెలా తెలుసు?" అన్నారు మెల్లిగా.

తండ్రి:(ఒక పెద్ద ఆఫీసరును చూపించి కొడుకుతో), ఏరా! నీవు అంత వాడివి కావాలి మరి.

కొడుకు:- మరినన్ను పెద్ద గానీ, నేనూ అంత వాడి నవుతా.

బి. జయరాం (తెనాలి)

"నేను అదృష్టవశాత్తూ ఈ రహస్యం కనుక్కొన్నాను వెంటనే మీరు మీ అభిప్రాయమేమిటో తెలియచెయ్యండి" అన్నాడు రవి గర్వంగా

పాపారాయుడుగారిమీద రవి ప్రయోగించిన అస్త్రం, రవి ఆశించినదానికన్నా ఎక్కువగా పనిచేసింది ఆయన పది నిముషాలు ఏమీ మాట్లాడలేదు తరువాత, "నీకేమాత్రం ఆస్తివుంది?" అని అడిగారు

"పది లక్షలదాకా వుంటుందనుకొంటాను పూర్తి వివరాలు మా నాన్నను కనుక్కొని చెబుతాను"

"సరే సుజాతను నీ కివ్వడానికి నాకేమీ అభ్యంతరంలేదు ఈ రహస్యం ఎవరికీ తెలియనివ్వనని వాగ్దానమిస్తావా" అన్నారు ప్రాధేయపడుతూ పాపారాయుడుగారు

"తప్పకుండా!" అన్నాడు రవి పట్టలేని ఆనందంతో అంతతో వూరుకోకుండా వెంటనే మేడమీదకివెళ్ళి "సుజాతా, మన వివాహానికి మీ నాన్నగారు ఒప్పుకున్నారు" అని సుజాతతో చెప్పేశాడు సుజాత కూడా ఆనందంతో పొంగిపోయింది

ఇంతలో పాపారాయుడుగారు "రవీ" అని పిల్చి, రవి రాగానే "చూడు సుజాతతో కూడా ఈ విషయం చెప్పవద్దు" అని హెచ్చరించి, "మీ నాన్నగారిని పిలిపిస్తే, నేను ఆయనతో మాట్లాడతాను" అని అన్నారు.

రవి తండ్రికి కబురు పంపడానికి వెంటనే రూముకువెళ్లాడు మిత్రబృందం ఈ సంతోషవర్త వినగానే రవిని కావలించుకొని, కుర్చీలో కూచోబెట్టి కుర్చీని తమ భుజాలమీదమోస్తూ, రూముచుట్టూ వూరేగించారు రవి బాగా గోలపెట్టాక కుర్చీ క్రింద దించారు

మిత్రబృందానికి రవి ఆనాడు మంచి డిన్నరు పార్టీ ఏర్పాటు చేశాడు సినిమా, పేకాటా మొదలైన కార్యక్రమాలు వరసగా జరిగిపోయాయి. రాత్రి అంతా ఇళ్లకువెళ్ళిపోయారు జోగులు రవి పక్క వేస్తూండగా రవి, "జోగులూ, నువ్వు చేసిన ఉపకారంమర్చిపోలేను" అన్నాడు

"మీరు సుఖంగా వుండడమే నాకు కావాలి"

"జోగులూ! 'బుచ్చమ్మ రహస్యం' అంటే ఏమిటి?"

"ఏమీలేదు బాబూ పాపరాయుడుగారు మొదట జమీందారుకాదు నూనూగు మీసాలు ముదరకముందు నాటకాల్లో ఆడవేషాలు వేసేవారు ఆ సమయంలో ఒకసారి కన్యాశుల్కంలో బుచ్చమ్మ వేసి, నటకులంతా కలిసి ఫోటో తీయించుకున్నారు వేషాల్తో. తరువాత ఆయన్ని పెంపకం చేసుకోడం వల్లజమిందారయ్యారు తను నాటకాల్లో ఆడవేషాలు వేసిన విషయం ఎవరికైనా తెలుస్తే తన జమీందారీ గౌరవానికి భంగం అని ఆయన వుద్దేశం అందుకని అప్పటివేషం రహస్యం తెలిసిన వాళ్లంటే, ఆయనకు అమితభయం ఈ వూళ్ళో ఎవరికీ ఈ సంగతి తెలియదు"

"నీకెలా తెలిసింది?"

"ఆ నాటకంలోనే వెంకట్రామయ్యగారనే ఆయన గిరీశం పాత్ర వేశారు ఆయన రిటైరై రెండేళ్ల క్రితం ఈ వూరొచ్చారు ఆయన రాగానే పాపారాయుడుగారు ఆయన్ని కలుసుకొని, ఈ విషయం ఈ వూర్లో ఎవరితో అనొద్దని ప్రమాణం చేయించుకున్నారట ఆయన దగ్గర రామయ్యని, చిన్నప్పటినుంచీ పని చేస్తున్న నౌకరున్నాడు. వాడు నాకు దూరపు బంధువు వాణ్ణి మంచి చేసుకుని ఈ విషయం లాగాను వాడి కీ విషయమంతా తెలుసు నిన్న మీ దగ్గర్నుంచి పట్టికెళ్ళిన అయిదు రూపాయలూ వాడికిచ్చి, వెంకట్రామయ్యగారింట్లో పాత ఫోటోలన్నీ వెతికించి, మనకు కావలసింది తీయించాను"

"ముందే ఈ విషయం నాకెందుకు చెప్పలేదూ?"

"ముందే చెప్తే, దీనిలో ఇంత శక్తివుందని మీరు నమ్మరు పాపారాయుడు దీనికి లొంగుతాడా? అని సందేహిస్తారు అందుకని నేను చెప్పలేదు"

"జోగులూ! నీ తెలివి అద్భుతం నువ్వు జీనియస్‌వి నువ్వు చెప్పినట్టు రేపటినుంచి మీసం పెంచేస్తాను ఏమంటావు?

"చిత్తం మీసంవుంటే మీకు అందంబాబూ."

"రైట్"

రవి తను తీయదల్చుకున్న మొదటి పిక్చరుకి "బుచ్చమ్మ రహస్యం" అని పేరు పెట్టాలని నిశ్చయించి పక్కమీద పడుకొని నిద్రపోయాడు ★

అనుకున్నది . . .

(17వ పేజీ తరువాయి)

'ఛా, అదేమిటే అలా ఇదవుతావు దంతబొమ్మలా వుంది దానికి పెళ్ళికాకపోతే యింకెవరికౌతుందే!—మరీనూ' అంది అమ్మ ఔదార్యంగా

'రాజుకేమైనా సంబంధాలొస్తున్నాయా అత్తా' అని వదిన సందేహమూ ఆశా కలిపి అడిగింది

'అదేమిటే పిచ్చిదానా—రమ పుట్టిన దగ్గిర్నుంచీ వాడికే యిస్తామని అంటున్నారుగదే!

'అవునత్తా నేను మరిచేపోయేనూ' అంది ఒదిన.

ఈ సంభాషణఅంతా చెవులారావిని మనసారా నిట్టూర్చాడు తను

అమ్మతో చెబుదామని నోటిదాకా వస్తుంది. ఏదో ఘోష నోరుపెకిలి మాటరాదు అలాగే విషయం మరుగునపడిపోయింది

అమ్మకి నయమవగానే వదినా, రేణూ వెళ్లారు.

ఆ ముందురోజున రేణుతో మాట్లాడాలని అనిపించింది తనకి వెయ్యి గ్రంథాల వాఙ్మయం తనూ, రేణూ మాట్లాడుకోవాలని మనసు తొందర పెట్టింది

'మంచినీళ్లు పంపించమ్మా—!' అని మేడమీదినించి కేకపెట్టాడు తను

వదిన మడిగట్టుకుంది రేణు తప్ప ఎవరూలేరు పంపడానికి గమనిస్తూనే ఉన్నడు తను

'కిందికొచ్చితాగరా ఒదిన మడిగట్టుకుంది'

'రేణూ లేదుటమ్మా అక్కడ?'

'దాని కసలే బిడియం రేణూ బావకి మంచినీళ్లట పట్టిగెళ్లమ్మా—' లని వినిపించింది.

రేణు మంచినీళ్లు తెచ్చింది

'రేణూ!'

'ఊఁ'

'రేపు వెళ్ళిపోతారు గాబోలు—'

'ఊఁ'

'నన్ను మర్చిపోతావా మీవూరు వెళితే?'

'నీళ్లకోసం కాదన్నమాట—పారబోసెయ్యనా?'

'ఒద్దొద్దు' నీళ్లు తాగాడు తను '—ఎందుకలా చిరాకుపడతావు?—నేను మంచివాణ్నికాదా?'

'వెళ్లాలి నేను—'

'నిన్నో ముఖ్యమైన ప్రశ్న అడుగుదామని పిల్చేను'

'అడుగు—!'

'నన్ను పెళ్ళాడుతావా?'

'హు!'

'అలాకాదు రేణూ నువ్వు సరేనంటే అమ్మకి నచ్చజెపుతాను అమ్మకి ఇష్టంలేకపోయినా చేసుకుంటాను కూడాను'

రేణు భయపడింది ఎందుకో ఆమె కళ్లు చూస్తే తన సాహసం చల్లారుతుందా అనిపించింది

'మీకు పుణ్యముంటుంది అలాటి మాట్లనకండి'

'నే నన్నదాల్లో తప్పేమీలేదే! నేను పెళ్లే అన్నాను'

'అంతా మనిష్టమేనా ఏమిటి?'

'ఆహా మనిష్టమే నేను చేసుకుంటాను గనకే అడిగేను నీకిష్టంలేదా?'

'మీ యిష్టం, నాయిష్టమేగాదు. పెద్దల అనుమతీ, ఆశీస్సూ వుండాలి.'

'అబ్బో మూగదానివనుకున్నాను బాగా మాట్లాడతావే ఇన్ని తెలుసా నీకు?'

'అన్నీ తెలుసు—'

'ఎందుకంత కఠినంగా మాట్లాడతావు? ఆగోడవేపు చూసి మాట్లాడతావేం? నేనా గోడపాటి చెయ్యనా? ఇటు తిరిగి మాట్లాడవూ?'

'నాకన్నా అన్ని విధాలా తగిన మనిషి వేరేవుంది మీకు నన్ను పరిహాసం చెయ్యడం చాలించండి ఈ పాటికి' అంటూ వెళ్లింది రేణు

రేణు రమ గురించి అన్నమాట అవి

రేణూ వదినా ఉండగా తమ పొరుగున ఒక దారుణం జరిగింది

'రావు' అంటారు వెంకటేశ్వర్రావుని, పొరుగున ఉండేవాడు వాళ్లచెల్లెలు శశి ఎవరో ఎలాగో శశితో స్నేహం చేసుకున్నారు

శశి నమ్మిందతన్ని

నమ్మకాన్ని బలిఇచ్చి వంచనచేశా డతను

శశి మూడోనెల గర్భంతో ఆత్మహత్య చేసుకుంది

ప్రాణం పోతూవుంటే నూతిలోంచి తీశా రామెను

ఆఖరుక్షణంలో కూడా వంచకుని పేరు చెప్పలేదు శశి

'ఇద్దర్ని చంపుతున్నాను నన్నూ, నా బిడ్డనీ మూడో మనిషిని కూడా చంపడం అన్యాయం నావల్లకాదు' అంటూ ప్రాణాలు విడిచింది శశి

ఒకరురోజున—రేణూ వదినా మధ్యాహ్నం బండికి వెళతారు ఆ ఉదయం తనకి రేణుతో మాటాడాలని మళ్లీ అనిపించింది

రేణుతో మాట్లాడాలని అనిపించని దెప్పుడు? ఆస్వరం మధురం ఆదర్శనం స్మరణీయం ఆ చెలువం చిత్రం ఆ ఆకృతే ఒక శిల్పం

టిఫినువేళకి ఉదయం మేడెక్కి కూచున్నాడు తను ఎన్ని కేకలు వేసినా 'ఇక్కడున్నా'నని తప్ప వేరే జవాబులేదు

రేణు ప్లేటూ, గ్లాసూ తెచ్చింది బల్లమీద పెట్టి వరండాలోకెళ్ళినుంచుంది తనకి టిఫిన్ తినాలనిపించలేదు

'లోనికి రా రేణూ'

'రాను'

'ఏమిటి చూస్తున్నా వక్కడ?'

'ఏమీలేదు మేడలు ఇంత ఎత్తుగా ఎందుక్కడతారు అని చూస్తున్నాను'

'ఏమిటో నీ సమాధానాలూ నువ్వూ ఎక్కడో పంజరాల్లాగా—'

'టిఫిన్ చల్లారుతుంది'

'నేనంటే నీకు అసహ్యమా రేణూ? దూరంగా వెళతావేం?'

'   '

'పోనీ భయమా?'

'మిమ్మల్నేకాదు మీ మొగజాతినిచూస్తేనే భయం నాకు?'

తనకి నవ్వు వచ్చింది

'అలాగా ఎందుకో?'

'అమాయకులైన ఆడపిల్లల్ని నమ్మించి నటించి సర్వమూ దోచుకొని—సమయంమించిపోయేక వాళ్ళమ్మల్నా పెద్దవాళ్లమీద నేరంరుద్ది చల్లగా మెల్లిగా జారుకుంటారు సర్వనాశనమయ్యేది ఆడదేగా! మొగాడు మర్యాదగా ఏమీ జరగనట్టు పంట్లాంలో చొక్కాపెట్టుకుని నవ్వుతూ నలగకుండా మాట్లాడుతాడు లోకం, సంఘం, సమాజం, 'పతిత' అనే బిరుదు ఆడదానికి అడక్కుండా యిచ్చేస్తుంది'

'ఓహ్! శశి సంగతేనా నువ్వు అంటున్నది?—అందరు మొగాళ్లూ అలాటివాళ్లే అనుకొంటున్నావా?'

'అనుకోడమేగాదు అంటాను కూడా చాటి చెప్పాలనుకుంది గూడానూ ముందు నమ్మడం, మానం, మనసూ అర్పించడం, గత్యంతరంలేక మరణమార్గాన్వేషణా ఆడదాని జాతకంలో తప్పవు చావలేని దెవత్తైనా ఉన్నట్టయితే జీవన్మరణాలమధ్య త్రిశంకు స్వర్గం అనుభవించాలి—' అంది రేణు ఆవేశంతో

తనకీ వచ్చింది ఆవేశం 'అపు రేణూ ఎన్నెందుకలా బాధిస్తావు? ఎవడో రాక్షసుడు చేసిన అమానుష చర్యనుచూసి అందరి విలువా ఎందుకునిర్ణయిస్తావు? నామాట చెబుతున్నా విను. అమ్మమీద ప్రమాణం చేసి చెబుతున్నాను నిన్నేకానీ, మరెవ్వర్నేకానీ—వివాహబంధం ఏర్పడ్డాకే, తాకేది—అలాటి వంచన స్త్రీలోకంలో మాత్రం లేదా?'

'ఉన్నా—నేరం యిద్దరూ చేసినా, ఫలితం ఆడదే అనుభవించాలిగా! ప్రకృతిముద్ర స్త్రీమీదే పడుతుందిగా! భగవంతుడు సార్వకాలికంగా కఠినమనిపించే ఈ నిర్ణయమెందుకు చేశాడో, ఆయన గూడా పురుషుడు గనకా?' రేణు ఆవేశంతో ఎర్రగా అయిపోయింది ఆమెకి నచ్చచెప్పాలంటే ఆవేశం పని చెయ్యదు. క్రమంగా తనే తెలుసుకోవాలి. కఠినంగా [illegible] తను

* * *

చదువుకోసం ఈ రెండేళ్లూ విదేశాలకు తను వెళ్లాక అమ్మా నాన్నా దాటిపోడం, అక్కడి కబుర్లిక్కడా ఇక్కడి కబుర్లక్కడా చేరకపోడం—యిలాటి వెన్నిదెబ్బలు తగిలాయో!

తనమీద వెర్రిఆశలు పెంచుకున్న పిచ్చిరమ ఎలావుందో—

తను వెర్రి మమత పెంచుకుని ఆరోప్రాణమనుకునే రేణు ఎలా వుందో—

బావురుమంటూవున్నది ఇల్లు ఇల్లు సొంతమే అయినా దాన్ని చూడగానే బాధ అనిపించింది ఆదరంతో పలకరించే అమ్మా నాన్నా లేరు


మామయ్య కుటుంబంలో మార్పులొచ్చేయి

మామయ్య పెద్దకూతురు ఉమ పోవడంతో రమని అతనికే యిచ్చి బాంధవ్యం నిలుపుకున్నారట

తోటలో కూర్చుని ఆలోచిస్తున్నాడు రాజు.

ఇప్పుడు రమ పరకీయ చిన్నప్పట్నించి తనకే యిస్తామని పట్టుపట్టిన అత్తా మామా ఆమాటే మరిచిపోయారు విధి నిర్ణయం యింకోలా వుందన్నారు ఘటన లేదన్నారు ఎవరికేది ఎక్కడ ప్రాప్తమో అన్నారు

రమనితప్ప మావాడు యింకెవర్నీ చేసుకోడు—పెళ్ళి సంబంధాలట్టుకుని మాయింటివేపు రాకండి అనడానికి అమ్మలేదు. అమ్మ! అభిమానమే అమ్మ



అనుకున్నదీ...

ఆశయం అమ్మ రక్తం అభిమానంతో పిచ్చెక్కి మనసూ తెలుసుకోలేకపోయింది అమ్మకి నచ్చజెప్ప డానికి అమెరికానుంచి దిగుమతైన తన తెలివి చాల దేమో

ఇప్పుడు అమ్మకి నచ్చజెప్పకర్లేదు

రేపే వెళ్ళాలి రేణు యిప్పుడెలా వుంటుందో ఏమంటుందో!

ఏమంటుంది అదృష్టమంతా తనదే అంటుంది గాబోలు

అదృష్టం తనది కూడానని చెప్పాలి

'బావా!'

రమ! బాధగా పిలుస్తోందేం?

'వచ్చేవా రమా నేనే వద్దామనుకున్నాను, ప్రయాణం బడలికా

ఉమ పోయినందుకు పరామర్శించాలా లేక తన వివాహానికి అభినందించాలా రమతో మాట్లాడ్డానికి భాష లేదా?

''దానికేంలే బావా ఎవంొస్తేనేం—'

'ఇక్కడే వుంటున్నావా? అదేమిటలా వున్నావు?'

'అక్కపోతూ నా భాగ్యాన్ని హరించుకుపోయింది బావా'

రమ గాద్గద్యంలోనే చెప్పుకుపోతోంది '—ఒకర్ని మనసారా అనుకోడం యింకొకర్ని పెళ్ళాడడం—ఇదంటే నాకెంత భయమో అంతా అయింది అమ్మా నాన్నా బలవంతం చెయ్యకపోతే అవుతుందా? పసితనంనించీ నీ మూర్తిని మనసులో మలచుకొని నీకనుపాపల్లో స్వర్గం నిర్మించుకొన్నాను నా దురదృష్టం అక్క మృత్యురూపంలోనూ, అమ్మా నాన్నల తొందరపాటు రూపంలోనూ వెంటాడింది నన్ను అక్క ఆత్మశాంతి అనే లక్ష్యంకోసం దాని పిల్లలకి తల్లినై పెంచుతున్నాను'

రాజా నిర్ఘాంతపోయాడు సిగ్గుతో, ముగ్ధత్వంతో బావా అనడమైనా చేతకాని రమ—ఏణ్ణర్థం వైవాహిక జీవితంలో ఎంత నేర్చింది!

'విచారించడమెందుకు రమా ఉత్కృష్టమైన మాతృధర్మాన్ని నిర్వహిస్తున్నావు నువ్వు స్వల్పమైన నష్టానికి విచారించడం నీకు తగింది గాదు'

భూకంపానికి చిన్నరాళ్ళను కిందికి తోసేసేకొండలా రమ కళ్ళు జొటజొటా వర్షించాయి ఆమెని చూస్తే నోటిమాట నోట్లోనే వుండిపోతున్నది

'బాధపడక చేసేదేముంది బావా నాకొక్క విషయం జ్ఞాపకమొస్తోంది యాభై ఏళ్ళక్రితం అమ్మమ్మకి కూడా ఇదే అవస్థ కలిదిందంట ఎనిమిదేళ్ళు నిండని అమ్మమ్మ, కొద్దిపాటి అక్షరజ్ఞానమే వుండిన అమ్మమ్మ—ఇదే పరిస్థితుల్లో వాళ్ళక్క భర్తని పెద్దల ఆజ్ఞమీద కట్టుకుంది ఎనిమిదేళ్ల అమ్మమ్మ వాళ్ళక్క భర్తని కట్టుకోమంటే ఏమనుకుందో అని చాలాసార్లనిపించేది నాకు ప్రాజ్ఞురాలనై అమ్మమ్మగారింటికి వెళ్ళినప్పుడు అడిగితే, ఏమనుకుంటానే పిచ్చిపిల్లా, దేముడి నిర్ణయంమీద మనం అనుకోడం కూడానా—అంది అమ్మమ్మ చివరిదాకా ఏమీ అనుకోకుండానే కాలం వెళ్ళపోసింది కాలంలో యిన్ని మార్పులొచ్చాయి మనం చదువుకున్నాం ఆలోచిస్తున్నాం అన్నీ మనమే చేస్తున్నామనుకుంటున్నాం—కాని జరిగిందేమిటి? అమ్మమ్మ తెలియకుండా తలవ్వాపితే నేను తెలుసుకుని వూపాను జరిగింది ఇద్దరికీ ఒకటే—కాని ఎంత తారతమ్యం!'

రాజు ఆ మాటల్లో అర్థం బోధపర్చుకోడానికి తికమకపడుతున్నాడు అమెరికాలో చెప్పలేనివెన్నో విషయాలు రమ—ఈ చిన్నిరమ—చెప్పగలగడం దేనికి చిహ్నం?

'అనుకున్నవి అనుకున్నట్టు జరిగితే ఇక మనకీ దైవానికీ తేడా ఏముంది రమా—నీకు అనుభవపూర్వకంగా అర్థమైన సత్యం ఎంత పదునైందో నేనిప్పుడు తెలుసుకున్నాను—అనుకోనివి జరిగినప్పుడే నిబ్బరంగా నిలబడ్డం నేర్చుకోవాలి' అన్నాడు రాజు మాటలు పేర్చుకోడం అతనికి చేతకాలేదు ఇందులో అనుభవం నేర్పవలసినపాఠం ఏదో వుందని తెలుసుకున్నాడు

'—చెప్పేటంత సులువుకాదు బావా చెయ్యడం ముళ్ళబాటపై పోయేవాడి బాధగట్టుమీద వెళ్ళేవాడికుంటుందా? ఆ ముల్లు తనకాలికీ తగిలితే అర్థమవుతుంది—మనవాళ్ళు దీన్నే హాస్యోక్తిగా తనదాకా వస్తేగాని తలనొప్పయినా అర్థంగాదని అన్నారు' అంది రమ విషాదంగా నవ్వుతూ

రాజా ఆమెవేపు నిర్లిప్తంగా చూస్తూ కూర్చున్నాడు

'చీకటిపడుతోంది బావా వెళ్తాను నీకొక మాట చెబుదామని వచ్చాను—నువ్వు కూడా ఒకయింటివాడవవాలని నా కోరిక నే వెళతానూ'

రమ ఉద్దేశమేమిటో—నువ్వు కూడా అంటే? తను పరకీయ అయింది దానికి బాధపడుతూ కాలం వెళ్ళబుచ్చకుండ అనా? రమ తనని ప్రేమించింది. నిస్సందేహం తను ఆమెని ప్రేమించాడనీ, తన వివాహం అతనికి ఆఘాతమవుతుందనీ రమ భావించిందా? ఏమో చాలా సహజం అలా అనుకోకపోలేదు గాబోలు

తను ఎన్నిసార్లు అనుకున్నాడుగాదు రేణు తనని అంతరాంతరాల్లో ప్రేమిస్తూనే వుంటుందని! పైకి అలా అనిపించుకునేట్టు ఒకసారి కనబడితే అదో లెక్క అని తీసి పారేశాడు తను ఒక్కసారయినా చెప్పిందా రేణు? నెప్పక పోడమే చెప్పడం కాబోలు

స్టీమర్లో వస్తూ పొందిన వుత్కంఠ ఎన్నిసార్లో తలపుకు తెచ్చింది దిగీ దిగగానే రేణునే చూడాలని సొంతయిల్లు వున్న అక్కడెవరూ లేరు గదా, తిన్నగా అపూరే వెళ్లవచ్చుననీ అనిపించిందేగాని తను ముందు ఇంటికే వచ్చాడు ఇవాళతో అప్పుడే రెండు రోజులయ్యాయి!

రమ తనని చీకట్లో వదిలి వెళ్ళింది తనూ చీకట్లోకే వెళ్ళిందేమో ఒకప్పుడు నిండు జాబిల్లిలా హాసచంద్రికలు వెదజల్లిన రమ—ఇరవైఏళ్ళ రమ జీవితసత్యాన్ని బోధించగలిగిన గాంభీర్యం తెచ్చుకుంది తనయిష్టం ఏమీలేదనీ, భగవంతుడిలీల అని తెలుసుకుంది రమ శోకంలోనూ, చీకటిలోనూ



టాక్సీ రాముడు

చిత్ర సమీక్ష:

ప్రేయసికోసం ప్రియుడు, తండ్రికోసం ప్రేయసి తమ జీవిత సర్వస్వాన్ని త్యాగంచేసి మితిలేని వేతలనందిన ప్రేమికుల కరుణామయగాథ రామకృష్ణావారి టాక్సీరాముడు.

ఆస్తి అంతా పోగా మిగిలిన ఒక్క టాక్సీతో జీవితం వెళ్ళబుచ్చుతున్న రాముడు (రామారావు) ఉద్యోగార్థం బయల్దేరినసరోజనుద్దైనికంగా కలుసుకొని బాల్యస్నేహితులమని తెలుసుకుంటారు. సరోజ తన తండ్రి (కె. వి. యస్) పని చేస్తున్న జనార్దన్ (గుమ్మడి) వద్దనే ఉద్యోగం చేస్తుంది. సరోజ, రాముల పరిచయం ప్రణయంగా మారుతుంది.

సరోజ సద్గుణాలకు మురిసి తమెను ఇంటి [illegible]కృతలేకుండా విచ్చలవిడిగా తిరిగే ఏకైకపుత్రుడు [illegible]హన్ (జగ్గయ్య)కు ఇచ్చి వివాహంచేస్తే బాగు [illegible]డని భావించి, సరోజ తండ్రిని అడిగి జనా[illegible] విఫలమనోరథుడై వెళ్ళిపోతాడు.

[illegible]హన్ కొడుకు చేసిన బాకీలు తీర్చేందుకుగాను జనా[illegible] డబ్బు తెమ్మని సరోజ తండ్రిని బ్యాంకుకు [illegible]ం, డబ్బుపోగొట్టుకొని సరోజతండ్రి అవ[illegible] నిధాభారం భరించలేక ఆత్మహత్యకు ప్రయత్నించటం జరుగుతుంది. సంగతి విని సరోజ తండ్రిని [illegible]పించేందే ఉద్దేశ్యంతో టాక్సీ అమ్మి ధనం తెస్తున్న రాము [illegible] ప్రమాదంలో గాయపడి ఆస్పత్రి[illegible]డు. గత్యంతరంలేక సరోజ జనార్దన్ ఇంటికివెళ్ళి [illegible]హన్‌తో వివాహానికి తన అంగీకారం తెల్పుతుంది. [illegible] విధి వేరుచేసిన ప్రేమికులు రాము, సరోజలు [illegible] పడుతుంటారు. భర్త ఆదరణ కరువుకావటం సరోజ బాధను ఇనుమడింపజేసింది. పెండ్లిచేసినా కొడుకు దురలవాట్లు మానకపోవటంవల్ల జనార్దన్ మనోవ్యాధితో మరణిస్తాడు. డబ్బుకోసం ఇంటికి వచ్చిన మోహన్ భార్య మాటలచేత మనస్సు మార్చుకొని బుద్ధిగా ఇంటిపట్టున వుంటాడు.

క్లబ్‌కు రావటం మాని మోహన్‌పై క్లబ్ యజమాని నాన్ (రాజనాల) పగబట్టి, మోహన్ ఆఫీసులో బాంబు పెట్టిస్తాడు. ప్రియురాలిని తన నుండి వేరుచేసిన వానిపై పగదీర్చుకునేందుకు వచ్చిన రాము మనస్సు మార్చుకొని బాంబు ప్రమాదంనుండి మోహన్‌ను రక్షించి తనకే గాయపర్చుకోవటం జరుగుతుంది.

క్లబ్ నర్తకి మోహిని (రాగిణి) మోహన్ శ్రేయోభిలాషియై నాన్ రహస్యాలను వెల్లడించడంతో నాన్ మోహన్ పిస్తోలుతో మోహినినికాల్చిచంపి, ఆ హత్యానేరం మోహన్‌పై మోపుతాడు. మోహన్ జైలుపాలవుతాడు.


నాన్ కుతంత్రాలను వివరిస్తూ, మోహిని వ్రాసిన ఉత్తరం ముక్కలను జంబుకం (రేలంగి) అలివేలు (గిరిజ)లు సరోజకు అందజేయటం, ఆ ఉత్తరాన్ని కోర్టుకు తీసుకువెళ్ళబోతున్న సరోజను నాన్ ముఠా బంధించి లారీలో తీసుకుపోవటం జరుగుతుంది. సరోజ ఇంట్లో చికిత్స పొందుతున్న రాము అక్కడే డ్రైవరు పనిచేసిన వా [illegible] నాన్ ముఠాను వెంటాడుతాడు. నాన్ ప్రేల్చిన తుపాకి గుండు తగిలి రాము గాయపడినా, లెక్కచేయకుండా సరోజవద్దనున్న జాబును తీసుకొని కోర్టులో న్యాయమూర్తికి ఇవ్వటం, క్లబ్ సేవకుడు జంబుకం (రేలంగి) సాక్ష్యం ఆధారంగా మోహన్ విడుదల కావటం జరుగుతుంది.

పిస్తోలు దెబ్బతిన్న రాము, సరోజ సౌఖ్యమే తన ఆశయమంటూ కోర్టులోనే ఆఖరుసారినిశ్వసిస్తాడు. ఆ త్యాగమూర్తి సమాధిపైన సరోజ, మోహనులు కన్నీ పుష్పమాలలు వేసి అంజలిఘటించడంతో కథ... శుభం. . . ."


"గోపాలబాలా కాపాడవేల. . . ." మరి రెండు పాటలు ప్రజాదరణ పొందుతవి.

కథ విషాదాంతమే అయినా చిట్టచివరికి 'శుభం' టైటిల్ వేస్తూ, క్లబ్‌వాలాల జీవితం, మద్రాసు తెలుగు తోడుపీడైన (రేలంగి) హాస్యంతో అన్ని రకాల పిసి తళుకు బెళుకులు మిళాయించి, అసలు కథే అడుగునపడేసి తీసిన సినలైన తెలుగు చిత్రమన్నా అనిపించే ఈ బాక్సాఫీస్ (?) చిత్రానికి దర్శకత్వం శ్రీ ప్రకాశరావు!

"రాఘవేంద్ర"



'టాక్సీరాముడు'లో దేవిక.



'టాక్సీరాముడు' లో రాజసులోచన.



మహీరథా వారి చికారి రాముడు లో రాజసులోచన

వార్తాభరణం

భారీ పౌరాణిక చిత్రం 'భీష్మ'

భారీ రంగాలంకరణంతో అగ్రశ్రేణి తారాగణంతో బి ఎ యస్ వారు మహాభారతకథ ఆధారంగా నిర్మిస్తున్న భీష్మ 12 రీళ్ళకుపైగా పూర్తయిందని తెలుస్తోంది

భీష్ముడుగా యన్ టి రామారావు, దుర్యోధనుడుగా ధూళిపాళ సీతారామశాస్త్రి, కర్ణుడుగా గుమ్మడి కృష్ణుడుగా హరనాథ్ నటిస్తున్న ఈ చిత్రంలో అంజలీదేవి, జి వరలక్ష్మి, సూర్యకాంతం, నిర్మల, రాధిక, సుజాత, నాగభూషణం, ప్రభాకర రెడ్డి, లంకాసత్యం, వంగర, పి యస్ ఆర్ మొదలైనవారు పాల్గొంటున్నారు

చిత్రానికి కథ : తాపీ ధర్మారావునాయుడు, ఆరుద్ర, కళ : వాలి, సంగీతం : రాజేశ్వరరావు, ఛాయ తెహూతాన్ దర్శకత్వం బి ఎ సుబ్బారావు

మహామంత్రి తిమ్మరసు ప్రారంభం

అత్యద్భుత రాజనీతి దురంధరుడు, విజయనగర సామ్రాజ్యస్థాపకకారకుడు, కృష్ణదేవరాయని కుడిభుజము మహామంత్రి తిమ్మరుసు మహోజ్జ్వలగాథ కమనీయ చలన చిత్ర కావ్యంగా రూపొందబోతోంది

గౌతమీ ప్రొడక్షన్స్‌వారు ఈ దృశ్య కావ్య కల్పనానికి పూనుకున్నారు వాహినీ స్టూడియోలో ఒకటి రెండు సన్నివేశాల చిత్రీకరణం కూడా జరిగింది

'మహామంత్రి తిమ్మరసు' పేరిట నిర్మితమవుతున్న ఈ చిత్రంలో యన్ టి రామారావు, గుమ్మడి,



భాస్కర్ ప్రొడక్షన్స్ 'మోహినీ రుక్మాంగద' లో రేలంగి

రేలంగి, లింగమూర్తి, మిక్కిలినేని, ప్రభాకరరెడ్డి దేవిక, యస్ వరలక్ష్మి, రాజశ్రీ ప్రభృతులు పాల్గొంటున్నారు

చిత్రానికి మాటలు పాటలు పింగళి నాగేంద్రరావు, కళ గోఖలే, ఛాయ : అన్నయ్య, సంగీతం : పెండ్యాల, దర్శకత్వం : కమలాకర కామేశ్వరరావు

గుండమ్మ కథ

విజయావారి 'గుండమ్మ' కథ చిత్ర నిర్మాణం ప్రారంభమైంది రామారావు, సావిత్రి ప్రభృతులు పాల్గొంటున్న ఈ చిత్రానికి దర్శకులు కె కామేశ్వరరావు



తండ్రులు కొడుకులు' లో కృష్ణకుమారి.

'చిట్టి తమ్ముడు'

'ఆలివర్ ట్విస్ట్ నవల ఆధారంగా విజయగోపాల్ ప్రొడక్షన్స్‌వారు నిర్మిస్తున్న చిట్టితమ్ముడు 10 రీళ్ళకు పైగా పూర్తి అయింది

కథానాయకుడు (ఆలివర్) పాత్రను వెంకటరమణ అనే బాలనటుడు ధరిస్తున్నాడు

రాజసులోచన దేవిక సూర్యకాంతం, సంధ్య రమణారెడ్డి రాజనాల, కాంతారావు కుటుంబరావు, కె వి యస్ శర్మ మొదలైనవారు పాల్గొంటున్న ఈ చిత్రం దర్శకుడు తిలక్, ఛాయాగ్రహణం లక్ష్మణగోరే, సంభాషణలు : కొండేపూడి, పాటలు ఆరుద్ర, కళ తోట, సంగీతం : పెండ్యాల

ఫిల్మ్‌సెంటరులో తయారవుతున్న ఈ చిత్రానికి నిర్మాతలు ముంగమూరి బ్రదర్స్

త్వరలో విడుదల 'శభాష్‌రాజా'

తమిళంలో ప్రజామోదంపొందిన రక్తపాశం' నాటకం ఆధారంగా రాజశ్రీ ప్రొడక్షన్స్‌వారు నిర్మిస్తున్న 'శభాష్‌రాజా' నిర్మాణం దాదాపు పూర్తి అయింది వీలైతే దీపావళినాటికే విడుదల చేసేందుకు నిర్మాతలు ఆయత్తం చేస్తున్న ఈ చిత్రంలో నాగేశ్వరరావు, రేలంగి, కాంతారావు, నాగభూషణం, రాజసులోచన, దేవిక, గిరిజ ప్రభృతులు పాల్గొంటున్నారు

గోల్డెన్ సినీ స్టూడియోలో తయారవుతున్న ఈ చిత్రానికి పాటలు సముద్రాల జూనియర్, ఆరుద్ర, కొసరాజు, మాటలు సముద్రాల జూనియర్ సంగీతం : ఘంటసాల నృత్యం వెంపటి ఛాయ కమల్‌ఘోష్ దర్శకత్వం రామకృష్ణ నిర్మాతలు సుందరలాల్ నహతా, డూండీ



భాస్కర్ ప్రొడక్షన్స్ 'మోహినీ రుక్మాంగద లో బాలయ్య జమున



'తండ్రులు కొడుకులు' లో గుమ్మడి.



'తండ్రులు కొడుకులు' లో కాంతారావు.

బి కా రి రా ము డు

సుఖీభవావారు నిర్మిస్తున్న బికారి రాముడు' కూడా నిర్మాణం పూర్తయింది ఏవో కొన్ని నగిషీలు వేసుకుంటున్నది

జులైనుంచి నాలుగు నెలల్లోగా చిత్ర నిర్మాణం పూర్తిచేసి, నిర్మాత శ్రీ బి ఆర్ నాయుడు చిత్రాన్ని ఈనెలమధ్యభాగానికి విడుదల చేయాలని ప్రయత్నిస్తున్నారు

గుణమే ప్రధానం సౌందర్యం, ఐశ్వర్యం, రూపం ప్రధానంకాదని చాటిచెప్తూ పరస్పరవిరుద్ధ స్వభావాలు గల ఏకోదరుల జీవితాలద్వారా నిరూపిస్తారు ఈ ఏకోదరుల్లోను సురూపసి, ఐశ్వర్యవంతుడుగా కాంతారావు, పరులపంచన పెరిగి సద్బుద్ధి గణించిన కురూపిగా నాగభూషణం నటించారు జి వరలక్ష్మి, సి యస్ ఆర్, మల్లాది సత్యనారాయణ రాజసులోచన, మీనాకుమారి, సీత, బుష్యేంద్రమణి, మొదలగువారు నటిస్తున్నారు

హాస్యనటుడు రమణారెడ్డి కొత్త ఫక్కీహాస్యం ప్రత్యేక ఆకర్షణగాగల ఈ చిత్రానికి రచన, దర్శకత్వం పాలగుమ్మి పద్మరాజు, పాటలు పద్మరాజు, ఆరుద్ర, మల్లాది రామకృష్ణశాస్త్రి ఛాయ : మాధవ్ బుల్ బులే, అప్పారావు, కూర్పు జోషి, కళ చలం, సంగీతం: గోపాలం, పబ్లిసిటీ : కె యం సింగ్

రాజసులోచన, నాగభూషణం (రక్తకన్నీర్) పాల్గొన్న ఒక ఉద్యానవన దృశ్యాన్ని ఇటీవల గోల్డెన్ స్టూడియోలో చిత్రీకరించారు

హిందీ చిత్రజగత్

ఫిల్మమలయావారు నిర్మించే ఇండో—సోవియట్ చిత్రం "ఏ టేల్ ఆఫ్ టూ హార్ట్స్' చిత్రానికి దర్శక నిర్మాత ఎస్ ముఖర్జీ కుమారుడు రోనో దర్శకత్వం వహిస్తారు స్క్రిప్టు (చిత్రకథ) పూర్తి అయింది సంభాషణలు : సర్దార్ జాఫ్రి జాయి ముఖర్జీ, సాయిరాభాను, శ్యామ్ చటర్జీ, ఇంకా పలువురు పాల్గొంటారు ఈ చిత్రకథతోపాటు శ్రీ రోనోముఖర్జీ తాష్కండ్ వెళ్ళి అక్కడి రచయితలు, షరాప్, రషీదోవ్, వి విటకోవిచ్, దర్శకుడు యూర్ మటోవ్ లతో సంప్రదింపు జరుపుతారుట

సోవోకలరులో తయారు కానున్న ఈ చిత్రము సగము భారతదేశములోను, సగము తాష్కండ్ లోను తీస్తారు

'రుస్తుం సొహ్రాబ్'

రాప్స్ ప్రొడక్షన్స్ (ఇండియా)వారు తమ చిత్రం రుస్తుం సొహ్రాబ్ కుగాను ఓ 23 రోజులపాటు షూటింగ్ జరిపారు

పృధ్వీరాజు, ప్రేమనాథ్, సురయ్యా, సజ్జన్, యస్ నజీర్, హీరాలాల్, బద్రీప్రసాద్ పాల్గొంటున్న ఈ చిత్రానికి దర్శకుడు వి శాంతారామ్, సంగీతం : సజ్జాద్ హుస్సేన్ ★

కాంగ్రెసు నింతవరకు పాటించింది అధిష్ఠాన వర్గం పరిశీలించి వీలైనంతవరకు సరిదిద్దడం అవసరం ముఖ్యంగా వృద్ధుల్ని ఏరివేసి ఇంకా కొందర్ని యువకుల్ని పెట్టాలి కొత్తగా 20 మంది యువకులను నిర్ణయించామని పళ్లంరాజు గారు చెప్పుకున్నారు కాని, 300 మందిలో 20 **మంది ఏమంత గొప్పకాదు తరువాత ఆడవాళ్లకు కొంత అన్యాయం జరిగింది ఆంధ్ర, తెలంగాణాల నుండి మొత్తం** 64 మంది దరఖాస్తు చేయగా, ఆంధ్రలో ఐదుగురిని, తెలంగాణాలో 10 మందిని మాత్రం పెట్టారు నూటికి 15 మందిని పెట్టండి అంటే మొత్తం 15 మందితో సరి పుచ్చారు ఈ లెక్క ప్రకారం 45 మందిని గాక **పోయినా, ఇంకా కొందరిని అభ్యర్థులుగా పెట్టే విషయం ఎన్నికల సంఘం పరిశీలించాలి ఇక హరి జన, గిరిజన, వెనుకబడిన వర్గాలకు కూడా తగినంత ప్రాతినిధ్యం లేదు రిజర్వు స్థానాలకు మినహా, జనరల్ స్థానాలకు హరిజన, గిరిజన అభ్యర్థు లెవరినీ నిర్ణయించలేదు ఇతర వెనుకబడిన వర్గాల వారు కూడా ఈ జాబితాలో అట్టే లేరు ఈ లోపాన్ని సరిదిద్దితే ఇప్పుడు వెనుకబడిన వర్గాలలో ఉన్న అసంతృప్తి, ఆందోళన కొంత ఉపశమిస్తుంది కార్మిక ప్రాబల్యంగల నియోజక వర్గాలలో కమ్యూ నిస్టుల పోటీ ఎదుర్కోవాలంటే కార్మికులనే** అభ్యర్థులుగా పెట్టుకోడం సమంజసం జాతీయ ట్రేడ్ యూనియన్ తరఫున ఒకే ఒక అభ్యర్థిని ఎంచుకోడం చూస్తే కాంగ్రెస్‌లో కార్మిక వర్గా నికి, కార్మిక వర్గంలో కాంగ్రెసుకు ఏపాటి పలుకు **బడి ఉందో ఊహించవచ్చు ఈ విషయం కూడా కేంద్ర ఎన్నికల సంఘం పరిశీలించాల్సి ఉంటుంది**

* * *

ప్రజాస్వామ్య పరిపాలనా వ్యవస్థలో మంత్రిగా ఉన్న వ్యక్తి ప్రజలనుండి వచ్చే విమర్శలు సహించ లేకపోయినా, వారి సాధక బాధకాలను సావ ధానంగా వినలేకపోయినా, ఆయన ప్రజా ప్రతి నిధి కాడు అది ప్రజాస్వామ్య మనిపించుకోదు పదవి రాగానే తానొక బ్రహ్మాండ నాయకుడనని, తన కందవలసినవి స్వాగత సత్కారాలే గాని విమ ర్శలు కాదని అనుకోడం చాల పొరపాటు దుర దృష్టవశాత్తు, మన కిప్పుడు మంత్రులుగా ఉన్న కొందరిలో ఈ మనస్తత్వం కనిపిస్తోంది న్యాయ మైన కోర్కెలను కూడా, స్వార్థం, సంకుచితత్వం క్రింద జమకట్టి, ప్రజల్ని నిర్భయంగా నిందిం చడం అలవాటు చేసుకుంటున్నారు

ఈ మధ్య కాకినాడ సభలో జరిగిన ఉదంతమే ఇందుకు తార్కాణం శ్రీ పైండా వెంకటనారా యణ అధ్యక్షతన పురమందిరంలో జరిగిన సభలో ఆంధ్రలో రైల్వే అసౌకర్యాల విషయం ప్రస్తా వించగా, రైల్వే ఉపమంత్రి శ్రీ ఎస్ వి రామ స్వామి చిరాకుపడి సభనుంచి హఠాత్తుగా వెళ్లి పోయారు నిజానికి సభలో విమర్శించింది ఆయనను కాదు, ఆయన క్రింద ఉన్న రైల్వే శాఖను రైల్వే శాఖ ఆంధ్ర అవసరాలను నిర్లక్ష్యం చేస్తోందని, **ఇందువల్ల ఈ రకమైన యిబ్బందులకు గురి**

మనము—మన రాష్ట్రం

(11-వ పేజీ తరువాయి)

కావలసి వస్తోందని చెప్పుకోడమే లవమానించి నట్లుగా భావిస్తే ఎవరూ చెప్పగలిగిందేమీ లేదు.

సభాధ్యక్షులు శ్రీ పైండా, సభలో మాట్లా **డిన తదితరులు గత** 30 ఏళ్లుగా కాకినాడ ప్రజలు కలకత్తా—మద్రాసు రైలుమార్గాన్ని తమ పట్నం మీదుగా మళ్లించాలని ఆందోళన చేస్తున్నారని, స్వాతంత్ర్యం వచ్చిన తరువాతనైనా ఈ కోర్కె సిద్ధించలేదని విన్నవించారు గత రెండు ప్రణాళిక లలో ఆంధ్రలో ఒక కొత్త రైలుమార్గం కూడా వేయలేదని, మూడవ ప్రణాళికలో కూడా అందుకు అవకాశం కల్పించలేదనీ అన్నారు దక్షిణాదిన వేసిన కొత్త రైలు మార్గాల సంగతి జ్ఞప్తికితెచ్చి, ఇది అన్యాయం కాదా అని ప్రశ్నించారు ఇందులో తప్పే మిటో బోధపడదు ఇదిగో ఈ కారణాలవల్ల ఈ సౌకర్యాలు మీకు కల్పించలేకపోయామని చెబితే సరి పోయేది అనవసరమైన ఆవేశానికి లోనై "మీరు స్వార్థంతో, సంకుచిత దృష్టితో మాట్లాడుతున్నా" రని నిందించడంగాని "విశాలదృష్టి అలవరచుకోవా" లని నీతి బోధ చేయడంగాని ఎందుకు ? ఇది ఏ మద్రాసు రాష్ట్రం సమస్యో అయినట్లయితే, ఈ రామస్వామిగారి దృష్టి ఎంత విశాలమో తెలు స్తుంది కాకినాడ మీదుగా కలకత్తా—మద్రాసు మార్గాన్ని మళ్లించడానికున్న ఇబ్బందు లేమిటో చెప్పకూడదా దీన్ని యితర పట్నాలతో ముడి పెట్టడమెందుకు సేలం, రాణిపేట, పొల్లాచ్ మొదలైన పట్నాలువారు కూడా ఇట్లాగే మెయిన్ లైన్లను తమ వూళ్ల మీదుగా మళ్లించాలని అడుగుతారంటూ, బెదరింపుగా జవాబు చెప్పారు కాకినాడ ప్రజలలాగా, ఆ పట్నాలవారు 30 ఏళ్లుగా ఆందోళన చేస్తున్నారా? ఆంధ్రలో కాకినాడ కున్న ప్రాముఖ్యం మద్రాసులో ఆ పట్నాల కున్నదా ? అదిగాక గుంటూరు మీదుగా కలకత్తా—మద్రాసు మార్గాన్ని మళ్లించడానికి ఒప్పు కున్నప్పుడు ఈ ఆలోచన, ఇలాంటి భయం ఆయ నకు కలుగలేదా ? కాకినాడ సంగతి వచ్చేసరికి అదొక సాకైందా? ఈమధ్య రైల్వే మంత్రి జగ్జీవన్ రామ్ కూడా, ఆంధ్రకు ప్రత్యేక జోన్ ఇస్తే, తతిమ్మా రాష్ట్రాలవారికి కూడా ఇవ్వాల్సి ఉంటుం దన్నారు ఆంధ్రకు ప్రత్యేక జోన్ ఎంతవరకు ఇవ్వవచ్చు ఇక్కడి ప్రత్యేకమైన యిబ్బందు లేమిటి , ఈ కోర్కె ఉచితమా, అనుచితమా అన్న ఆలోచన మాని ఇతర రాష్ట్రాల పోలిక తేవడం శుద్ధ అనవసరం ఒకరి కోర్కె న్యాయమైనది, తీర్చతగినది అన్న నమ్మకం కుదిరితే, ఇతరులు అడిగే ప్రమాదం ఉన్నా, ఆ కోర్కె తీర్చడం ధర్మం ఆంధ్రులకు రాష్ట్రమిస్తే, మిగతా ప్రాంతాలవారు కూడా భాషా రాష్ట్రాలు అడుగుతా రని తెలిసి కూడా యివ్వలేదా ?

ప్రత్యేక జోన్ ఏర్పాటు చేయకపోతే పోనీ, కొత్త రైలుమార్గాలు వేయకపోతే మానే, కనీసం రైళ్ల రాకపోకలైనా సౌకర్యంగా ఉండేట్లు ఎందుకు **చేయలేరు?** శ్రీ పైండా ఇదే ప్రశ్న **వేయగా, అవి** **ఆ యా జోన్‌ల అధికార్లు నిర్ణయిస్తారు నేను** చేయగలిగిందీ, నా చేతనైందీ ఏమీ లేదన్నారు మరి ఈ రైల్వే మంత్రులవల్ల ఏం జరిగేట్లు? తమ క్రింద ఉన్న శాఖను, ప్రజల కనీసావసరాలు తీర్చేట్లుగా నైనా, తీర్చి దిద్దలేకపోయిన మంత్రులు, అసమర్థు లని ప్రజలు అనుకున్నా, ఆ సంగతి బయటికి అన్నా దోషంలేదు ఇటువంటి అసహాయ స్థితిలో ఉన్న మంత్రులు ఆత్మపరిశోధన చేసుకోవాలే గాని ఆగ్రహించి ప్రయోజనం లేదు

* * * *

ఆంధ్రకు ప్రత్యేక రైల్వే మండలం అవ సరమా? అది ఏర్పాటైతే అసౌకర్యాలు తొలగు తాయా ? నాకేం అంతుబట్టలేదు అంతా అయోమయంగా ఉందని రాష్ట్ర గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ మొన్న ఖమ్మంమెట్టులో పత్రికా విలే ఖరులతో అన్నారు రాష్ట్రానికి అధినేతగా ఉన్న వారు, తన ప్రభుత్వము, ప్రజ, ప్రజాప్రతి నిధుల సభ ఎంతోకాలంగా కోరుతున్న కోర్కె తనకు అంతుబట్టలేదనడం ఆశ్చర్యంగా ఉంది

రైల్వే జోన్, ఆంధ్రకు ప్రత్యేకంగా ఎందుకు కావాలో, ఇప్పు డనుభవిస్తున్న ఇబ్బందు లేమిటి, జోన్ ఏర్పాటైతే ఎట్లా అవి తీరిపో గలవో ప్రభుత్వం కేంద్రానికే గాదు, రాష్ట్ర గవర్నర్‌కు, రాష్ట్రంలో ఇంకా ఇటువంటి సంశ యాత్ములకు విశదం చేయలేకపోయిందని దీన్నిబట్టి స్పష్టమౌతోంది ఇటీవల భీమవరం గుడివాడ బ్రాడ్ గేజికి ప్రారంభోత్సవం చేస్తూ, ఆంధ్రకు ప్రత్యేక జోన్ ఎందుకు ? ఆంధ్ర మాదిరిగా రెండు మూడు జోన్‌లలో ఉన్న రాష్ట్రాలు బీహార్ వంటివి ఇంకా ఉన్నవి కాబట్టి మీకు జోన్ అనవసరం అని జగ్జీవన్‌రాం నిష్కర్షగా చెబితే, ఆ సభకు అధ్యక్షత వహించిన ముఖ్య మంత్రి సంజీవయ్య ఏ సమాధానము చెప్పలేక వూరుకున్నారు అంటే జోన్ ఎందుకు అవసరమో, తమ ఆందో ళన ఎంత సమర్థనీయమో ఆయనకు తెలియదా ?

ఆంధ్ర ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని— జోన్ వస్తే వస్తుంది లేకపోతే లేదు— ఫలా నందుకు ప్రత్యేక జోన్ అవసరం, ఫలానా విధంగా ఇప్పుడున్న ఇబ్బందులు తీరిపోగలవు అని సహేతు కంగా అంకెల వివరాలతో నిరూపించి, కేంద్రాన్ని గాకపోయినా, కనీసం గవర్నరుకు, ఆవిధంగా సంశ యించే యితరులకు నచ్చచెప్పడానికి ప్రయత్నిం చాలి ఊరికే ప్రజల మెప్పుకోసం బహిరంగ సభలలో ఈ విషయం లేవనెత్తడం, అవతలివారు కాదన్నప్పుడు నోరు మెదపకుండా ఉండటం దురభిప్రాయాలకు దారితీస్తుంది

పొరుగునున్న మద్రాసు ప్రభుత్వం చూడండి ఏ సమస్యనైనా పెద్ద ఆందోళన చేయకుండానే ఎవర్ని ఎట్లా పట్టాలో, ఏవిధంగా తమ వాదాన్ని తయారుచేయాలో ముందు ఆలోచించి అందుకు తగ్గ ఏర్పాటు చేసుకుని కార్యశూరుల్లా పని చేస్తారు మనకో ప్రసంగాలు ఎక్కువ, పని తక్కువ.

హరివంశం

(10-వ పేజీ తరువాయి)

అదే. అది అద్వైతము. ఇట్లు చెప్పబడినదే ఆత్మ అదియే తెలియ దగినది

స ఆత్మా, స విజ్ఞేయః

ఈ ఆత్ముడు, ఈ విజ్ఞేయుడు ఎట్టివాడు? అతడు అంతఃప్రజ్ఞ కలవాడు కాడు బహిఃప్రజ్ఞుడు కాడు అనగా తైజసుడును కాడు వైశ్వానరుడును కాడు ఈ విశ్వతైజసుల సంఘాతమును కాడు ప్రజ్ఞానఘనుడు కాడు. ప్రజ్ఞ కలవాడు కాడు ప్రజ్ఞారహితుడును కాడు మరి యెవ్వడు? వేద మిట్లుల చెప్పుచున్నది ఆతురీయ రూపము

అంతః ప్రజ్ఞం
న బహిఃప్రజ్ఞం
న ఉభయతః ప్రజ్ఞం
న ప్రజ్ఞానఘనం
న ప్రజ్ఞం
నా ప్రజ్ఞం
మరి యేమి?
అదృష్టం
అవ్యవహార్యం
అగ్రాహ్యం
అలక్షణం
అచింత్యం
అవ్యపదేశ్యం
ఏకాత్మప్రత్యయసారం
ప్రపంచోపశమం
శాంతం
శివం
అద్వైతం
స ఆత్మా
స విజ్ఞేయః

మాత్రా పరిమాణ నిర్ణయములు లేని ప్రణవము యొక్క తురీయ పాదము బ్రహ్మము దీనిని అవ్యవహార్యముగా, ప్రపంచోపశమమునుగా, శివమునుగా, అద్వైతమునుగా తెలిసినవాడు బ్రహ్మమే యగుచున్నాడు ప్రణవము చెప్పిన ఈ బ్రహ్మమునే గాయత్రీయు చెప్పుచున్నది గాయత్రి చెప్పుచున్న సూర్యమండలాంతర్గత పురుషుడును, దక్షిణ నేత్రాంతరస్థ పురుషుడును, హృదయము నందలి గుహయందు నెలకొనియున్న పురుషుడును ఒక్కరే గాయత్రిలోని ఈ మహత్వపూర్ణమైన అర్థమునే ప్రణవము వ్యక్తము చేయుచున్నది అందువలననే ఋషులు గాయత్రిని కామధేను వనినారు ప్రణవము క్రేపు అనినారు

ఇంతకును గాయత్రి ఏమి చెప్పుచున్నది? దాని అర్థమేమి? గాయత్రి చెప్పుచున్నది ఇది దాని అర్థమును ఇది పరమాత్మ లింగధర్మరహితుడు సత్యజ్ఞానాది లక్షణములు కలవాడు ఆ పరమాత్మను మనుష్యులము, మేము, తెలిసికొనలేక పోవుచున్నాము కారణము? చిరకాలాభ్యస్తములయిన భిన్న భేదములు, భేద భావములు మాయందున్నవి అయినను మా అంతఃకరణ ప్రవృత్తులను పరమాత్మయే ప్రేరేపించుచున్నాడు ఆ పరమాత్మ సకల జగదుత్పత్తి స్థితి సంహార కారకుడు అంతర్యామి. స్వయంప్రకాశకుడు వరేణ్యుడు సకల జగత్తునకును అధిష్ఠానమును, ఉపాదాన కారణమును, ఆధారమును, ఆశ్రయమును అతడు. అతడే పరమ సుఖము ఆధ్యాది దోషములను నిర్జించువాడు సాక్షాత్కారముచేత అవిద్యను దాని కార్యమయిన ఆవరణమును దహించువాడు వాక్కుకు, మనస్సుకు అగోచరుడు సూర్యమండల మందును, హృదయ మండల మందును, వేదములయందును, సకల లోకముల యందును బ్రహ్మస్వరూపమై వున్నవాడు ఆ బ్రహ్మమును మనుష్యుడు ధ్యానించుచున్నాడు తానుగూడ ఆ బ్రహ్మమే నని తెలిసికొనుచున్నాడు ఆ బ్రహ్మముతో అభేదమును కోరి ధ్యానము చేయుచున్నాడు మూలప్రకృతికన్న పరమై, వేరై, ఉన్న బ్రహ్మమును, సకల శ్రుతులచేత ప్రతిపాదింపబడిన బ్రహ్మమును తనకు సాయుజ్యమును కల్పన చేయువలయునని ధ్యానించుచున్నాడు. తన్ను రక్షించవలయుననియు ధ్యానించుచున్నాడు. అవిద్యానివృత్తి పూర్వక స్వస్వరూప జ్ఞానమును కలుగజేయుగాత యని ధ్యానించుచున్నాడు

గాయత్రి ఏ బ్రహ్మమును గూర్చి చెప్పుచున్నదో, ఆ పురుషుని వేదము లిట్లు వర్ణించినవి:

స యశ్చాయం పురుషే
యశ్చాసావాదిత్యే స ఏకః

బ్రహ్మమును, సూర్యమండలాంతర్గత పురుషుడును ఒక్కరే హృదయగుహ యందలి పురుషుడును అతడే అతనిని వేద మిట్లులు కీర్తించినది:

బ్రహ్మవిదాప్నోతి పరమ్
తదేషాఽభ్యుక్తా
సత్యం జ్ఞాన మనన్తం బ్రహ్మ
యోవేద నిహితం గుహాయాం
పరమే వ్యోమన్—
సోఽశ్నుతే సర్వాన్కామాన్సహ
బ్రహ్మణా విపశ్చితేతి

అట్టి పరమ పురుషుని గూర్చి చెప్పుచున్న గాయత్రిని గురించి వేద మిట్లులు నమస్కరించుచున్నది

తస్యాః ఉపస్థానం గాయత్ర్యస్యేకపదీ
ద్విపదీ త్రిపదీ చతుష్పదీ
అపదసి
నహి పద్యసే
నమస్తే తురీయాయ దర్శతాయ పదాయ
పరో రజసేఽసావదోమ్

గాయత్రి! నీవు మూడు లోకములు ప్రథమ పాదముగా గల దానవు ఋగ్యజుస్సామములే ద్వితీయ పాదముగా కలదానవు ప్రాణాపానాదికమే తృతీయ పాదముగా గలదానవు నాలవది యగు తురీయ పాదముచే నాలుగు పాదములు గలదాన వగుచున్నావు. ఏ కారణమువలన నీ నాల్గవ పాదము తెలియబడదో ఆ కారణము వలన నిరుపాధికమగు స్వస్వరూపముతో పాదము లేనిదానివే యగుచున్నావు. అటువంటి పరోరజసి యను నీయొక్క తురీయ పాదమునకు నమస్కారము ★

మనమూ-మనదేహస్థితి

(14-వ పేజీ తరువాయి)

పైపైపున నిడుపుగా ఉండే కండరపోగులు ఉంటవి. వాటిక్రింద గుండ్రంగా ఉండే కండర పోగులు ఉంటవి ఈ రెండు వరసలు ఈసాఫెగస్‌లో ఉండే రెండు వరసల కండర పోగులతోనూ కలిసిఉండేవే ఇవిగాక మూడవ పొరగా కొన్ని కండర పోగుల వరసలుంటవి కండరముల పొరకూ లోపల ఉన్న మ్యూకస్ పొరకూ మధ్య ఉన్నిలాంటి వస్తువుతో తయారయిన పొర ఉన్నది దానిలో జఠరాశయం మ్యూకస్ పొరకు పోయే రక్తనాళములు, నరములు ఉంటవి

జఠరాశయంలో ఉండే పొర లన్నింటిలోనూ మ్యూకస్ పొర చాలా ముఖ్యమయింది శరీరంలో ఉండే పొరలను ఆయుర్వేదశాస్త్రజ్ఞులు "ఉపదేహములు" అన్నారు జఠరాశయంలో మ్యూకస్ పొరలో జఠరరసమును స్యందించే గ్రంధులు అసంఖ్యాకములుగా ఉంటవి వాటి మూతులు జఠరాశయంలోపలికి తెరుచుకుని ఉంటవి

జఠరాశయం మ్యూకస్ పొర, నోటిలోనూ, ఈసాఫెగస్‌లోనూ వుండే మ్యూకస్ పొరలాగా, నునుపుగా ఉండదు. ఆహారం తీసుకొంటున్నప్పుడు జఠరాశయం గోడలో ఉన్న కండరముల సంకోచ వ్యాకోచములవల్ల చిన్నది పెద్దదీ అయినప్పుడు దానితోబాటు యీ మ్యూకస్ పొర కూడా చిన్నది పెద్దదీ కాదు జఠరాశయం సంకోచించినప్పుడు, దీని లోపలి వైశాల్యం కంటె పెద్ద వైశాల్యంగల జఠరాశయ మ్యూకోపదేహము ముడతలుపడి ఉంటుంది

జఠరాశయంలో ఉండే కండరములు లనిచ్ఛాధీనములు వాటి సంకోచ వ్యాకోచములు మన ఇష్టం వచ్చినట్లుగా జరగవు వీటి సంకోచములకు కారణం, 10 వ శిరోనరమైన 'వేగస్' నరంలో కొన్ని పోగులు, స్వచ్ఛంద నర విభాగం (Autonomous Nervous system) నుండి వచ్చినకొన్ని నరం పోగులు కలిసి ఏర్పడిన కొన్ని నరముల ద్వారా, వచ్చే సందేశానుసారం జరుగుతూ ఉంటవి జఠరాశయ సంకోచ వ్యాకోచములకు, అందులో గ్రంథుల స్యందనములకూ, అక్కడ జరిగే ఇతర కార్యకలాపములకూ, ఇంద్రియముల ద్వారా మనం పొందే అనుభూతులకూ, ఆ అనుభూతులవల్ల మనస్సు పొందే జుగుప్సాహ్లాదములకూ సుఖదుఃఖాది మనోభావములకూ అతి సన్నిహితమయిన సంబంధం ఉన్నది ఈ సంగతి చాలాకాలం వైద్య ప్రపంచానికి తెలియదు ఇప్పుడిప్పుడే ఆ విషయమై తీవ్రమైన పరిశోధనలు జరుగుతున్నవి. ఆ పరిశోధనల ఫలితంగా జీర్ణాశయ రోగములు, అపాయం, క్రిమిదోషం, ఆహారలోపం, దుర్మాంస వృద్ధి (Neoplasm) అనే నాలుగు కారణముల వల్లనే కాదనీ, మన స్థితిలో మార్పులవల్ల మనో వికారములవల్ల అనేక జీర్ణాశయ రోగములు రావచ్చుననీ తేలింది ఒక అవయవం నిర్వహించవలసిన ధర్మములను విధులనూ బట్టి దాని నిర్మితి ఏర్పడి ఉంటుంది నిర్మితి తెలియకుండా ధర్మం అర్థం చేసుకోడం కష్టం తను నిర్వహించవలసిన ధర్మాలను ఏదో కారణంచేత అవయవమో, అంగమో, ఉపాంగమో నిర్వహించలేక పోయినప్పుడు ఏర్పడే స్థితియే రోగస్థితి జీర్ణాశయ రోగములు అర్థం చేసుకుంటానికి జీర్ణాశయంలో ఉపాంగముల నిర్మితిని బాగా అర్థం చేసుకోటం చాలా అవసరం. ★

'నువ్వు నీ ఉద్యోగం గురించి నాతో చెప్పిన దంతా అబద్ధమన్నమాట !' అని ఏడుస్తుంది తన కొడుకు జీవితం చివరి మెట్టుమీద ఉన్నందుక్కాదు ఆమె ఆవేదన—అబద్ధాన్ని నిజమని నమ్మించి నందుకు

రవణ కదలటానికి సిద్ధంగా ఉన్న బస్సు వందుకో గలిగాడు.

* * *

అతను రామాపురంలో దిగేసరికి గోపి, రామం, సీత కనిపించారు వాళ్ల కళ్ళు ఎదురు తెన్నులు చూసి కాయలుకాచిన ట్లున్నాయి ఉత్సాహం, వెలుగు మరోవంక పొంచి చూస్తున్నాయి

'అన్నయ్యా !' అంటూ ముగ్గురూ చుట్టేశారు

'మీరు స్కూలుకు వెళ్లలేద్రా ?' అనడిగాడు ఆప్యాయంగా చూస్తూ.

'లేదన్నయ్యా !. నువ్వు మధ్యాహ్నం వస్తున్నావని రాసిన ఉత్తరం నిన్ననే అందింది బడికి వెళ్ల బుద్ధి వేయలేదు అమ్మ మాత్రం వెళ్ల మని కోప్పడింది' అన్నాడు గోపి

'అవునన్నయ్యా ! ' నీకు బడి పెద్దా ? అన్నయ్య పెద్దా ? వెధవా! బడికి వెళ్ళు' అని కసిరింది అమ్మ రామం చటుక్కున 'అన్నయ్యే ! ఎందుకంటే, అన్నయ్య డబ్బు పంపకపోతే మన కన్నం ఎలా వస్తుంది ? పుస్తకా లెవరు కొని స్తారు ?' అన్నాడు! అంది సీత రామం సిగ్గు పడుతూ తల వంచుకున్నాడు

అతన్ని అమాంతం ఎత్తుకుని ముద్దు పెట్టు కోవాలనిపించింది

కాని ఉన్న ఒక్క జత బట్టలు మట్టి పూసు కుంటాయని పూరుకున్నాడు

'అన్నయ్య మాత్రమే కాదు అమ్మ కూడా మన కవసరం—చూశారా ! అమ్మ మనకోసం రాత్రి పగలు కష్టపడుతోంది' అన్నాడు రవణ

'పద అన్నయ్యా ! అమ్మ ఎదురుచూస్తూ ఉంటుంది ఆలస్య మవుతోంది' అని పెట్టె అందుకోబోయాడు దాని బరువు తెలిసిన రవణ అతన్ని వారించాడు

ఉన్నట్టుండి రామం కనపడలేదు

అతనికోసం చుట్టూ చూశాడు

'ఈ పెట్టె తీసుకో—మా యింటికే—'

రామం ఉన్నట్టుండి కూలీతో ప్రత్యక్ష మయ్యాడు

'ఈ చిన్నపెట్టె మనం తీసుకువెళ్లలేమా యేవిటి ? కూలీ ఎందు కనవసరంగా !' అనడిగాడు రవణ

'అదేవిటి ? మా అన్నయ్య పెద్ద ఉద్యోగస్థుడు నలుగురూ ఏమనుకుంటారు ?

ఒక్క రెండణాలు కూడా ఖర్చుపెట్టని పిసినిగొట్టంటారు మాకు చెడ్డపేరు

రేపు క్లాసులో అందరూ 'మీ అన్నయ్య పెట్టె మోసుకొచ్చాడటగా !' అంటారు మాకు తల వంపు రామం మంచిపని చేశాడు' అని సమర్థించాడు గోపి

రవణ ఉన్నట్టుండి మౌనంతో దిగిపోయాడు.

రామం, సీత చెరో చేయి పుచ్చుకుని నడుస్తున్నారు గోపి 'ఖజానా' ను జాగ్రత్తగా కాపలా

సత్యాసత్యాలమధ్య

(9-వ పేజీ తరువాయి)

కాస్తూ కూలివాడితో సమానంగా అడుగులు వేస్తున్నాడు

దారిలో ఒకరిద్దరు పరిచయస్థులు కనిపించి అతన్ని పలుకరించారు ఇంటికొచ్చేసరికి అమ్మ అరుగుమీద కనిపించింది

'ఏరా రవణా ! ఈ మైలు దూరం ఎండలో నడిచివచ్చావా ? బండి చేసుకు రాలేకపోయావా ? ఆ చిన్నపిల్లల్ని కూడా నడిపించుకు వచ్చావు' అంది అమ్మ

గోపి ఏదో పెద్ద రహస్యం కనుక్కున్నవాడిలా నవ్వి 'బాగా చెప్పావమ్మా ! బండిమాట దేవుడెరుకగాని, అన్నయ్య కూలీ అవసరంలేకుండా తనే పెట్టె మోసుకువస్తానన్నాడు మేం పంతంమీద వద్దని ఒప్పించాం' అన్నాడు

అమ్మ పెట్టె లోనికి తీసుకుపోయింది

అన్నాలు పూర్తయ్యేసరికి ఒంటిగంట దాటింది

ఉపాధ్యాయుడు:—ఒరే శ్యామూ, అడుసు త్రొక్కనేల, కాలు కడుగనేల, ఇలాంటి దింకొకటి చెప్పరా?

శ్యాము:-స్నానము చేయుట కోసం గుడ్డలు విప్పనేల, మళ్లీ తొడగనేల.

యం హంపాపతి (గుంతకల్లు)

ముగ్గురికీ మంచి మాటలు చెప్పి, చదువు అవసరాన్ని వివరించి బడికి పంపాడు రవణ

'కాలువగట్టుకు షికారు తీసికెడతావా మరి ?' అనడిగింది ఆఖరుమెట్టు దిగుతూ సీత

'అదే ప్రశ్న మేమూ అడగా లనుకున్నాం' అన్నాయి రామం కళ్ళు

'తప్పకుండా' అని చేయి వూపాడు వీడ్కోలిస్తూ

ముగ్గురూ కదిలిపోతుంటే చూస్తూ నిలబడ్డాడు అన్నయ్య గురించి గొప్పగా మాట్లాడుకుంటూ, పట్నంలో అతని వైభవాన్ని విలాస జీవితాన్ని పరిపరివిధాల వూహలో ఏర్పడిన రూపాలతో వర్ణించుకుంటూ, ఆ ముగ్గురూ కనుచూపు మేర దూరం దాటిపోయారు అతని కళ్ళు చెమర్చాయి అంతరాంతరాల్లో ఎక్కడో అణచి ఉంచాలని ప్రయత్నిస్తున్న ఆవేదన సహనపుటెల్లల్ని చీల్చుకుంటూ అట్టహాసం చేస్తూ పైకి వచ్చింది

'భగవాన్ ! వీరి భవిష్యత్తు ?' అని ప్రశ్నించుకున్నాడు.

అక్కడ నిలబడలేక మేడమీదకు వెళ్లబోతూ కిటికీగొంచి వంటగదిలో ఉన్న అమ్మను చూశాడు. కష్టాల పరంపర వార్ధక్యాన్ని ముందుకు లాక్కొచ్చింది రవణ లెక్క వేశాడు తనకు పాతికేళ్లు దగ్గరపడుతున్నాయి అంటే, అమ్మకు నలభై అయిదు సంవత్సరాలు తల నెరసింది కళ్లల్లో దిగులుజారింది ముఖంమీద విధి రాసిన పురాణంలా గీతలు పడ్డాయి ఆమెలో సహజమైన చిరునవ్వు లేదు మనస్సులో ఎవర్నీ నమ్మకూడదన్న భావం, భయం 'ఈరోజు గడచింది—రేపు గడవదేమో !' అని బెంగ

పంచదార పాకం తయారవుతోంది

తనకోసం అమ్మ మిఠాయి వండుతోంది భగభగమనే మంట ముందు కూర్చుని అప్పడాల వత్తుతోంది 'టక్కు—టక్కు' మన్న చప్పుడు అతనిలో భయాన్ని, జీవితంపై వెగటును కలిగించాయి గుబగబ మేడమీదకు పోయాడు నాన్న సంపాదించగా మిగిలిన ఆస్తి ఆ ఒక్క ఇల్లు మాత్రం అది ఎప్పుడు నేలను కావలించు కుంటుందో తెలియదు తుప్పు పట్టిన కిటికీ వూచలు, బీటలుపడ్డ గోడలు, కిందకు వంగు తున్న దూలాలు, పగిలిన మెట్లు తన జీవితం కూడా వోనాడు కూలిపోతుంది కిటికీ వూచలకు, వాసాలకు రంగులువేసి, గోడలకున్న బీటలు కన పడకుండా సున్నం కొట్టిస్తే మాత్రం కలకాలం కలకలలాడుతుందా ? అలాగే అబద్ధం చెప్పి అమ్మను, తోబుట్టువుల్ని మోసగిస్తే మాత్రం నిజం దాగుతుందా ?

కిటికీ దగ్గరగా కూర్చుని ఆలోచించాడు

నాన్న పోయి ఆరు సంవత్సరాలు కావస్తోంది. చదువుకుని అభివృద్ధిలోనికి రమ్మని సద్బోధలు చేశారు వినకపోతే విసుక్కున్నారు కోపంతో కొట్టారు కాళ్లతో చావ తన్నారు ఫలితంలేదు. 'అభివృద్ధి' వుందని అతను నమ్మలేదు నాన్న ఉన్నంతవరకు బండి పట్టాలమీద నడచింది ఒక నాటి ఉదయం గుండె ఆగిపోవటంతో గుప్పిట్లో ఏమున్నది బయటపడింది మిగిలిన ఆస్తి యిల్లు—అమ్మితే వచ్చే డబ్బుతో ఏడాది కూడా గడవదు. అమ్మ అమ్మకూడదంది అప్పటిక్కూడా బాధ్యత అర్థంకాలేదు సీత ఏడాది పిల్ల—రామానికి రెండేళ్లు—గోపి ఎనిమిదేళ్లవాడు అందర్నీ అమ్మ ఎలా పోషిస్తుంది ?.. అక్కడక్కడ చిన్నచిన్న పనులు చేసేది

అప్పడాలు అమ్మింది ఇడ్లీలు చేసింది. ఉదయం నాలుగు గంటలనుండి రాత్రి పదకొండు దాకా పనిచేస్తూనే ఉండేది

రవణకు అర్థమైంది

కాని అవకాశం జారిపోయాక వివేకం కలిగింది అది అవివేకంతో సమానం చదువుకోనందుకు విలపించాడు 'లోకంలో బతకలేమా ?' అని మొండి ధైర్యంతో పట్నం చేరుకున్నాడు

చదువుకున్నవాడికే స్థానం లేనప్పుడు రవణకు దారేది ? తిరిగి తిరిగి హోటళ్ల సప్లైయరుగా చేరాడు ఆరు నెలలుపోయాక అమ్మకు ఉత్తరం రాశాడు.

'నీతో చెప్పకుండా పారిపోయి వచ్చినందుకు

దేశభాషావారపత్రికలలో సర్క్యులేషన్ ప్రకారం
'ఆంధ్రసచిత్రవారపత్రిక' ఐదవస్థానం ఆక్రమిస్తున్నది.

సత్యాసత్యాలమధ్య

ఎంతో బాధపడుతున్నా సిగ్గుపడుతున్నా నువ్వు పడే కష్టాలను చూసి సహించలేక మార్గాన్వేషణ చేశాను చివరికి మంచి ఉద్యోగం దొరికింది. ఇక్కడ వో పెద్ద కంపెనీలో గుమాస్తాగా ఉంటున్నా జీతం నూటయాభై రూపాయలు రెండేళ్ళు పోయాక ఎక్కువ చేస్తారు అంతా నీ ఆశీర్వాదం తమ్ముళ్ళకు, చెల్లాయికి నా దీవెనలు. ఇవేళ యాభై రూపాయలు పంపుతున్నా ఈ కింది చిరునామాకు నాకు ఉత్తరాలు రాయి'

ఆ ఉత్తరం పోస్టు చేస్తుంటే చేతులు వణికాయి

అంతరాత్మ 'మనసార ఆలోచించుకో' పర్యవసానం ఎలా ఉంటుందో!' అని ఘోషించింది కాని నిరాశ నిస్పృహలతో కృంగిపోతున్న అమ్మతో, తను నెలకు ముప్పైఫ రూపాయల జీతంలో హొటల్లో ఉన్నానని ఎలా చెప్పటం ? దుఃఖాన్ని మనసులో దాచుకుని నాన్నకు మళ్ళీ కన్ను మూస్తుంది. అందుకే ధైర్యంగా అబద్ధం రాసేశాడు అమ్మ వెంటనే రమ్మని జవాబు రాసింది మంచి దుస్తులతో 'టిప్—టాప్' గా దిగిన కొడుకును చూసి ఆమె మురిసిపోయింది నలుగురితో తన కొడుకు 'పట్నంలో పెద్ద ఉద్యోగస్తుడ' ని చెప్పుకుని మురిసిపోయింది

తల్లి కళ్లల్లో ఆనందబాష్పాలను చూసి అతను కూడా తన నిజస్థితిని మర్చిపోయాడు

ఆ ఆనందం శాశ్వతంగా నెలకొనాలంటే అబద్ధాలమీద అబద్ధాలు చెప్పాలి గొప్పగా నటించి అందర్నీ—ముఖ్యంగా కన్నతల్లిని—మోసగించాలి

'కాని ఎంతకాలం ఇలా ?' అని ప్రశ్నించుకున్నాడు

'ఎంతకాలంరా ఇలా ?' అంటూ అమ్మ మేడ మీదకు వచ్చింది అతనిముందు పళ్ళెంలో మిఠాయుండలుంచింది

'ఎందుకమ్మా ఇవన్నీ ? అసలే నీ ఆరోగ్యం బాగుండటంలేదు' అన్నాడు ఆమెకు తెలియక కన్నీటిని తుడుచుకుంటూ

'నీలాంటి కొడుకును కన్నందుకు మిఠాయుండలు చాలవురా'

మవునంగా వింటూ కూర్చున్నాడు

'ఎంతకాలంరా ఇలా ? పట్నంలో చిన్న ఇల్లు చూస్తే బాగుంటుంది అందరం ఒక్కచోటే కలిసి ఉండవచ్చు నువ్వు ఒంటరిగా హొటలు మెతుకులు తింటూ అక్కడ—నీ గురించి ఆలోచిస్తూ మేం ఇక్కడ—ఎందుకా అవస్థ చెప్పు ? ఈ ఇల్లు కూడా పాతది అమ్మితే అయిదు వందలు వస్తాయి వర్షాకాలందాకా వూరుకుంటే కూలిపోతుంది కూడా'

రవణ మాట్లాడలేదు.

పట్నంలో ఇంటఅద్దె ఇరవై రూపాయలకు తక్కువ ఉండదు తన ముప్పైఫ రూపాయల రాబడితో ఎన్నెన్ని గారడీలు చేయగలడు ? మూడు పదులు ఒకటో తారీఖున మణియార్డరు చేసి ఇంతకాలం తృప్తిపడ్డాడు

'అంతేకాదు కలిసిఉంటే కలుదు సుఖమన్నారు పెదువు కూడా నువ్వే ఆలోచించి చూడు నీ మాట యాభై రూపాయలలో మాకు మురెస్పై పంపుతున్నావు తతిమ్మా మాట యిరవై ఖర్చవుతున్నాయి నేను వంద రూపాయల్లో అంతా సర్దేస్తాను. నువ్వు ఆఫీసునుండి రాగానే కమ్మటి భోజనం తయారుగా ఉంటుంది అలసిపోయి ఇంటికి రాగానే హోటలుకు పరుగెత్తటం—అడ్డమైన కూడు తినటం—ఎందుకుచెప్పు ఇదంతా ?'

'అలాగేనమ్మా ! . చూద్దాం !' అన్నాడు

అమ్మ అంతటితో ఆ ప్రసక్తి చాలించింది

నాలుగ్గంటలకు పిల్లలు స్కూలునుండి తిరిగి వచ్చారు రవణ ముగ్గురికీ స్వయంగా దుస్తులు తొడిగాడు రామానికి ఎర్ర బెల్టు కట్టాడు అందుకు గోపి, సీత మూతులు ముడుచుకోలేదు క్రితంసారి గోపి కొత్త మేజోళ్ళు తెప్పించుకున్నాడు ఆ క్రితం సారి సీత ఆరు రంగుల్లో రిబ్బన్లు తెప్పించుకుంది కనక ఈ సారి రామం వంతు అందుకే ఎవరూ అసంతృప్తి వెల్లడించలేదు

అమ్మ తలుపు తాళం వేసుకుని అప్పడాల లమ్మకానికి బయలుదేరింది రవణ కాలవగట్టుకు షికారు బయలుదేరాడు ఆవూరు వచ్చినప్పుడల్లా కాలవ గట్టుకు వెళ్లటం అతని కలవాటు అక్కడ నీటికి దూరంగా పెద్ద బండరాయుంది అదే రవణ సింహాసనం గోపి, రామం, సీత చుట్టూ కూర్చుంటారు అతను చిత్రమైన కథలు చెప్తాడు. వింటూ పరవశులౌతారు అందులో అవ్యక్తానందం ఉంది

అలా నడుస్తుంటే ఎదురైన వ్యక్తి రవణను చూసి చిన్నగా నవ్వాడు

'నమస్కారమండి గిరిగారూ !' అన్నాడు రవణ

'ఏమోయ్ ! కులాసా ? సెలవు ఎన్నాళ్లు ? మీ హోటలు యజమాని సెలవిచ్చాడటయ్యా ? వట్టి జగడాలకోరు తలతిక్కమనిషి ఎంత కష్టపడి పనిచేసినా తృప్తి ఉండదు' అన్నాడు గిరి

అతను ఎం ఎ ప్యాసై కాలేజీలో లెక్చరరుగా ఉన్నాడు రవణను పట్నంలో తరుచు కలుసుకుని యోగక్షేమాలు విచారిస్తుంటాడు

రవణ నవ్వుతూ 'ఆయన మంచివాడండి—ఏమనిషికైనా ఒక్కొక్కప్పుడు ఉద్రేకాలు అదుపు దాటి ప్రవహిస్తాయి' అని ముందుకు సాగిపోయాడు

ఇంతసేపూ హుషారుగా అడుగులు వేస్తున్న గోపి ఆలోచిస్తూ బరువుగా నడక సాగించాడు

'అన్నయ్యా ! హోటలు యజమాని నీకు సెలవివ్వట మేమిటి ? ఆఫీసు మేనేజరుకదా ఇవ్వాల్సింది ?' అనడిగాడు

రవణ గతుక్కుమన్నాడు

క్షణక్షణానికి ఎదుర్కొనే ప్రశ్న—

'ఇదిగో పగిలిపోతా' నని బెదిరించే నీటి బుడగలా గిరి ఆ సమయంలో ఎందు కెదురుపడాలి ? అసందర్భంగా ఆ ప్రశ్న ఎందుకు వేయాలి? మరో అబద్ధం చెప్పి గోపిని నమ్మించాలి

'అదా ! గిరి తమాషా మనిషిలే ! ఆరు రోజులు భోంచేయకపోతే ఆరు రూపాయలు దండుగ అందుకే హోటలు యజమాని వూరికి వెళ్లొద్దని బతిమాలుకుంటాడు' అని నమ్మించేట్టు నవ్వాడు

గోపి ఏదో అర్థమైనట్టు తల విలువునా ఆడించాడు

కాలవగట్టు చేరుకున్నారు. నీరు ప్రశాంతంగా ప్రవహిస్తోంది గట్లమీదున్న పిచ్చి పూలమొక్కలు గాలి పాడుతూన్న సంగీతం విని ఆనందంలో తల లూగిస్తున్నాయి ఆవులమంద ప్రకృతిని విడవలేక విడవలేక విడిచి కారగారానికి కదలిపోతోంది రవణ బండరాతిమీద కూర్చున్నాడు అతని మనసు అలల్తో ఎగిరిపడే సముద్రంలా ఉంది ఏనాడూ లేని అశాంతి ఆవరించింది

'ఊ ! అన్నయ్యా ! కథ చెప్పు !' అంది సీత

'ఇవేళ్టికి కథ వద్దు ఇలా సరదాగా కూర్చుందాం—' అన్నాడు రవణ

అతనిలో కల్పనాశక్తి నశించింది

'అన్నయ్యా ! .. ఆ గిరికి జీత మెక్కువా ? నీకా ? మీ యిద్దరిలో ఎవరు గొప్పవారు ? అతనికి మల్లే నువ్వు రంగురంగుల బట్ట లెందుకు తొడక్కోవు ?' అనడిగాడు గోపి

ఇద్దరు మనుష్యులు ఒక అడుగు దూరంలో కూర్చొని మాట్లాడుతున్నారు.

ఒకడు (హఠాత్తుగా) రెండవ వానిని ద్దేశించి: "గాడిద" అన్నాడు హేళనగా.

రెండవవాడు:- ఒక అడుగు దూరంలో అన్నాడు.

వై. ఆర్. సురేశ్ కుమార్ (మదరాసు)

'అన్నయ్యే గొప్పవాడు అమ్మ చెప్పింది గిరి ఉత్త మేష్టారుట మన బళ్లో మేష్టారులా గన్న మాట అన్నయ్య అలా కాదు ఎంచక్కా ఆఫీసుకు వెడతాడు ఆఫీసే బాగుంటుంది' అన్నాడు రామం

అతను వాళ్ల మాటలేవీ చెవిని వేసుకోటం లేదు తల్చుకుంటే నవ్వొచ్చింది పట్నంలో చిన్న ఇల్లు ! . చుట్టూ ప్రహరీగోడ పూలమొక్కల వరుసలు బర్మా టేకుతో తయారైన టేబిలు తను చక్కటి దుస్తులు వేసుకుని ఆఫీసుకు వెళ్లటం, రావటం, అమ్మ వూహలో మెదిలే నిజాలివి కావచ్చు కాని నిజాన్ని ఆమె సహించగలదా ? ఉదయం ఆరు గంటలనుండి సాయంత్రం ఏడు దాకా, నిర్విరామంగా 'దోసె, ఇడ్లీ, పకోడీ' అంటూ మంత్రం జపిస్తూ వచ్చే పోయేవార్ని సహనంతో సత్కరించి, ఎనిమిదింటికి సహించని సాంబారు కూడు తిని చీకటి గది చేరుకోవాలి ఆ గది పొడవు పన్నెండు అడుగులు వెడల్పు ఆరు అడుగులు ఒకే వృత్తికి చెందిన ఇద్దరు వ్యక్తులు ఆ గదిలో—తొమ్మిదింటికి మేను వాలిస్తే తెల్లవారేదాకా కన్ను తెరవటంలేదు. వళ్లంతా నొప్పులు. జీవితం మీద విస్పృహ, అందమైన వస్తువులు ఎదురుపడితే అసహ్యత, ప్రపంచంమీద అర్థంలేని ప్రతీకారవాంఛ

అమ్మ నమ్ముతున్న జీవితానికి, వాస్తవికతకు ఎంత వ్యత్యాసం ?

'అన్నయ్యా ! ఏడు కావస్తోంది చీకటి పడి దీపాలు కూడా వెలిగాయి నువ్వు కథ చెప్పక రాతి బొమ్మలా కూర్చున్నావు ఇంటికి పోదాం పద—' అన్నాడు రామం

రవణ మవునంగా బయలుదేరాడు.

అన్నయ్యలో హఠాత్తుగా కలిగిన మార్పుని గమనించి కారణాలు ఊహించుకోలేక వూరుకున్నది ఒక గోపి మాత్రం

ఇల్లు ఫర్లాంగు దూరంలో ఉంది

'గోపి ! ... మీరు ముందుకు నడవండి నేనిప్పుడే అరగంటలో గిరిని కలుసుకుని వస్తాను' అంటూ రవణ సందు మలుపు తిరిగి అదృశ్యమయ్యాడు

'అన్నయ్య చిత్రంగా ఉన్నాడు కదూ ?' అనడిగాడు గోపి తతిమా ఇద్దరూ అవునన్నట్టు తల లూపారు

రవణ, గిరి ఇల్లు చేరుకునేసరికి అతను ముందు గదిలో కూర్చుని ఏదో పుస్తకం చదువుకుంటున్నాడు రవణను చూడగానే చిరునవ్వుతో ఆహ్వానించాడు

'ఏవిటి విశేషాలు రవణా !' అన్నాడు గిరి

'ఈ గిరి కంటె తను గొప్పవాడని అమ్మ అనుకుంటోంది'

ఎవరో రవణ చెవిలో ఈ రహస్యాన్ని జ్ఞాపకం చేశారు

రవణ చెప్పదలుచుకున్నది చెప్పలేక కొంత తటపటాయించాడు

'చెప్పవోయ్ మహానుభావా ! ... ధైర్యంగా ...' అన్నాడు గిరి

'నేను హోటల్లో సర్వరుగా పనిచేస్తున్న మాట నిజం కాని మీరు ఈ విషయం ఎవరికీ చెప్పకూడదు ఇందాకా మా తమ్ముడు ముందు కుండ బద్దలు కొట్టారు నేను ఎంతగానో బాధ పడ్డాను మీరు మరోలా అనుకోకూడదు' గిరి ఆశ్చర్యంగా చూశాడు

'అదేవిటోయ్ రవణా ! దొంగతనం చేయనంత కాలం ఏపనైనా మంచిదే సర్వరుగా ఉండటం తలవంపు కాదు అందులో తప్పేమీ లేదు'

'అదికాదండి ఒకర్ని వంచించనంతకాలం, మీరన్నట్టు, ఏపని చేసినా తప్పులేదు కాని మా అమ్మ నా స్థితిగతులు తెలిస్తే ఎంత బాధ పడుతుందో చూడండి పుట్టినప్పట్నుంచి నా మీద ఎన్నో ఆశలు పెట్టుకున్నారు ఆమె మనసు సున్నితమైంది తమ్ముళ్లూ, చెల్లాయి పసి వయసులో ఉన్నారు ఆమె పునాదిగా నిలబడకపోతే మా కుటుంబం నిలవదు అందుకని అమ్మ మనసు చల్లగా ఉండటమే నా లక్ష్యం. అందుకే నేను

సత్యాసత్యాలవ ధ్య

ఓ కంపెనీలో క్లర్కుగా ఉన్నట్టు అబద్ధం చెప్పాను. నిజం తెలిస్తే'

గిరి ఆశ్చర్యంగా నవ్వాడు

'రవణా! నువ్వు చిన్న పిల్లవాడివి కావు మన వ్యక్తిత్వాలమీద ప్రయోగాలు తగవు ఓ పెద్ద భవనాన్ని అతికష్టంమీద నిర్మించి, చివరకు చేతులారా నిర్మూలించేకంటే, అసలు కట్టకపోవటం మంచిది మీ అమ్మ మనసులో లేనిపోని ఆశలు, కోరికలు సృష్టించి, నమ్మించి, ఆఖరుకు గుప్పిట తెరచి 'ఏమీలేదు గాలి తప్పించి' అని పరిహాసంగా నవ్వటం ఎంత ప్రమాదకరమో ఆలోచించు. ఒకనాడు నిజం తప్పక బయటపడుతుంది

రవణ ఆలోచిస్తూ కూర్చున్నాడు

అతనికి గిరంటే గౌరవం, అభి నం ఉన్నాయి.

హోటల్లో పని కుదిర్చింది గా అతనే!

గడియారం ఎనిమిది కొట్టింది

'అంటే ఇప్పుడు నన్నేం చేయమంటారు?

'మించిపోయిందేమీ లేదు విజ్ఞానార్జనకు వయసంటూ లేదు ముసిలితనంలో కూడా మనసు చురుగ్గా పనిచేస్తుంది నా దగ్గరకు వస్తే తెలియనివన్నీ చెప్తాను ఎనిమిది దాకా చదివావు ఇంగ్లీషు బాగా ఇంప్రూవ్‌చేస్తే మెట్రిక్‌కి వెళ్ళవచ్చు ఆపైన నిజంగానే క్లర్కుగా చేరొచ్చు అధైర్యపడకు—'

రవణ నమస్కరించి బయట కొచ్చాడు

గిరి సలహాను పదేపదే మననం చేసుకుంటూ 'ఇది సాధ్యమా?' అనుకున్నాడు అత నిల్లు చేరుకునేసరికి ముగ్గురూ అరుగుమీద కూర్చున్నారు. అన్నయ్యను చూడగానే గోపి చెంగున కిందకు గెంతి చేయి పుచ్చుకున్నాడు

'అన్నయ్యా! రామం ఏడుస్తున్నాడు—నీకోసం మేమంతా ఎదురు చూస్తున్నాం' అన్నాడు.

రవణ రామం ప్రక్కకు చేరి 'ఏమైందిరా?' అనడిగాడు

అనునయంతో దుఃఖం ఎక్కువై అతను మరింత గట్టిగా ఏడ్చాడు

'నేను చెప్తాను అన్నయ్యా! చలమయ్యగారున్నారు చూశావూ! ఆ రెండంతస్థుల మేడమీద—ఆయన కొడుకు, రామం ఆడుకొంటూ మాటా మాటా అనుకున్నారు వాడు కోపంతో వాణ్ణి చావగొట్టాడు ఆ అబ్బాయి ముఖం గీరుకుపోయి రక్తం వచ్చిందన్నయ్యా! చలమయ్యగారు వూళ్లో లేరు వాళ్ల అన్న ఇంకా ఇంటికి రాలేదు'

గోపి అభినయిస్తూ, భయంతో వివరించాడు పరిహాసం, నిరసన, ఆశ్చర్యం, కోపం అన్నీ అందులో ఉన్నాయి

రవణకు భయం వేసింది చలమయ్య, అతని సంతానం—అందరూ సంస్కార రహితులు అతనితో ఏదో ఒక విషయంలో పేచీ పడింది ఒక్క తన కుటుంబమే! అతని వాగ్ధాటికి అందరూ గడగడలాడారి

అమ్మ కూడా బయటికి వచ్చింది

'ఇంతకూ రగడ ఎక్కడ వచ్చిందిరా రామం?' అవడిగాడు రవణ

'మరేమో అన్నయ్యా—వాడు నీ గురించి ఏదేదో

అన్నాడు. నువ్వు తీసుకొచ్చిన కిళ్ళీ అడుక్కునే వాళ్ళ కట్టుకునేదట నువ్వేమో ఆఫీసులో పని చేస్తున్నావని అబద్ధ మాడుతున్నావట హోటల్లో పెసరట్లు అమ్ముతుండగా వాడి అన్న చూశాడట కోపం వచ్చి కొట్టాను'

రవణ నిర్ఘాంతపోయాడు

'ఏదో ఒకనాడు నిజం బయట పడుతుంది' అన్నాడు లీలగా కనిపించి గిరి

'అవును దాగదు' అనుకున్నాడు రవణ తామాన్ని దండించి ఏం లాభం ? అతని చిన్ని గుండెలో చిరస్థాయిగా విశ్వాసాన్ని కలిగించటం తన తప్పు చలమయ్య కొడుకు తను హోటల్లో పనిచేస్తుండగా చూసివుండవచ్చు ఇతరులకు హాని చేయకుండా బతికితే మాత్రం చాలదు తను చేస్తున్న ప్రతి పని రుజావు చేయాలి ఏమాత్రం అనుమానం కలుగకూడదు సంఘంలో కొందరు (ధర్మస్థాపనకు పూనుకున్నవారు) చీకటి రాత్రుళ్లలో ముసుగులు వేసుకుని, చడీ చప్పుడు లేకుండా రవణలాంటివార్ని వెంబడించి, రహస్యాలు కనుక్కుని నిజానిజాలు ప్రచారం చేస్తారు 'మన కెందు'కని పూరుకోరు

'ఏమిటన్నయ్యా ఆలోచిస్తున్నావ్ ? అతని మాటలు నిజమని మేం నమ్మటంలేదు' అన్నాడు గోపి

రవణ బలవంతంగా నవ్వాడు

అనుకున్నట్టు అయిదు నిమిషాల్లో చలమయ్య పెద్దకొడుకు, తన తమ్ముణ్ణి ఈడ్చుకుంటూ రానే వచ్చాడు

'ఏమయ్యా ! నీ తమ్ముడికి పళ్ళు కొవ్వెక్కిందా ? .. వదలగొట్టమంటావా ఏం ? హోటల్లో పనిచేసేవాడి తమ్ముడికి ఇంత తల తిక్క పనికిరాదు ఎలా రక్కేశాడో చూడు! వళ్ళు దగ్గరుంచుకోమను' అనరిచాడు

రవణ చటుక్కున అతని చేతులు రెండూ పట్టుకున్నాడు

'శివం ! నాకోసం అతణ్ణి క్షమించు మంచీ చెడూ తెలియని పసివాడు మనం ఒకర్నొకరు పోషించుకోటం మంచిదికాదు' అన్నాడు

శివం మరో నాలుగు 'వార్నింగులు' విసిరి వచ్చినట్టే తుఫానులా పోయాడు

రవణ అక్కడ నిలబడలేకపోయాడు చరచర మేడ చేరుకున్నాడు దుఃఖం పొంగి పొరలింది తల గోడకేసి బాదుకొన్నాడు

'భగవాన్ ! నాలో ఎందు కిలాంటి ఆలోచనలు, ఆవేశాలు పుట్టిస్తున్నావ్ ? నా జీవితాన్ని ఎందు కిలా నరకంలో విసిరేస్తున్నావ్ ?' అనడిగాడు కన పడని దేవుణ్ణి

అమ్మ ముఖంలో మార్పులు అతను సరిగ్గా గమనించలేదు శివానికి తను క్షమాపణ చెప్పుకున్నప్పుడు అందరూ ఆశ్చర్యపోయారు ఇంతకూ రామం తెలిసి చేసిన తప్పేమిటి ? నమ్మిన నిజాన్ని సమ వయస్కుడు పరిహసిస్తే 'కాదు' అన్నాడు దాన్ని తాను సహించలేక ఎదురు తిరిగాడు తను నిజంగా ఉద్యోగస్థుడైతే తల వంచుకుని నిలబడ వవసరంలేదు కాని ఆ ఔన్నత్యం తనకు లేదు లేని గౌరవాన్ని అంటించుకుని, గాలికి పూటకుండా, నీటికి కరక్కుండా కాపలా కాయవలసి వస్తోంది. అమ్మ మౌనం అతన్ని మరింత బాధించింది

క్రింద సంభాషణ స్పష్టంగా వినపడింది.

'అది కాదురా గోపీ ! ఆ శివం ముందు అన్నయ్య ఎందు కలా భయపడుతున్నాడు ? అత నేమో ఊరమ్మటపడి తిరుగుతున్నాడు. చదువు సంధ్యలు లేవు అలాంటప్పుడు మన అన్నయ్య అతనికంటే గొప్పవాడుకదా ! మరెందు కూరుకున్నాడు ? పట్టుకుని చావగొట్టాలి కాని' అంటున్నాడు రామం ఇంకా ఏడుస్తునట్టున్నాడు. ఎక్కిళ్ళ చప్పుడు

ఎవరో ఒక్కొక్క మెట్టే ఎక్కి వస్తున్నారు

రవణ చటుక్కున కళ్ళు తుడుచుకుని నవ్వటానికి సిద్ధమయ్యాడు

'అన్నయ్యా ! అన్నం తిందాం రా !' అంది సీత ఆ వెనుక గోపి, రామం కూడా వచ్చారు.

'అరెరె ! ... అన్నయ్య ఏడుస్తున్నాడు' అంది సీత

ఒకాయన :- ఏమండోయ్, ఇంట్లో ఏమిటండీ ఆ చప్పుడు - బిందెలూ కంచాలు తెగజోరుగా మోగుతున్నాయి.

రెండో ఆయన : ఉష్ అరే వయ్యా మా ఆవిడ పుట్టింటి నుంచి వచ్చింది.

వి. రామకుటుంబరావు, (తెనాలి)

ముగ్గురూ అతని చుట్టూ చేరి కన్నీరు తుడిచారు రవణ ఇబ్బోన్ని మరిచాడు

ఆవేశంలో ఆ ముగ్గుర్నీ ఒక్కసారి కావలించుకున్నాడు.

భోజనం దగ్గర కూడా అమ్మ మౌనంగానే ఉంది

'శివానికి పోయేకాలం అందుకే అలా వాగుతాడు న్నాడు నా కొడుకును దుయ్యబట్టినందుకు ఫలితం అనుభవించకపోడు' అని మాత్రం అంది

రవణ పెట్టె సర్దుకోసాగాడు

'వెళ్లిపోతున్నావా అన్నయ్యా !' అంది సీత దిగులుగా

'అవునమ్మా ! సెలవు ఒక్కరోజు మాత్రమే! పొద్దున్న పనిలోకి పోవాలి' అంటూ చిన్నారి బుగ్గలు ముద్దుపెట్టుకున్నాడు

'నేను నీ పెట్టె సవిరిస్తానుండు' అంటూ గోపి ముందుకు వచ్చాడు అందులో సర్దటాని కేమున్నాయి ? ఓ పంచె,రెండు తువ్వాళ్ళు, బనీను, వాసననూనెసీసా, అద్దం, దువ్వెన అంతే

'అన్నయ్యా ! నువ్వు రంగు రంగుల పంట్లాంలు మాకు చూపించవూ !' అది రామం ప్రశ్న ఎందరో ఎన్నో పేర్లు చిత్రంగా చెప్పుకోగా విన్నా డతను. అక్నీస్, గబర్డీన్, టెరిన్ .... అవన్నీ అన్నయ్య దగ్గరుండితీరాల్సిందే !

'ఒక్కరోజు కోసం అన్నీ ఎందుకు మోసుకు రావటం ? అందుకని అక్కడే ఉంచేశా' అన్నాడు— నిజాని కతని కున్నవి రెండే జతలు.

ఆ రాత్రి రవణ ఎన్నో కథలు చెప్పాడు.

అందులో డాక్టరు కథ కూడా వచ్చింది.

'గోపి గొప్ప డాక్టరవుతాడట !' అంది సీత.

'నేను ప్లీడ రవుతాను' అని సంబరపడ్డాడు రామం

'ఎలా ? మిమ్మల్నందర్నీ ఎవరు చదివిస్తారు ? బోలెడు డబ్బు కావాలిట' అది సీత సందేహం

'అన్నయ్యే చదివిస్తాడు' అంది సగం నిద్రలో ఉన్న అమ్మ

ఓ పెద్ద భవనం రంగురంగుల అద్దాల తలుపులు హాల్లో ఓ ముసలావిడ కూర్చుని హరికథ వింటోంది. మెర్క్యురీలైటు దివ్యంగా వెలుగుతోంది నౌకరు హడావుడిగా అటూ యిటూ తిరుగుతున్నాడు ఆమెకు కొంత దూరంలో సోఫాలో కూర్చుని ఓ నడి వయస్కుడు ఏదో పుస్తకం చదువుకుంటున్నాడు. మెడికల్ చెస్ట్‌తో ఓ యువకుడు ఆమె ముందు కూర్చుని ఏవేవో చెబుతున్నాడు మరో అయిదు నిముషాలకు నల్లకోటుతో మరో యువకుడు. కాలేజీనుండి ఇంటి కాలస్యంగా వస్తున్న యువతి.

మరుక్షణం వంటింట్లోంచి మంటలు, పొగలు, ఏదో పెద్దగా పేలిన చప్పుడు, అగ్నిజ్వాలలు, సూర్యగోళం కళ్ళదగ్గర కొచ్చిన భ్రమ

అంటే—ఆ వైభవం చెదిరిపోయింది.

హోటల్లో ఫలహారాలు అందిస్తున్న ముగ్గురు యువకులు

రవణ ఒక్క కేకతో మేలుకున్నాడు.

అంతా కల—మొదటిభాగం అబద్ధమని తెలుసు. రెండోభాగం నిజమా ? .... చీకటి క్రమంగా చెదురుతోంది

గబగబా మొహం కడుక్కుని స్నానంచేసి తమ్ముళ్లను, చెల్లాయిని నిద్ర లేపాడు అరగంటలో అందరూ బస్సుకు బయలుదేరారు.

'రవణా ! నామాటలు జ్ఞాపకం ఉంచుకో. వీలైనంత త్వరలో ఇల్లు చూడాలి. మా కిక్కడేం బాగాలేదు. అంతా వచ్చేస్తాం' అంది అమ్మ రవణ సరేనని తలూపాడు

బస్సులో కిటికీ వారగా కూర్చున్నాడు పిల్లలు ముగ్గురు వరుసగా నిలబడ్డారు కళ్లల్లో కరడు కట్టుకుపోయిన అమాయకత్వం, అనురాగం, ఆప్యాయత, అన్నయ్యంటే అభిమానం అతని కళ్ళు చెమర్చాయి

బస్సు కదిలిపోతుంటే ముగ్గురూ వీడ్కోలిచ్చారు

* * *

మర్నాటినుండి అంతా మామూలే ! కొత్త అనుభూతులు, ఆనందాలు లేవు ముతక చొక్కా తొడుక్కుని, చెవిలో పెన్సిలు దోపుకుని 'ఆ . ఏంకావాలిసార్ !' అంటూ అడగటం—కళ్ళ కెదురుగా కనుపిస్తున్నా తిమబండారాల పట్టిక వప్పచెప్పటం. అందులో 'వేడి' గా ఉన్నది, 'చల్లబడ్డవి

సత్యాసత్యాలమధ్య

విడమర్చి చెప్పాలి ధరల పరిశీలన—మధ్య మధ్య యజమాని కేకలు అలా రోజు గడిచిపోయింది. ఆలోచించేందుకు తీరికలేదు ఎనిమిది గంటలకు ఉడికీ ఉడకని నాలుగు మెతుకులు కొరికి గిరి ఇంటికి వెళ్లాడు

గిరి ఆదరంతో మాట్లాడాడు. దిగజారిపోతున్న ఆశాభావాన్ని లేవనెత్తి ఉత్సాహం పోశాడు. రెండు మూడు ఇంగ్లీషు పుస్తకాలు చదివించాడు. ఆనాడు పది గంటలకు గదికి తిరిగి వస్తుంటే మనసు తేలికైనట్టనిపించింది

రోజులు అలాగే గడుస్తున్నాయి

అజ్ఞాతంలో కూరుకుపోయిన తన విజ్ఞానాన్ని తవ్వి తీయటానికి యత్నిస్తున్నాడు గిరి శాయశక్తులా సాయం చేశాడు శివం తన్ను గురించి తన ఉద్యోగం గురించి ప్రచారం చేస్తున్నట్టు, అమ్మ ఏడుస్తున్నట్టు గోపి రాశాడు అపూర్వ వదలి పట్నంలో కొడుకుతో ఉండాలన్నది ఆమె కోరిక

ఓనాడు మధ్యాహ్నం అతను తన గదికి తిరిగి వస్తుంటే నటరాజన్ గబగబ పరుగెత్తు కొస్తున్నాడు

'రవణ ! మీ అమ్మ, తమ్ముళ్ళు, చెల్లాయి వచ్చారు. గంటన్నరైంది నీకోసం ఎదురు చూస్తున్నా అలస్యమైందే ?' అన్నాడు

పిడుగుపడ్డట్టయింది అమ్మ ఇంతగా సాహసిస్తుందని అతననుకోలేదు

'ఆలోచిస్తున్నావేం ? .... పద ! వాళ్ళింకా భోంచేయలేదు'

రవణ అతనికేసి దీనంగా చూశాడు అతను చెప్పగా రాజన్ అంతా విన్నాడు

'ఎంతపని చేశావయ్యా ? ఆమెను నమ్మించటం చాలా కష్టం అందుకేగామోలు, ఆమె నువ్వా గదిలో ఉన్నావంటే నమ్మలేకపోయింది ఆ పిల్లలు కూడా 'అన్నయ్య ఆఫీసునుండి వస్తే' దని అన్నం తినకుండా కూర్చున్నారు ఇందులో ఏదో రహస్యం ఉందని నేను పూరుకున్నా'

'రాజన్ ! నువ్వు నాకొక్క సాయం చేయాలి, నీ రుణం ఎలాగైనా తీర్చుకుంటాను చీకటనేది నాకు కొత్తకాదు కాని, ఏ ఆశయంతో ఇన్నాళ్లూ నిజాన్ని దాచిఉంచానో, అది నెరవేరలేదు అమ్మనెలాగైనా నమ్మించితీరాలి ఎన్నో అబద్ధాలాడాను. మరికొన్ని ఆడితే తప్పేముంది ? నేను ప్రస్తుతం ఊళ్లో లేనని, ఆఫీసు డ్యూటీమీద పొరుగూరు వెళ్ళానని ఆమెకు చెప్పు ఆమె కక్కడన్ని సదుపాయాలు జరిగేట్టు చూడు కావలసినంత డబ్బు నేను ఎలాగో ఒకలాగ ఇచ్చుకుంటాను'

చేతులు రెండూ పట్టుకుని అర్థించాడు

ఆనాడు శివాన్ని కూడా అలాగే బతిమాలాడు

రాజన్ సరేనని రెండడుగులు ముందుకుపోయి ఆగి 'అలా ఆమెను ఎన్నాళ్ళు నమ్మించమంటావ్ నీకోసం నెల్లాళ్ళు తిష్టవేస్తే ఏంచేయను ?' అనడిగాడు

'మరో ఉపాయం ఏదైనా తట్టకపోదు.'

రాజన్ కదలిపోయాడు. తనకోసం వేయి కళ్లతో ఎదురుచూస్తున్న గోపి, రామం, సీతలను తల్చుకునేసరికి అతనికి ఆవేదన ఆగిందికాదు కాని నలుగురూ నడిచే రోడ్డుమీద ఎలా ఏడవటం ? కన్నీరు చూసి వచ్చే పోయేవారంతా గుమిగూడి 'ఏమైంద' నడుగుతారు తన కథ విని పాపం ! అమాయకుడు !' అని పెదవి చప్పరించి వెళ్లిపోతారు అలా వేయిమంది ఒక్కసారి పెదవులు చప్పరిస్తే, ఆ మహాధ్వని వినలేక భయంతో దుఃఖం తనంతట తనే అణగారిపోతుంది కనక నిర్జన ప్రదేశం చేరుకుని ఏడవాలి .... పాపం ! ఆ ముగ్గురూ, అన్నయ్యతో పట్నమంతా తిరగొచ్చని సంబరపడుతూంటారు నిజం చెప్పివుంటే ఇలా మొహం చాటు చేసుకుని తిరగ నక్కర్లేదు.

ఈ ముళ్ల పొదల మధ్య అతని కర్థంకాని ప్రశ్న ఒక్కటే !

'ఈ నాటకం ఎంతకాలం నడుస్తుంది ? దానికి ముగింపెప్పుడు ?'

అలా రెండు రోజులు గడిచాయి

హోటల్లోనే అతని మకాం. బయటికి వెళ్లేటప్పుడు కూడా అతి జాగ్రత్తగా ఉండేవాడు. మంచి బట్టలు వేసుకుని బయటకు వచ్చేవాడు. అనుకోకుండా అమ్మ ఎదురుపడితే తను 'ఉద్యోగస్తుడ' ని ఆమె అనుకోవాలి

రాజన్ అలన్ని కలుసుకుని అంతా చెబుతూనే ఉన్నాడు

'అమ్మ నా మాటలు నమ్మిందా ?' అనడిగాడు రవణ

'నమ్మినట్టే కనిపించారు . . రెండు రోజుల్లో వెళ్లిపోతా నన్నారు నీ జీవితం గురించి ఆమె వూహాలు వింటుంటే నా కాశ్చర్యంగా ఉంది నువ్వు త్వరలో యిల్లు చూస్తానన్న సంబరం వో వంక— నువ్వు కనబడలేదనే బెంగ మరోవంక

నీ తమ్ముళ్లు, చెల్లెలు నిన్ను తెగ పొగిడేస్తున్నారు ఆ కోణంలోంచి చూస్తే నువ్వు అదృష్టవంతుడివి '

రవణ వింటూ వూరుకున్నాడు

మూడోనాడు సాయంత్రం అతను యధాప్రకారంగా గిరి యింటికి వెడుతున్నాడు

'అన్నయ్యా ! అన్నయ్యా !' అన్న పిలుపు విని చటుక్కున ఆగి వెనక్కి తిరిగి చూశాడు ఇరవై గజాల దూరంలో పరుగెత్తుకువస్తున్న రామం కనిపించాడు అతను భయపడినట్టే అందరూ తటస్థపడ్డారు గోపి, సీత, అమ్మ, రాజన్ అందరూ గుండె దిటవు చేసుకుని చిరునవ్వు నవ్వాడు

చిన్నిరామం పది గజాల దూరంలో ఉన్నాడంతే!

అది రెండు రోడ్ల కూడలి రెండడుగుల్లో రామం అన్నయ్యను కలుసుకుంటాడు కాని—

ఒక్క అంగలో సందులోంచి లారీ వచ్చి మీద పడింది

'అయ్యో ! రామం !'—ఎన్నో కంఠస్వరాలు ఒక్కసారిగా ఈమా టన్నాయి

ఆ చిన్న గుండెలో అన్నయ్యమీద ఉండే ప్రేమ ఎర్రటి రక్తంగా బయటపడి కాళ్లను చేరుకుంది. పూర్తిగా పెద్ద చక్రాలకింద రామం, చుట్టూ జనం, అమ్మ గుండెలు బాదుకుంది

రాజన్ ఏం చేయటానికి తోచక నిలబడ్డాడు. రవణ ఏడవలేదు. అంతులేని దుఃఖం అగ్నిజ్వాలలా పైకిలేచి కన్నీటిని మింగివేసింది. మిగిలిన రామం కేసి చూశాడు. అతను కొనిచ్చిన ప్లాస్టిక్ బెల్టు మాత్రం చెక్కు చెదరకుండా ఉంది.

'అమ్మా ! రామం చచ్చిపోయాడావ్మా ?' అనడగ్గలిగింది ఒక్క గోపి మాత్రమే

ఆసుపత్రిలో నర్సులు, డాక్టర్లు ఆ మృత కళేబరంతో ఏం గారడీలు చేయగలరు ?

* * *

రామం పోయి నెల రోజులు దాటాయి.

ముగ్గురితో వచ్చిన అమ్మఇద్దరితో తిరిగిపోయింది.

గోపి ఉత్తరాలు రాస్తూనే ఉన్నాడు

'సీత బాగా చదువుకుంటోంది అమ్మ అన్నానం ఏడుస్తోంది. శివం తమ్ముడు రామానికి మా బాగా అయిందని సీతతో అన్నాడుట 'నువ్వు వచ్చాక వాణ్ణి చితక తన్నాలి. ఈ వూరు మాకు బాగాలేదు నువ్వు త్వరగా ఇల్లుచూడు అన్నయ్యా!'

అతను అమ్మనూరడిస్తూ ఉత్తరాలురాస్తాడు

ఒకరు తన(కొడుకుతో): కష్ట సుఖాలలో మనమంతా పాలు పంచుకోవాలి గాని విసుగు చెంద రాదురా.

కొడుకు: నాన్నా ఎన్ని పాలుకొని ఎంతమంది పంచుకోవాలి.

యం. శాంతి, (అరసవల్లి)

మనసులో ధైర్యాన్ని నెలకొల్పి, గిరి దగ్గరకు వెళ్లి చదువుకుంటూనే ఉన్నాడు

'రవణా ! నేను తప్పుపడుతున్నా ననుకోకు. మీ రామం పోవటానికి కారణం నువ్వే ! ఎందుకంటావా ... '

'నాకు తెలుసు—మీరు చెప్పనక్కరలేదు దయవుంచి చచ్చిన పామును కర్రతో కొట్టకండి' అని గట్టిగా ఏడ్చేశాడు

'రవణా ! ఏడ్చి లాభంలేదు నిష్కారణంగా తమ్ముడు పోయాడు ఇప్పటికైనా మేలుకో మీ అమ్మతో నిజం చెప్పేయ్. అబద్ధం చెప్పటం సులువు కాని, దాని పర్యవసానాలు ప్రమాదకరమైనవి నీ విషయంలో ఒక నిండు ప్రాణం పోయింది లోకంలో అందరూ గొప్పవారు కాలేరు ధనవంతులు కాలేరు ఉన్నదానితో సుఖంగా ఉండటమే మేలు ఒక్కసారి ఆలోచించి చూడు నువ్వు ఉద్యోగస్థుడవని అబద్ధం చెప్పి నమ్మించినా, ఆర్థికంగా ఎలాంటి అభివృద్ధి లేదు ముప్పై రూపాయల కెక్కువ పంపలేవు అలాంటప్పుడు నిజాన్ని ఒప్పేసుకుని మనోబాధలు లేకుండా బతకటం ఉత్తమం. మీ అమ్మను, ఈ వూరు వచ్చేయమను. మా యింట్లో వో గదిస్తాను .... రెండు మూడేళ్లలో నీకెక్కడా ఏదైనా ఉద్యోగం దొరక్కపోదు ఈ వివేకం ముందే కలిగితే బాగుండేది ' అని గిరి చెప్పుకుపోయాడు.

రవణ నమస్కరించి వచ్చేశాడు.

గిరికి ఎలాంటి సమాధానమూ చెప్పలేదు.

అతను ఆలోచిస్తూ నడిచాడు

ఈ నటనవల్ల అన్నీ బాధలే—రైలు స్టేషనులో కూలీ 'దొరవారు' అన్నాడు రామం కూలి మనిషి పెట్టె తీసుకు వెళ్లితీరాలన్నాడు శివం శివమెత్తినట్టు ఎగిరిపడితే చేతులు (కాళ్లు?) పట్టుకుని ప్రాధేయపడవలసి వచ్చింది గోపి డాక్టరవుతాడు. రామం ప్లీడ రవాల్సింది అడుగడుక్కీ గండాలు.

యజమాని ముందు నిలబడి 'అయ్యా ! నాకొక్కరోజు సెలవు కావాలి' అన్నాడు

ముఖం చిన్నదిచేసి, కళ్లు చిట్లించి ఏదో గొణుక్కునే యజమాని 'సరే ! . . . కాని ఎందుకు ?' అనడిగాడు

'మా అమ్మను, తమ్ముణ్ణి, చెల్లెల్ని తీసుకు రావాలి' అన్నాడు పైకి

'అంతేకాదు అమ్మతో అంతా చెప్పేసి క్షమాపణ వేడుకుంటాను గుండెలో బరువు దిగిపోయి తేలికౌతాను ' అనుకున్నాడు లోపల

పెట్టె తీసుకుని పూరీ ప్యాసింజరులో బయలుదేరాడు ఆడంబరంలేని రూపం—

ఎదురుగా వస్తున్న మెయిలులో అతనికో ఉత్తరం వస్తోంది

'అమ్మ దీవించి రాసేది. ఇప్పటికైనా నీకు బుద్ధి వచ్చిందనుకుంటాను ఎన్నోవిధాల నీకు నీవై తప్పు తెలుసుకోవాలని ప్రయత్నించాను. విఫలమైంది చివరకు నీ గదికి ఎచ్చి కూర్చున్నా. దురదృష్టం కొలది ఫలితం విపరీతమైంది . రవణా ! నువ్వు హోటల్లో పనిచేస్తున్నావని నాకేనాడో తెలుసు ఇన్నాళ్లూ జరిగిన సంఘటనలు ఒక్కొక్కటే జ్ఞప్తికి తెచ్చుకుంటే నా ప్రవర్తన నీ కర్థమవుతుంది శివం నీ గురించి ఏమేమో అన్నప్పుడు నేను పల్లెత్తుమాట అనలేదు జ్ఞాపకం వుందా ? . ఎందుకంటే అతను నీకు బుద్ధి చెబుతున్నాడు గనుక కాని నువ్వు గ్రహించుకోలేదు అందుకే ఇక దాచివుంచితే ఎలాంటి వైపరీత్యాలు జరుగుతాయోనని రాసేస్తున్నా

నువ్వు వట్టి అమాయకుడివి హోటల్లో సర్వరుగా ఉంటే తప్పేముంది ? ఏ తల్లి, తన కొడుకు ధనవంతుడు కాలేదని అసహ్యించుకోదు. తన కొడుకు హృదయం మంచిదిగా ఉండాలనే ఆమె కోరుకుంటుంది ఆమెక్కావలసింది స్వచ్ఛమైన గుక్కెడు నీరు కాని, మలినమైన తేనె పాకం కాదు కనక అనవసరంగా బాధపడకు మా కోసం ఇల్లు చూడ నక్కర్లేదు నాన్న ఈ ఇల్లు ఉంచిపోయారు నువ్వు చదువుకుంటున్నావని విన్నాను అభివృద్ధిలోనికి రా మా గురించి బెంగ పెట్టుకోకు నీకున్న గుండెధైర్యం నాకూ ఉంది.

అవీ ఉత్తరంలో సంగతులు

బయలుదేరేముందు ఈ ఉత్తరం అందివుంటే రవణ బయలుదేరక పోయేవాడేమో ! ★

న్యూఢిల్లీ లేఖ

(7వ పేజీ తరువాయి)

ఇంకో మాటలో చెప్పాలంటే వ్యవసాయదారుడు ఏ పంట ఎంత వేయాలనేది ధరలపైన ఆధారపడుతున్నదన్న మాట ప్రణాళికా సంఘం, ఆహారధాన్యపు పొలాలను వాణిజ్య పంటలకు వినియోగించటాన్ని నిరోధించగల ధరల విధానాన్ని ఏర్పరచినా, పై మార్పిడిని నిరోధించే పద్ధతులను సూచించినా బాగుండేది

చెరకు పండించే రాష్ట్రాలన్నీ తమ రాష్ట్రంలో చెరకు పంటమీద సెస్సు విధిస్తున్న సంగతి తెలిసిందే చెరకు నాణ్యత పెంచేందుకుగాను ఈ మహత్కార్యం జరుగుతున్నదట ఇందుమూలంగా వసూలైన కోట్లకొద్ది రూపాయలు బడ్జెటులోని లోటు భర్తీ చేస్తున్నవి చెరుకు నాణ్యత మాత్రం వేసినచోట్నే ఉన్న గొంగళి మాదిరిగానే వెనక ఉన్నట్టే ఉంది

అమెరికా పుణ్యమంటూ, ప్రతిఘటనా రాహిత్యసిద్ధాంతం పెద్ద విజయాన్ని పొందుతున్నది పెద్ద పెద్ద నిలవలు చేసేందుకు సరిపడ్డ ఆహార ధాన్యాన్ని అమెరికా నుండి దిగుమతి చేసుకుంటున్న భారతదేశం యిప్పుడు ఆ దేశానికి పంచదార ఎగుమతి చేయగల్గుతూంది దిక్కూ దివాణంలేని వినియోగదారుణ్ని పరిశ్రమ పూర్తిగా మర్చిపోయింది అయితే ఈ వినియోగదారుడు తాత్కాలికంగానైనా తన బలం చూపించగల్గాడు ఇది వరకు జరిగినట్లుగానే, దుర్గపూజా దీపావళిల నాటికి పంచదార మార్కెటు నుండి మాయమైతే ఎవ్వరూ నయాపైసా అంతైనా ఆశ్చర్య పడక్కర్లేదు

* * *

రూర్కెలా ఉక్కు కర్మాగారంలో తోడ్పడేందుకుగాను 34 ఇంజనీర్ల జట్టు ఒకటి పశ్చిమ జర్మనీ నుంచి గతవారం మన దేశానికి వచ్చింది వచ్చే వారాంతానికి వివిధ పరిశ్రమల నుంచి సుమారు 200 మంది నిపుణులను మన దేశంలో పనిచేసేందుకు పశ్చిమ జర్మనీ పంపించబోతున్నది

ఇప్పుడు వచ్చిన ఈ జట్టు వారిలో డా ఫ్రిట్జ్ పీటర్స్ (ఇనుము—ఉక్కు చీఫ్ సూపరింటెండెంట్) గుయోన్‌థర్‌వోగ్ట్ (ఉత్పత్తి పథకాల మేనేజరు), హాన్స్‌నియస్ (ఇంజనీరింగ్ దళం చీఫ్ సూపరింటెండెంటు), క్లావుస్‌వాస్ (అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజరు), గెర్‌హార్డ్‌స్యూక్యర్‌మాన్ (కొఖ్యానాల మేనేజరు) లు ముఖ్యులు వీ రందరికీ డా రాబర్ట్ మిట్స్టాప్ (జెనరల్ సూపరింటెండెంట్) నాయకుడు ఆయన గత మాసంలోనే మన దేశాని, వచ్చారు

ప్రాజెక్టు నిర్వహణకుగాను హిందూస్థాన్ ఉక్కు కర్మాగారంలో వివిధ సంస్థల నుండి 80 మందిని నిలపటం జరిగింది ఈ సాంకేతిక నిపుణులందరు కట్టడపు పనులలో నిమగ్నులై ఉన్నారు వీళ్లలో 20 మంది యంత్రాలు నడిపే ఉద్యోగాల్లో ఉన్నారు కేవలం ఈ ఉద్యోగాలకే సుమారు 100 మంది ఇంకా కావల్సి ఉందని హిందుస్తాన్ ఉక్కు కర్మాగారం అధికారులు అంటున్నారు

భిలాయి, దుర్గాపూర్‌ల పరిస్థితి కూడా ఇలాగే ఉంది శిక్షణ అనేది అనుభవానికి బదులుగా ఉపయోగించేది కాదని ఉక్కు శాఖ మంత్రే స్వయముగా ఒప్పుకున్నారు ఇలా అధిక విదేశీ సాంకేతికుల నియామకం జరుగుతున్నా భారత ప్రభుత్వం బొకారోలో నాలుగో ఉక్కు కర్మాగార స్థాపనకు అమెరికనులతో రాయబారాలు, బేరాలు జరుపుతోంది

రష్యావారు రాంచీ బరోనీలలో తిష్ఠ వేసుకొని ఉన్నందువల్ల, భారతదేశంలోని పారిశ్రామిక ప్రాంతాలలో జరుగుతున్న కమ్యూనిస్టు ప్రచారాన్ని ప్రతిఘటించే ఆశ, అవకాశం అమెరికాకు లేవు పోతే ప్రతిష్ఠ కోసమే అమెరికనులు నాల్గో ఉక్కు కర్మాగారాన్ని నిర్మించేందుకు పూనుకోవాల్సి ఉంటుంది 1966 నాటికి రష్యనులు భిలాయిలో 20 లక్షల టన్నులు ఉక్కు ఉత్పత్తిచేసే కర్మాగారాన్ని, పశ్చిమ జర్మనీవారు రూర్కెలాలో 18 లక్షల టన్నుల ఉక్కు ఉత్పత్తి కార్మాగారాన్ని, బ్రిటిష్‌వారు దుర్గాపూరులో 16 లక్షల టన్నుల ఉక్కు ఉత్పత్తి కర్మాగారాన్ని ఏర్పాటుచేసే కార్యక్రమం పూర్తవుతుంది ఇలాంటప్పుడు ప్రతిష్ఠ కోసం అమెరికనులు ఉక్కు యంత్రాగారాన్ని నిర్మించాలని అనుకోవచ్చు ఏతావాతా ఒకవేళ నిర్మించవలసి వస్తే పై మూడు కర్మాగారాలకీ ఏవిధంగానూ తీసిపోనిది, ముఖ్యంగా రష్యనులు నిర్మించిన కర్మాగారానికి తీసిపోనిది వారు నిర్మించవలసి ఉంటుంది ప్రస్తుతం భారత ప్రభుత్వానికి అమెరికా రాయబార కార్యాలయానికి మధ్య సంప్రదింపుల్లో ఉన్న ముఖ్య ప్రతిబంధకం ఇదే ఏమైనా ఈ నెలాఖరులోగా కొన్ని పరిణామాలు సంభవించవచ్చని ఆశిస్తున్నారు

* * *

బొగ్గు, నూనె, విద్యుత్తు, రవాణా మొదలైనవి ఎంత అవసరమో నిక్కచ్చిగా తేల్చుకునేందుకుగాను, కేంద్ర గనుల నూనె శాఖ పరిశోధనలు జరుపుతోంది ఈ పరిశోధనకు ఈ క్రింది సమాచారం ఆధారం :

(1) 31 మార్చి 1961 నాటికి, అనగా ద్వితీయ ప్రణాళిక అంతమైన నాటికి ఉత్పత్తి అవుతున్న బొగ్గు పరిమాణం

(2) ప్రణాళిక చివరిదశలో ఉత్పత్తి రేటు ఎంత ఉంది?


(3) ద్వితీయ పంచవర్ష ప్రణాళిక చివరి సంవత్సరంలోని ఉత్పత్తి పరిమాణం

(4) తృతీయ ప్రణాళికా కాలంలో సాధించదలచిన మొత్తం ఉత్పత్తి

బొగ్గుకు సంబంధించినంతవరకు ఇక్కడ ఒక అభిప్రాయం బలపడుతోంది. 1966 సం లోని అవసరాలను ప్రణాళికాసంఘం తక్కువగా అంచనా వేసిందనీ తృతీయపంచవర్ష ప్రణాళికా కాలంలో బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించాలనుకున్నా, 1966 నాటికి 12 కోట్ల టన్నుల ఉత్పత్తి ఆధారంగా అంచనాలు ఉండాలని అభిప్రాయ పడుతున్నారు

రవాణా అంచనాలు చాలా లోపభూయిష్ఠంగా ఉన్నవని స్పష్టంగానే తెలుస్తోంది. వీటికి పునర్విమర్శ తప్పనిసరవుతోంది ★


గళ్లనుడికట్టు-76



అడ్డం

1 పొత్తు.
3 రాత్రి రంగు !
5 జిత్తులమారి.
6 పనికత్తె.
8 నేత్రమా ?
9 కలిపి వ్రాసేది.
11 అటునుంచి ఎగిరే పక్షి.
13 విక్రమోర్వశీయంలో నాయకుడు.
16 వర్షకాలం
17 కత్తి; ఈ దేశం సౌకాదళం నాయకుని పేరా?
19 బంగారం
21 క్యూబా పట్నణం కలగాపులగమైపోయింది.
24 తన్నుల వంటివి !
26 లెక్క.
27 ఎటునుంచి చూచినా ఒక రచయిత క్రిందే కనిపిస్తాడు !
30 చెట్టుకి కావాలా ?
32 తినుబండారము, స్తుతి !
34 కొయ్య.
35 తిరగబడిన అనుకూలము.
37 వ్యాపార విశేషమే !
38 పొట్ట భాగము
39 పిల్లలతో గంపెడు ఆహారం, బియ్యమూ, పెసరపప్పూ.

75-వ గళ్లనుడికట్టుకు జవాబు



నిలువు

1 ఉత్తర పక్కలో ఉబ్బు.
2 తలక్రిందులయిన దండయాత్ర.
3 దంత మనుకునేరు, కష్టము !
4. వ్యాఘ్రము.
5 అటుకత్తె.
7 దూపరి, తలక్రిందులుగా.
8. జ్ఞానము.
10 పక్షిపిల్ల తలమీద ఉంటుందా !
12. అడకవేడి.
13. మెరి !
14 కావలా ......
15 క్రిందనుంచి, మిక్కిలి.
16 వంట
18 తటాక మనేనా మీ ఉద్దేశం ? పిట్ట గుర్రం ఉన్నది !
20 కాలవర్ణము.
21 పొలిమేర
22 చుట్టరికం.
23 పలుకు; ముక్క కాదేమో ?
24 మంచి వాసన
25. పైకి తెల్లనివి భాగము.
26 వాడి గుణమేమిటో తెలుసా ?
28 ఇంతదనుకలో అశ్వగతి విశేషం !
29 చలించు, కథలు !
31 భరించరానిది.
33 క్రీ పదము.
34 మాతృవిరోధి గుర్రము.
36 ఇది వివాహం మొదలు మొగవద్దు
37 తురకంలో భార్య

★

ఒకసారి ఒక లావుపాటావిడ ఒక బస్సులో ఎక్కింది. సీట్లన్నీ నిండిపోయాయి. అప్పుడు ఆవిడ ముగ్గురుకూర్చున్న సీటువద్దకు వెళ్లి ఎవరైనా కొంచెం చోటిచ్చే వారు లేరా అని అడిగింది. అప్పుడు ఆ సీటులో ఉన్న ఒకా ఆయన లేచి నాయీ కాస్త చోటు నేను సమర్పించుకుంటున్నాను అన్నాడు.

మణి (కలకత్తా)

పరిభాష

ఒక రచయిత కొన్ని గేయ కవితలు వ్రాసి ఒక పత్రికకు పంపు చేయవలసిన తతంగం అంతా (తపాలాబిళ్ల లంటించిన స్వదిరునామా కవరుతో సహా) చేసి. నెల్లాళ్ళకు కవరొకటి వచ్చిందతనికి. ఆతృతగా విప్పి చూసుకుంటే "మీరు పంపిన భాష ఏ 'లిపి' తాలూకో తెలిపితే అర్థం జేసుకోడానికి ప్రయత్నిస్తాం" అని వుంది. జవాబుగా "తెలుగు లిపి" అని పంపాడు. తర్వాత కొన్నాళ్ళకు "మా 'లిపి' మీరు తెలిపిన విధంగా చదివాం. అది ఏ 'సంస్కృతి'కి చెందినదో తెలుపగలరా?" అని వచ్చిందొక ప్రశ్న! దానికి "భారతీయ సంస్కృతి" అని జవాబు పంపుకున్నాడు. అదీ అందుకొనిన తర్వాత కొన్నాళ్ళకు "మీ భాష గ్రామ్యమా? లేక వ్యాకరణ యుక్తమంటారా? లేక ఇంకేమయినా అంటారా?" అని ప్రశ్న వచ్చి పడింది. దానికా కవివర్యుడు అది 'పరిభాష' అనిసమాధానం పంపాడు. సరీగ్గా అది పంపిన పదిరోజులకు అతనికి పెద్ద కవరొకటి వచ్చింది. అది అతను పంపిన కాగితాలకట్ట! పైన ఒక క్రొత్తకాగితంమీద "మీరు ఇక తిరిగి పంపించేందుకు ప్రయత్నించకండి. మా పత్రిక తెలుగు భాష తాలూకు గనుక 'పరిభాష'ల నంగీకరించదు" అని వుంది!

8-11-1961

తర్వాత సంచిక

దీపావళి ప్రత్యేక సంచిక

వివరాలు

పై సంచికలో


తీరిన కోరిక

ప్రఖ్యాత సినీనటి ప్రఖ్యాత, సినీనటుడైన తనభర్తతో అత్యవసరంగా మాట్లాడల్సి వచ్చి ఇంట్లో కలుసుకునేందుకు ఎంతో ప్రయత్నంచేసి, వీలుపడక 'రేపు మీరు ఇంట్లో నేవుంటే, నన్ను కనీసం 6 గం॥ లప్పుడుకల్సుకోగలరా?' అని ఒకచీటీ జవానుకిచ్చి, భర్తరాగానే ఇవ్వమని చెప్పి తన పనిమీద తాను వెళ్ళిపోయింది. కాని ఆమె అనుకున్న ప్రకారం ఆవేళకురాలేక మరునటిరోజువచ్చి జవాన్ని అడిగింది జవానొక కాగితం ఇచ్చాడు. దానిలో ఇలా వ్రాసివుంది 'క్షమించు - రేపు నాల్గు గంటలకు కల్సుకుందాం' ఆమె తన వాచివైపు చూసుకుంటే సరీగ్గా నాలుగైంది. అయితే ఇప్పుడు తన భర్త రావచ్చని అతనికోసం నిరీక్షిస్తూ కూర్చుంది. ఇంతలో ఎవరో ప్రొడ్యూసర్ వచ్చి త్వరగా రావలసిందని ఆమెను బ్రతకనివ్వకుండా బ్రతిమలాడటం మొదలెట్టేసరికి 'టైం' లేక తన భర్తవ్రాసిన చీటీమీద అతని సంతకం కొట్టేసి, తన సంతకం పెట్టి జవానుకిచ్చి వెళ్ళిపోయింది. అలా నెలరోజులు గడిచినా వాళ్ళు కల్సుకోడానికి వీలు పడలేదు. ఒకరోజు అనుకోకుండా 'సెట్సు' మీద వారిద్దరూ 'హీరో హీరోయిన్' గా మాత్రం కల్సుకోడం సంభవించింది!


కోట్గూరి రాజారావు (మాచ్‌ఖండ్)

Editeo, Printed and Published by S Radhakrishna at the Andhra Patrika Press 6 & 7 Thambuchetty Stree Madras-1. Chief Editor: S. Sambhu Prasad.




తప్పక చూడండి!
హోమీ వాడియా
సమర్పించు
బసంత్-వాడియా బ్రదర్సు వారి
సంపూర్ణ
రామాయణం
(ఉత్తర రామాయణంతో సహా)
(తెలుగు)
పూర్తి పంచరంగుల చిత్రం
దర్శకుడు
బాబూ భాయి మిస్త్రీ
తెలుగు నిర్మాణం
ఫిలిం సెంటర్
మద్రాసు
మాటలు-పాటలు
శ్రీ శ్రీ
సంగీతం
వసంత్ దేశాయి-విజయభాస్కర్
NAVIN


పత్రిక
8-11-61



ని రీ క్ష ణ

ఫోటో వి. కుటుంబరావు (మద్రాసు)

ముఖ్యమైన మార్పు

10-11-61 (శుక్రవారం) సంచిక
దీపావళి ప్రత్యేక సంచిక

ఇంతకాలంగా ప్రతి బుధవారం వెలువడుతున్న ఆంధ్రసచిత్ర వారపత్రిక'ను దీపావళి శుభసమయంనుంచి ప్రతి శుక్రవారం వెలువరించాలని నిశ్చయించాము. ఈ మార్పును గమనించి మాతో సంపూర్ణంగా సహకరించవలసిందిగా రచయితలను, పాఠకులను, చందాదారులను అర్థిస్తున్నాము.